సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

శుక్రవారం | 22 ఆగస్టు 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 302
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం చతుర్దశి ఉ.11.53 వరకు, ఆశ్లేష రా.1.16 వరకు వర్జ్యం మ.2.05 నుంచి 3.41 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.15 నుంచి 9.07 వరకు తిరిగి మ.12.32 నుంచి 1.23 వరకు

### నేడు బీహార్, బెంగాల్లో

# ప్రధాని మోడీ పర్యటన..



- వేలాది కోట్ల బహుళ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- ఎన్‌హెచ్-31లో 8.15 కి.మీ పొడవైన ఆంట - సిమారియా వంతెన ప్రాజెక్టు
- కోల్‌కతాలో మెట్రో రైల్వే ప్రాజెక్టు ప్రారంభం
- లక్షలాది మంది రోజువారీ ప్రయాణికులకు ప్రయోజనం

వివరాలు-6లో

### రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా

# చర్యలు తీసుకోవాలి

- వాటాకు తగిన విధంగా దక్షిణాది రాష్ట్రాలకు నిధుల పంపిణీ జరగడం లేదు
- జీఎస్టీ రేట్ రేషనలైజేషన్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

*జీఎస్టీ కౌన్సిల్ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌ను ఏర్పాటు చేసి, జీఎస్టీ పన్ను స్లాబుల సవరణ మరియు పన్ను రేట్ల మార్పులపై సిఫారసుల బాధ్యతను అప్పగించింది. మంత్రుల బృందంలో సభ్యుడైన ఉప ముఖ్యమంత్రి, ఈ సందర్భంగా గురువారం ఢిల్లీలో మాట్లాడుతూ, జీఎస్టీ ప్రవేశపెట్టిన సమయంలో రాష్ట్రాల వార్షిక వృద్ధి రేటు 14%గా ఉండటంతో, వార్షికంగా 14% వృద్ధి కలుగుతుందని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వృద్ధి రేటులో లోటును పూరించడానికి, రాష్ట్రాలు స్థిరంగా 14% వృద్ధిని సాధించేందుకు, మొదటి 5 సంవత్సరాలపాటు జీఎస్టీ పరిహారం అందించే విధానం అమలులోకి వచ్చిందని వివరించారు. అయితే, ఇప్పటి వరకు 14% వృద్ధి స్థిరపడలేదని, ప్రస్తుతం రాష్ట్రాల వార్షిక వృద్ధి కేవలం 8 నుంచి 9% మధ్యలోనే ఉందని తెలిపారు.*



2 లో




# జీఎస్టీలో రెండు శ్లాబులు

- కేంద్రం ప్రతిపాదనకు మంత్రుల బృందం ఆమోదం
- 5, 18శాతం శ్లాబ్‌లను మాత్రమే కొనసాగించాలని నిర్ణయం
- హానికర ఉత్పత్తులకు 40 శాతం జీఎస్టీ
- జీఎస్టీ కౌన్సిల్లో తుది నిర్ణయం తీసుకునే అవకాశం

వివరాలు-6లో

# ఉప రాష్ట్రపతి పదవికి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నామినేషన్

- పాల్గొన్న ఖర్గే, సోనియా , రాహుల్, శరద్ పవార్
- ప్రజాస్వామ్య సంప్రదాయాలతో నాజీవితం ముడిపడి ఉంది
- భారత్ వాస్తవశక్తి ప్రతి వ్యక్తి గౌరవం పైనే ఆధారం

వివరాలు-6లో



ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### అభివృద్ధి, సంక్షేమం

# కాంగ్రెస్ లక్ష్యం

- యూరియాను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల విమర్శలు
- సీఎం రేవంత్ నేతృత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేతల కృషి
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుభరోసా రూ.10 వేలు
- మా ప్రభుత్వం రూ.12 వేల చొప్పున 9 రోజుల్లో 9 వేల కోట్లు ఇచ్చింది
- మంత్రి పొంగులేటి

వివరాలు-2లో



# లోక్‌సభ నిరవధిక వాయిదా



- ప్రతిపక్ష ఎంపీల తీరుపై స్పీకర్ అసహనం
- ఈ సమావేశాల్లో 14 బిల్లులను ప్రవేశపెట్టిన కేంద్రం- 12 బిల్లులకు ఆమోదం
- ఆపరేషన్ సిందూర్‌పై జూలై 28, 29 తేదీల్లో జరిగిన ప్రత్యేక చర్చ

వివరాలు-6లో

### మేడారం జాతరను


# వైభవంగా నిర్వహిస్తాం

- చరిత్రలోనే అత్యధికంగా నిధులు కేటాయించాం - మంత్రి సీతక్క
- ఆదివాసీ గిరిజన సంక్షేమాన్ని గత ప్రభుత్వం విస్మరించింది - అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- కేటీఆర్ ది డర్టీ మైండ్ - మంత్రి సీతక్క ఫైర్



2 లో

## అంతా ఇంతే!




దాడి కోసం కాదు
క్యూ కోసం

### మా మధ్య ఎలాంటి

# విభేదాలు లేవు

- మంత్రి సీతక్క నాకు అక్క, చెల్లి
- ఆమెతో నాది ఉద్యమాల పేగు బంధం
- మా ఇద్దరి మధ్య ఘర్షణ సృష్టించాలని కొందరి కుట్ర
- మంత్రి కొండా సురేఖ



2 లో

### బీసీ గురుకుల పాఠశాలల్లో

# 100 శాతం సీట్లు భర్తీ

- ఎక్కడైనా ఖాళీ ఉంటే ఆ సీట్లను భర్తీ చేయాలి
- హాస్టళ్లలో సమస్యలు లేకుండా చూడాలి
- విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకోవాలి
- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి
- బీసీ గురుకులాలు, బీసీ హాస్టళ్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ టెలికాన్ఫరెన్స్

వివరాలు-2లో



### యూరియాతో

# రాజకీయాలు ఏంటి..?




2 లో

- బీజేపీ నేతల మూర్ఖపు మాటలతో ఆ పార్టీ బలపడదు
- కేంద్రం చేతకానితనంతోనే తెలంగాణకు యూరియా కష్టాలు
- నెలాఖరులోగా రాష్ట్రానికి కేటాయించాల్సిన యూరియా పంపిణీ చేయాలి
- కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు



నిరంతర సాధన ఫలితమే నైపుణ్యం. అది అకస్మాత్తుగా వచ్చేది కాదు.
- తుమ్మల సీతారామమూర్తి



అహంకారం ప్రతి ఒక్కరి నుంచి, చివరకు భగవంతుని నుంచి దూరం చేస్తుంది.
త్రిపురనేని రామస్వామి చౌదరి



పూల పరిమళం గాలి వాటుకే వెళుతుంది. కానీ మంచితనం ప్రతి దిక్కుకూ ప్రసరిస్తుంది.
నాళం కృష్ణారావు

# మేడారం జాతరను వైభవంగా నిర్వహిస్తాం

● చరిత్రలోనే అత్యధికంగా నిధులు కేటాయించాం - మంత్రి సీతక్క ● ఆదివాసీ గిరిజన సంక్షేమాన్ని గత ప్రభుత్వం విస్మరించింది - అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ● కేటీఆర్ ది డర్టీ మైండ్- మంత్రి సీతక్క ఫైర్




తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః ఆదివాసీ గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, సమ్మక్క సారలమ్మ మహా జాతర కోసం ఎన్నడు లేని విధంగా ఈ దఫా రూ.150 కోట్లు ఖర్చు చేసిన్నట్లు మంత్రి సీతక్క స్పష్టం చేశారు. హైదరాబాద్ సచివాలయంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మీడియా సమావేశం నిర్వహించారు. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర జాతర వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, వచ్చే ఏడాది మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర జనవరి 22 నుండి 31 వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంలో ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా రూ.150 కోట్ల నిధులు విడుదల చేసిందని వెల్లడించారు. జాతర కోసం శాశ్వత పనులు చేపడుతున్నామని, జంపన్న వాగు నుంచి మేడారం ప్రాంగణం వరకు డబుల్ రోడ్లు, రోడ్ల వెడల్పు, డివైడర్లు, అలాగే 29 ఎకరాల దేవాదాయ శాఖ భూమిలో స్మృతివనం అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, భద్రత కోసం 12 వేల మంది పోలీస్ సిబ్బందిని నియమించనున్నట్లు తెలిపారు. "13వ శతాబ్దపు ఈ చారిత్రక జాతరను భవిష్యత్ తరాలకు అందించే విధంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తాం" అని మంత్రి అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..సమ్మక్క - సారలమ్మ గత జాతరకు 105 కోట్లు కేటాయిస్తే... ఈసారి 150 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.ఆదివాసి పూజారులు కోరిన విధంగా జాతర పనులు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖను పట్టించుకోలేదనీ.. అయితే ప్రజా ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి పెద్ద బిడ్డ వేస్తోందని తెలిపారు. అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖ తరపున 'పనుల జాతర 2025 పోస్టర్' ను మంత్రులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "రేపటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా లక్షా 15 వేల పనులు రూ.2198 కోట్ల వ్యయంతో ప్రారంభం కానున్నాయి. వీటిలో ప్రభుత్వ పాఠశాలలలో మరుగుదొడ్లు, మేకల, గొర్రెల షెడ్లు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి పనులు ఉన్నాయి. ప్రజలకు ఉపాధి కల్పించడమే కాకుండా గ్రామాల రూపురేఖలు మార్చడంలో ఈ పనుల జాతర కీలక పాత్ర పోషిస్తుంది" అని అన్నారు. పనుల జాతరలో ప్రతి ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు తప్పనిసరిగా పాల్గొనాలని తాను వ్యక్తిగతంగా లేఖలు పంపినట్లు మంత్రి సీతక్క తెలిపారు. ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రజలతో కలిసి పనిచేయాలని కోరారు.

**కొండా సురేఖతో ఎలాంటి విభేదాలు లేవు**

మంత్రి కొండా సురేఖ తో ఎలాంటి విభేదాలు లేవనీ మీడియా ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. "సమ్మక్క-సారలమ్మ వలె అక్కాచెల్లెళ్ల లాగా మేము కలిసే ఉన్నాం. రాజకీయాల్లో మహిళలు ఎదగడానికి సమాజం సహకరించాలి. ఆడబిడ్డలు ఇంట్లో, సమాజంలో సంతోషంగా ఉంటే సమాజం బాగుంటుంది" అని అన్నారు. అలాగే కాంగ్రెస్ ది థర్డ్ క్లాస్ ప్రభుత్వం అని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క మండి పడ్డారు. "థర్డ్ క్లాస్ అంటే ఏంటో కేటీఆర్ చెప్పాలి. కేటీఆర్ అహంకారంతో, మాట్లాడుతున్నారు. ఆయనది డర్టీ మైండ్ అని ప్రజలందరూ గ్రహిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాప్ చేయించడం కేటీఆర్ డర్టీ మైండ్ కు నిదర్శనం అని మండిపడ్డారు. ఇంట్లో కేసులు, వ్యక్తిగత సమస్యలతో విసిగిపోయి కేటీఆర్ ఫ్రస్టేషన్ అవుతున్నారు. అంతేకాకుండా సొంత చెల్లెలు కవిత కూడా ఈరోజు లేఖ రాసి తనను సొంత పార్టీ నేతలే వేధిస్తున్నారని ఆరోపించారు. దానిపై కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో యూరియా ఇచ్చిన వారికి మద్దతు ఇస్తానని కేటీఆర్ చెబుతున్నారు. కానీ యూరియా ఇచ్చేది కేంద్ర ప్రభుత్వం అని ఆయనకు తెలియదా? బీజేపీ, బీఆర్ఎస్ కలిసిపోయి రాష్ట్రంలో యూరియా కొరతను సృష్టించాయి. యూరియా కోసం పార్లమెంటు వేదికగా ప్రియాంక గాంధీ సైతం పోరాటం చేస్తున్నారని మంత్రి సీతక్క గుర్తు చేశారు. మూడో ఫ్రంట్ అంటూ నాడు కేసీఆర్ దేశమంతా తిరిగిన సంగతి అందరికీ తెలిసిందే. ఆ థర్డ్ ఫ్రంట్ పార్టీలన్నీ కలిసి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టాయి. నిజానికి బీఆర్ఎస్ బీజేపీకి మద్దతు ఇస్తుందనే విషయాన్ని దాచలేకపోతున్నారు. డొంక తిరుగుడు మాటలు ఆపి బిజెపికి మద్దతివ్వడమే కేటీఆర్ ఉద్దేశం" అని మంత్రి సీతక్క విమర్శించారు.

**బాక్సో వేయగలరు**

సైదాబాద్ లోని అబ్జర్వేషన్ హోమ్ ను సందర్శించిన మంత్రి సీతక్క. ఈ సందర్భంగా అబ్జర్వేషన్ హోమ్ విద్యార్థులతో మాట్లాడి అందుతున్న సౌకర్యాలను వసతులను తెలుసుకున్న మంత్రి. అబ్జర్వేషన్ హోమ్ ను శిక్షగా కాకుండా పరివర్తన కేంద్రంగా భావించాలని పిల్లలకు సూచించిన మంత్రి. మారిన మనుషులుగా బయటికెళ్లాలని సూచన. తెలిసో తెలియకో తప్పు చేసి ఉంటారు.. గతాన్ని మరిచి బాధ్యతగా పౌరులుగా మారాలి అని తెలిపారు. అనంతరం అబ్జర్వేషన్ హోమ్ లో ఉండే జువెనైల్స్ కోసం లైబ్రరీని మంత్రి ప్రారంభించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న ఆకర్షణ అనే విద్యార్థిని ఏర్పాటుచేసిన లైబ్రరీని ప్రారంభించిన మంత్రి. జ్ఞానాన్ని పెంపొందించేందుకు లైబ్రరీని ఏర్పాటు చేసిన విద్యార్థిని ఆకర్షణను ను శాలువాతో సత్కరించిన మంత్రి సీతక్క అలాగే అబ్జర్వేషన్ హోమ్ విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి సీతక్క.

# అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ లక్ష్యం

● యూరియాను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల విమర్శలు ● సీఎం రేవంత్ నేతృత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేతల కృషి ● గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుభరోసా రూ.10 వేలు ● మా ప్రభుత్వం రూ.12 వేల చొప్పున 9 రోజుల్లో 9 వేల కోట్లు ఇచ్చింది ● త్వరలోనే యూరియాను సరఫరా చేస్తాం : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి కారణం రాష్ట్ర ప్రజల ఫలితమే అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం తిరుమలాయపాలెం మండలంలో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిని ఎక్కడ తగ్గనివ్వకుండా ప్రభుత్వం పని చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ.. ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేతలు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పుకొచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుభరోసా రూ.10 వేలు ఇస్తే.. తమ ప్రభుత్వం రూ.12 వేల చొప్పున 9 రోజుల్లో 9 వేల కోట్లు ఇచ్చిందని తెలిపారు. పేదలకు గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఈ ప్రభుత్వం 7 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేసిందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని పొంగులేటి స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో కోళ్ల ఫారాల్లో, రైస్ మిల్లుల్లో హాస్టల్స్ నిర్వహిస్తే..

ఈ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్సు ఏర్పాటు చేస్తుందన్నారు. రైతును రాజు చేసే పనిలో.. కాంగ్రెస్ ప్రభుత్వం ముందుటుందని వివరించారు. ధరణిని ఎత్తివేసి, భూభారత్ చట్టాన్ని తీసుకువచ్చి రైతులకు మేలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం చేసే ప్రతి మంచి కార్యక్రమానికి ప్రజలే అండగా ఉన్నారని పొంగులేటి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యూరియా కొరతక ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమని పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. కేంద్రం తెలంగాణను నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. యూరియాను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షలు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి గత కొన్ని నెలలుగా కేంద్రాన్ని విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడం లేదని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వాన్ని బీజేపీ బద్నాం చేయాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ నేతలు రాష్ట్రంలో రైతులు కష్టాలు పడుతుంటే.. చూస్తున్నారు తప్ప ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. త్వరలోనే రైతులకు యూరియాను సరఫరా చేస్తామని పొంగులేటి స్పష్టం చేశారు.

# యూరియాతో రాజకీయాలు ఏంటి..?

● బీజేపీ నేతల మూర్ఖపు మాటలతో ఆ పార్టీ బలపడదు ● కేంద్రం చేతకానితనంతోనే తెలంగాణకు యూరియా కష్టాలు ● నెలాఖరులోగా రాష్ట్రానికి కేటాయించాల్సిన యూరియా పంపిణీ చేయాలి ● కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతకు, రైతులు ఇబ్బందులు పడటానికి కేంద్రామే ప్రధాన కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గత కొన్ని నెలలుగా కేంద్రాన్ని విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడం లేదని తెలిపారు. యూరియా విషయమై రాష్ట్రపతి అపాయింట్మెంట్ కోరితే.. ప్రధాని మోదీ దాని అడ్డుకున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా యూరియా ఉత్పత్తి ఆగిపోయిందని పేర్కొన్నారు. కావాలనే.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ బద్నాం చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఈ మేరకు ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. బీజేపీ నేతల మూర?పు మాటలతో బీజేపీ బలపడదని తుమ్మల నాగేశ్వర రావు హితవు పలికారు. నెలాఖరులోపు తెలంగాణకు కేటాయించాల్సిన యూరియా పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రం చేతకానితనంతోనే తెలంగాణకు యూరియా కష్టాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేంద్రమంత్రి కిషన్రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్చందర్రావు వాస్తవాలు అంగీకరించాలని తెలిపారు. యూరియా కోసం కేంద్రానికి ఎన్నిసార్లు లేఖలు రాసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యతగల పదవిలో ఉన్న రామ్చందర్రావు సోయిలేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. బీజేపీ నేతలు అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని తమ్మల వార్నింగ్ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేతకానితనాన్ని ఒప్పుకోలేక బీజేపీ నేతల అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కొంతమంది రైతులను అడ్డుపెట్టుకుని చచ్చిన పార్టీని బతికించాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయాల కోసం అవాస్తవాలు మాట్లాడి మీ పార్టీల పరువు తీసుకోవద్దని తుమ్మల స్పష్టం చేశారు. యూరియా సమస్యను కొందరు రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి వారిపట్ల రాష్ట్ర ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల సూచించారు.

# పల్లెల్లో అభివృద్ధి పండుగ

## నేటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా పనుల జాతర

● పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా పల్లెల్లో లక్షకు పైగా పనులు ● రూ. 2198.83 కోట్లతో నూతన పనులకు శ్రీకారం ● సచివాలయంలో పనుల జాతర-2025 పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క ● పనుల జాతరలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొవాలని విజ్ఞప్తి ● మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ గంగారం మండలంలోని పుట్టల భూపతి గ్రామంలో పనుల జాతరను లాంఛనంగా ప్రారంభించనున్న మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, పల్లెల్లో మౌలిక వసతుల విస్తరణ లక్ష్యంగా "పనుల జాతర-2025" శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒకేసారి ఈ కార్యక్రమాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రారంభిస్తారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ గంగారం మండలంలోని పుట్టల భూపతి గ్రామంలో పనుల జాతరను పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క లాంఛనంగా ప్రారంభిస్తారు.ప్రజలకు ఉపాధి కల్పనతో పాటు గ్రామీణాభివృద్ధి బాటలో ఈ పనుల జాతర కీలక మైలురాయిగా నిలుస్తుంది. ఇది రాజకీయాలకు అతీతమైన పండుగ. ఎమ్మెల్యేలంతా ఈ పనుల జాతరలో పాలుపంచుకోవాలి" అని మంత్రి సీతక్క ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రత్యేక లేఖలు రాసి, తమ తమ నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.సచివాలయం వేదికగా పనుల జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క, పనుల జాతర లో భాగంగా చేపట్టే పనుల వివరాలను వెల్లడించారు. ఈ జాతరలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు అమలు చేయనున్నారు. పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, చెక్డ్యాములు, ఊటకుంటలు, ప్లాస్టిక్ వేస్ట్ యూనిట్లు, గ్రామీణ రహదారులు, కమ్యూనిటీ టాయిలెట్లు, అంగన్వాడీ, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం పాఠశాలల్లో మరుగుదొడ్లు వంటి పనులను చేపడతారు. ఈ పనుల జాతరలో రూ. 2,199 కోట్ల తో 1,01,589 పనులను చేపట్టనున్నారు. మార్చ్ 2026 నాటికి అన్ని పనులను పూర్తి చేసేలా కార్యచరణ రూపొందించారు. గతేడాది నవంబర్లో రూ. 4,529 కోట్లతో నిర్వహించిన "పనుల జాతర-2024" విజయవంతం అయినట్లుగానే ఈ దఫా పనుల జాతరను విజయవంతం చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు.ఈ పనుల జాతర పల్లెల్లో ఉపాధి అవకాశాలను పెంచడమే కాకుండా, జల సంరక్షణ, వ్యవసాయ అభివృద్ధి, జీవన ప్రమాణాల పెరుగుదలకూ దోహదం చేస్తుంది. పల్లెల్లో నిజమైన అభివృద్ధి పండుగ జరగనుంది" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గ్రామాల్లో చేపట్టాల్సిన పనుల జాబితాను జిల్లా అధికారులు సిద్ధం చేశారు. పనుల జాతరలో భాగంగా ప్రతి గ్రామంలో ఇప్పటికే పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు, కొత్త పనులకు శంకుస్థాపన జరగనుంది. దీంతో మరోసారి పల్లెల్లో అభివృద్ధి పండుగ వాతావరణం నెలకొన నుంది.

# మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు

● మంత్రి సీతక్క నాకు అక్క, చెల్లి ● ఆమెతో నాది ఉద్యమాల పేగు బంధం ● మా ఇద్దరి మధ్య ఘర్షణ సృష్టించాలని కొందరి కుట్ర : మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నాడు భూస్వాముల పాలనలోఓరుగల్లు ప్రాంతాన కప్పం కట్టమని అడిగిన ప్రతివాళ్ళకు కత్తిలాంటి జ్ఞాపకం సమ్మక్క-సారక్కలు.నేడు కారు పార్టీ నేతలు, కల్వకుంట్ల గడీలకు ఊడిగం చేసే అతి కొంతమందికి కలలో కూడా కలవరం తీసుకువచ్చేంతటి జ్ఞాపకాలు కొండా సురేఖ - సీతక్కలు. అని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.మీడియాలో వస్తున్న పుకార్ల పై మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చారురాష్ట్ర మంత్రి సీతక్క నాకు ఒక చెల్లి, అక్కతో సమానం. ఆమెతో నాది ఉద్యమాల పేగు బంధం. అటువంటి మా ఇద్దరిపై అతి కొంతమంది మీడియా సోదరులు సంఘర్షణపూరిత వాతావరణం సృష్టించాలని... ఆ విధంగా వార్తలు రాస్తూ... రాయించుకుంటూ పైశాచిక ఆనందం పొందుతున్న వైఖరి చాలా రోజులుగా చూస్తున్న.ఈరోజు జరిగిన పరిణామాలు నిశితంగా పరిశీలించిన తర్వాత నాకు చాలా బాధేసింది. మా ఇద్దరి మధ్య ఎటువంటి గొడవలేనప్పుడు అతి కొంతమంది మీడియా సోదరులకి ఎందుకు అంత ఉత్సాహమో నాకు అర్థం కావడం లేదు.సీతక్క చెప్పినట్టు రాజకీయాల్లో ఆడబిడ్డలను ఎదగనివ్వాలి... సమాజంలో ఆడబిడ్డలు ఎదుగుతుంటే ఓర్వలేని కొన్ని శక్తులను చూస్తున్నం. పితృస్వామిక వ్యవస్థలు వాళ్ళని పుత్రులు, మిత్రులు అని అనుకోవాలి.సొంత ఇంట్లో ఆడబిడ్డలను ఏకాకి చేస్తూ దృష్ట రాజకీయం చేస్తున్నవారు...ఆ అతికొంతమంది మీడియా సోదరులే మా మధ్య విభజన సృష్టించాలని యత్నించడం సహేతుకం కాదు.గతంలో సమ్మక్కసారక్క జాతరకి నేను ఎందుకు రాలేదో వివరంగా చెప్పిన.... అప్పుడు నేను డెంగ్యూ జ్వరంతో బెడ్ ఉండి మరీ మీడియాకి బైట్ కూడా విడుదల చేసిన. అది తెలిసిన తర్వాత కూడా ఈ అతి కొంతమంది మీడియా సోదరులకు ఈ రోజు సీతక్కను అలా అడిగారంటే వారిది అక్కసు కాకపోతే ఏమనుకోవాలి. అటువంటి అతి కొంతమంది మీడియా సోదరులకు నేను మళ్ళీ చెబుతున్నా... మా మధ్య రాజకీయ విభేదాలు గానీ, వ్యక్తిగత విభేదాలు లేవు. మరి ఎప్పుడు రావు కూడా.మేము సమ్మక్క సారలమ్మ మాదిరి కలిసే ఉన్నాం. కడదాకా నాది అదే వైఖరి.తమ మధ్య విభేదాలు ఉన్నట్లుగా కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియా జర్నలిస్టులు కుట్రపూరితంగా కథనాలు రాస్తున్నది పరిశీలిస్తున్న. వాటిని తీవ్రంగా ఖండిస్తున్న.మహిళలుగా తామిద్దరం కలిసి ప్రజాసేవలో ఉంటే కొందరు జీర్ణించుకోలేక తప్పుడు కథనాలు ప్రసారం చేస్తున్నరు. ఈ విషయాన్ని మీడియా సోదరులు అందరు గమనించాలని నా ప్రత్యేక మనవి.ఎందుకంటే, ఒక మహిళ రాష్ట్ర రాజకీయాల స్థాయికి ఎదగడం అంటే అతి సామాన్యమైన విషయం కాదని ఆ అతికొంతమంది మీడియా సోదరులు గుర్తించాలని ప్రార్థన.

## బీసీ గురుకుల పాఠశాలల్లో 100 శాతం సీట్లు భర్తీ

● ఎక్కడైనా ఖాళీ ఉంటే ఆ సీట్లను భర్తీ చేయాలి ● హాస్టళ్లలో సమస్యలు లేకుండా చూడాలి ● విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకోవాలి ● సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి ● బీసీ గురుకులాలు, బీసీ హాస్టళ్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ టెలికాన్ఫరెన్స్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీ గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లను త్వరితగతిన భర్తీ చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారలను ఆదేశించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గురువారం బీసీ గురుకుల పాఠశాలలు , బీసీ హాస్టల్ లలో తాజా పరిస్థితుల పై మంత్రి పొన్నం ప్రభాకర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్ , కమిషనర్ బాల మాయాదేవి , గురుకుల సెక్రెటరీ సైదులు, జాయింట్ సెక్రెటరీలు శ్యామ్ ప్రసాద్ ,తిరుపతి రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భారీ వర్షాలు కుస్తుండటం ,సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉండడంతో గురుకుల పాఠశాలలు, హాస్టల్ లలో విద్యార్థుల ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్ని పాఠశాలల ప్రిన్సిపల్ లు ,వార్డెన్ లకు ఆదేశాలు చేశారు. విద్యార్థులకు విధిగా సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి.పాఠశాలలు,హాస్టల్ లలో గడ్డి ,ఇతర బుష్ క్లియరెన్స్ చేయాలి.. కీటకాలు రాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. తాగు నీటి ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి. వంట పాత్రలు శుభ్రంగా ఉంచుకోవాలి. విద్యార్థులకు స్కూల్ యూనిఫాం ,బెల్ట్, సాక్స్,స్పోర్ట్స్ పూర్తి చేయాలి. సరైన సమయంలో పాఠ్యాంశాలు పూర్తి చేయాలి. అన్ని పాఠశాలల్లో 100 శాతం సీట్లు భర్తీ అయ్యానని ..ఎక్కడైనా ఖాళీలు లేకుండా చూసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.

## తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా..?

కేటీఆర్ పై మంత్రి కోమటి రెడ్డి ఫైర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. కోమటి రెడ్డి మాట్లాడుతూ.. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని డర్టీ పార్టీ అని మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం.. తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా..?.. నీ తండ్రిని అడుగు మా పార్టీ గురించి చెప్తాడు.. నీ తండ్రి కేసిఆర్, నువ్వు నీ కుటుంబం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూప్ ఫోటో దిగింది మర్చిపోయారా..? మా పార్టీ పెట్టిన ఉప రాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది.. సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు. తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు.. మీ తెలంగాణ వాదం పై సందేహాలు తలెత్తుతున్నాయి.. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు.. లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బుతో కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్.. అహంకారపూరితమైన మాటలు ఇక మాట్లాడకు.. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటుంబం పై చులకనగా మాట్లాడడం..అమెరికాలో చదివిన నీ చదువు విజ్ఞతకు వదిలేస్తున్న.. నాడు ప్రపంచలోనే ద బెస్ట్ పిఎం అనిపించుకున్నారు రాజీవ్ గాంధీ.. రాజకీయంతో సంబంధం లేకుండా దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ.. యూరియా ఎందుకు రావట్లేదో నీకు అంత మాత్రం తెలియదా?


## రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా చర్యలు తీసుకోవాలి

● వాటాకు తగిన విధంగా దక్షిణాది రాష్ట్రాలకు నిధుల పంపిణీ జరగడం లేదు ● జీఎస్టీ రేట్ రేషనలైజేషన్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః జీఎస్టీ కౌన్సిల్ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ను ఏర్పాటు చేసి, జీఎస్టీ పన్ను స్లాబుల సవరణ మరియు పన్ను రేట్ల మార్పులపై సిఫారసుల బాధ్యతను అప్పగించింది. మంత్రుల బృందంలో సభ్యుడైన ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గురువారం ఢిల్లీలో మాట్లాడుతూ, జీఎస్టీ ప్రవేశపెట్టిన సమయంలో రాష్ట్రాల వార్షిక వృద్ధి రేటు 14%గా ఉండటంతో, వార్షికంగా 14% వృద్ధి కలుగుతుందని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వృద్ధి రేటులో లోటును పూరించడానికి, రాష్ట్రాలు స్థిరంగా 14% వృద్ధిని సాధించేందుకు, మొదటి 5 సంవత్సరాలపాటు జీఎస్టీ పరిహారం (పరిహార సెస్) అందించే విధానం అమలులోకి వచ్చిందని వివరించారు. అయితే, ఇప్పటి వరకు 14% వృద్ధి స్థిరపడలేదని, ప్రస్తుతం రాష్ట్రాల వార్షిక వృద్ధి కేవలం 8 నుంచి 9% మధ్యలోనే ఉందని తెలిపారు.జీఎస్టీ రేట్ల సరళీకరణ (రేటు హేతుబద్ధీకరణ) మరియు పన్ను భారం తగ్గించడం ఆహ్వానించదగ్గదే అయినప్పటికీ, రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా రక్షించే చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ సమావేశంలో స్పష్టం చేశారు. లేనిపక్షంలో, పేద మరియు మధ్యతరగతి ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర ప్రజల కోసం చేపడుతున్న మౌలిక వసతుల ప్రాజెక్టులు దెబ్బతింటాయని హెచ్చరించారు.అలాగే, ఆదర్శ వృద్ధి రేటు 14% పక్కన పెడితే గాని, ప్రస్తుత 8–9% వృద్ధి రేటును పక్కన పెడితే గాని, ప్రతిపాదనలు ఒంటరిగా పరిశీలిస్తే రాష్ట్రాలకు ప్రతికూల ఆదాయ వృద్ధికి దారితీసే అవకాశం ఉందని పేర్కొన్నారు. అంతేకాక, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు వంటి దక్షిణ రాష్ట్రాలు దేశ ఆదాయాలకు గణనీయంగా సహకరిస్తున్నప్పటికీ, జాతీయ ఆదాయంలో వాటి వాటాకు తగిన విధంగా నిధుల పంపిణీ జరగడం లేదని తెలిపారు.చివరగా, జీఎస్టీ సంస్కరణలలో భాగంగా రేట్ రేషనలైజేషన్ ప్రతిపాదనకు మద్దతు తెలిపినా, దానికి సరైన పరిహార యంత్రాంగం ఉండాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అందుకు, ప్రస్తుతం అమలులో ఉన్న పరిహార సెస్సు (పరిహార సెస్) కొనసాగించి, దానివల్ల సమకూరే మొత్తాన్ని పూర్తిగా ఆయా రాష్ట్రాలకు ఇవ్వాలని ప్రతిపాదించారు. లేకపోతే, పరిహార సెస్సును రద్దు చేసి, సిగరెట్లు, మద్యం, విలాస వస్తువుల వంటి 'సిన్' లేదా లగ్జరీ ఉత్పత్తులపై జీఎస్టీ రేట్లు ప్రస్తుత స్థాయికి పెంచి, అదనంగా లభించే ఆదాయాన్ని రాష్ట్రాలకు కేటాయించాలన్నారు. దీనివల్ల సాధారణ పన్ను చెల్లింపుదారులపై భారం తగ్గడంతో పాటు, పేద, మధ్యతరగతి సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా కొనసాగించగలదని పేర్కొన్నారు.

## నిర్మలా సీతారామన్‌తో భట్టి విక్రమార్క భేటీ



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. గురువారం ఢిల్లీలో పార్లమెంట్ లో నిర్మలా సీతారామన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంబంధిత అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో భట్టితో పాటు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, రామసహాయం రఘురాం రెడ్డి ఉన్నారు. అంతకు ముందు జీఎస్టీ రేట్ రేషనలైజేషన్ సమావేశానికి హాజరైన భట్టి విక్రమార్క రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా చర్యలు తీసుకోవాలని వాటాకు తగిన విధంగా దక్షిణాది రాష్ట్రాలకు నిధుల పంపిణీ జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జీఎస్టీ ప్రవేశపెట్టిన సమయంలో రాష్ట్రాల వార్షిక వృద్ధి రేటు 14 శాతంగా ఉండటంతో, వార్షికంగా 14 శాతం వృద్ధి కలుగుతుందని హామీ ఇచ్చారని కానీ ఇప్పటి వరకు 14 శాతం వృద్ధి స్థిరపడలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రాల వార్షిక వృద్ధి కేవలం 8 నుంచి 9 శాతం మధ్యలోనే ఉందని తెలిపారు. జీఎస్టీ సంస్కరణలలో భాగంగా రేట్ రేషనలైజేషన్ ప్రతిపాదనకు మద్దతు తెలిపినా, దానికి సరైన పరిహార యంత్రాంగం ఉండాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.



వెలిగే దీపం ఇతర దీపాలను
వెలిగించినట్లు, నిరంతరం
నేర్చుకునే వారే ఇతరులకు
జ్ఞానాన్ని పంచగలరు.
పుట్టపర్తి నారాయణాచార్యులు




కోపం రావడం సహజం.
కాకపోతే దాన్ని ఎప్పుడు, ఎక్కడ,
ఎవరి మీద ప్రదర్శించాలో తెలిసి
ఉండటమే విజ్ఞత.
భమిడిపాటి కామేశ్వరరావు



దేనినైనా ప్రేమతో చేసి
చూడండి. అది మీ జీవితాన్ని
సంతోషపరుస్తుంది.
మధునాపంతుల
సత్యనారాయణశాస్త్రి

PRE-OFFER ADVERTISEMENT IN ACCORDANCE WITH REGULATION 18(7) OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (SUBSTANTIAL ACQUISITION OF SHARES AND TAKEOVERS) REGULATIONS, 2011, AS AMENDED, AND CORRIGENDUM TO THE PUBLIC ANNOUNCEMENT AND DETAILED PUBLIC STATEMENT FOR THE ATTENTION OF THE PUBLIC SHAREHOLDERS OF

# NACL INDUSTRIES LIMITED

*A listed public company incorporated under the Companies Act, 1956*

**Corporate Identification Number: L24219TG1986PLC016607**

**Registered Office: No: 8-2-248/1-7-78, Plot No.12-A, C-Block, Lakshmi Towers, Nagarjuna Hills, Panjagutta, Hyderabad - 500082, Telangana, India; Tel: +91 40 2440 5100; Fax: +91 40 3070 2299; Website: https://naclind.com**

**OPEN OFFER FOR ACQUISITION OF UP TO 52,462,320 (FIVE CRORE TWENTY FOUR LAKHS SIXTY TWO THOUSAND THREE HUNDRED TWENTY) FULLY PAID-UP EQUITY SHARES OF FACE VALUE OF ₹ 1/- (RUPEE ONE EACH) ("EQUITY SHARE") OF NACL INDUSTRIES LIMITED (THE "TARGET COMPANY"), REPRESENTING 26.00% (TWENTY SIX PERCENT) OF THE VOTING SHARE CAPITAL FROM THE PUBLIC SHAREHOLDERS OF THE TARGET COMPANY, BY COROMANDEL INTERNATIONAL LIMITED ("ACQUIRER") PURSUANT TO AND IN COMPLIANCE WITH THE REQUIREMENTS OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (SUBSTANTIAL ACQUISITION OF SHARES AND TAKEOVERS) REGULATIONS, 2011, AS AMENDED (THE "SEBI (SAST) REGULATIONS")(THE "OPEN OFFER" OR "OFFER").**

This pre-offer advertisement in accordance with Regulation 18(7) of the SEBI (SAST) Regulations and corrigendum to the Public Announcement (*as defined below*) and the Detailed Public Statement (*as defined below*) is being issued by JM Financial Limited, the manager to the Open Offer ("**Manager**" or "**Manager to the Open Offer**"), for and on behalf of the Acquirer, in respect of the Open Offer ("**Pre-Offer Advertisement cum Corrigendum**").

This Pre-Offer Advertisement cum Corrigendum should be read in continuation of, and in conjunction with the:

(a) public announcement dated March 12, 2025 ("**Public Announcement**" or "**PA**");

(b) detailed public statement dated March 19, 2025 which was published in all editions of Financial Express (English), Jansatta (Hindi), the Hyderabad edition of Surya (Telugu), and the Mumbai edition of Navshakti (Marathi) (collectively, "**Newspapers**") on March 20, 2025 ("**Detailed Public Statement**" or "**DPS**");

(c) corrigendum to Public Announcement, Detailed Public Statement and Draft Letter of Offer dated March 28, 2025 and published in the Newspapers on March 29, 2025 ("**Corrigendum**"); and

(d) the letter of offer dated August 12, 2025 ("**Letter of Offer**" or "**LoF**").

This Pre-Offer Advertisement cum Corrigendum is being published in all such Newspapers in which the Detailed Public Statement was published.

**DEFINITIONS**

For the purpose of this Pre-Offer Advertisement cum Corrigendum:

a) "**Identified Date**" means August 7, 2025 (Thursday), being the date falling on the 10th (tenth) Working Day prior to the commencement of the Tendering Period; and

b) "**Tendering Period**" means the 10 (ten) Working Days period from August 22, 2025 (Friday) to September 08, 2025 (Monday) (both days inclusive), within which the Public Shareholders may tender their Equity Shares in acceptance of the Open Offer.

Capitalized terms used but not defined in this Pre-Offer Advertisement cum Corrigendum shall have the same meaning assigned to such terms in the Letter of Offer.

The Public Shareholders of the Target Company are requested to kindly note the following information related to the Open Offer:

1. **Offer Price**: The Offer Price is INR 76.70 (Indian Rupees Seventy-Six and Seventy Paise only) per Equity Share. There has been no revision in the Offer Price. For further details relating to the Offer Price, please refer to paragraph 5.1.4 of Part 5.1 (*Justification of Offer Price*) of Section 5 (*Offer Price and Financial Arrangements*) on pages 56 - 57 of the Letter of Offer.

2. **Recommendation of the Committee of Independent Directors ("IDC")**: The recommendation of the IDC was approved on July 28, 2025 and published on July 30, 2025 in the Newspapers in which the Detailed Public Statement was published. The relevant extract of the recommendation of the IDC is given below:

| | |
|---|---|
| *Members of the Committee of Independent Directors:* | *a) Mr. Sudhakar Kudva (DIN 02410695) – Chairperson<br>b) Mr. Ram Krishna Mudholkar (DIN 00012850) – Member<br>c) Mr. Santanu Mukherjee (DIN 07716452)–Member<br>d) Mr. N Sambasiva Rao (DIN 06400663) –Member<br>e) Ms. Veni Mocherla (DIN 08082163) –Member<br>f) Dr. M. Lakshmi Kantham (DIN 07831607) – Member* |
| *Recommendation on the Open Offer, as to whether the Offer is fair and reasonable* | *The IDC has perused the PA, DPS, DLoF, and the Corrigendum issued by JM Financial Limited on behalf of the Acquirer, the members of the IDC believe that the offer is fair and reasonable and in line with the SEBI (SAST) Regulations.<br>However, the public shareholders of the Target Company are advised to independently evaluate the Open Offer and make informed decision about whether or not to tender their shares in the Open Offer. Further, members of the IDC confirm that the Target Company has not received any complaint from the public shareholders regarding the Open Offer process, valuation price or valuation method.* |
| *Summary of reasons for recommendation (IDC may also invite attention to any other place, e.g. company's website, where its detailed recommendations along with written advice of the independent adviser, if any can be seen by the shareholder )* | *The IDC has reviewed the PA, DPS, the DLoF and the Corrigendum issued / submitted by JM Financial Limited for and on behalf of the Acquirer and believe that the Offer Price of Rs. 76.70 per fully paid-up Equity Share ("Offer Price") offered by the Acquirer (being the highest price prescribed) is in line with the SEBI (SAST) Regulations and prima facie appears to be fair and reasonable based on an independent valuation certificate dated July 28, 2025 issued by M/s. M.H.B & Associates, Chartered Accountants FRN: 140966W (Ms. Mamta Bhatia, Designated Partner, membership number: 114050). The Offer Price is higher than the volume- weighted average market price of the Target Company's equity shares for a period of 60 trading days immediately preceding the date of the PA as traded on stock exchange with maximum volume of trading [National Stock Exchange of India Limited (NSE)] i.e., Rs. 65.30 per Equity Share.<br>Further, the members of the IDC draw attention to the closing market price of the Equity Shares of the Target Company on NSE as on July 28, 2025 being Rs. 279.29 per Equity Share, which is higher than the Offer Price. Accordingly, the Public Shareholders of the Target Company are advised to independently evaluate the Offer and make informed decisions on whether or not to offer their shares in the Open Offer.<br>This statement of recommendation will be available on the website of the Company at www.naclind.com* |
| *Disclosure of the voting pattern of the IDC Meeting* | *The recommendations were unanimously approved by the members of the IDC present in the Meeting held on July 28, 2025.* |
| *Details of Independent Advisors, if any.* | *M/s. M.H.B & Associates, Chartered Accountants, Mumbai.* |
| *Any other matter(s) to be highlighted* | *None* |

3. **Other details of the Open Offer:**

3.1 The Open Offer is a mandatory offer being made by the Acquirer under Regulations 3(1) and 4 of the SEBI (SAST) Regulations to the Public Shareholders of the Target Company.

3.2 The Open Offer is not a competing offer in terms of Regulation 20 of SEBI (SAST) Regulations. There was no competing offer to the Open Offer and the last date for making such competing offer has expired.

3.3 The Open Offer is not conditional upon any minimum level of acceptance in terms of Regulation 19(1) of SEBI (SAST) Regulations.

3.4 The dispatch of the Letter of Offer to the Public Shareholders as on the Identified Date (i.e., August 7, 2025) in accordance with Regulation 18(2) of the SEBI (SAST) Regulations has been completed (either through electronic mode or physical mode) on August 14, 2025. The Identified Date was relevant only for the purpose of determining the Public Shareholders to whom the LoF was to be sent. It is clarified that all the Public Shareholders (even if they acquire Equity Shares and become shareholders of the Target Company after the Identified Date) are eligible to participate in the Open Offer during the Tendering Period. A copy of the LoF (which includes Form of Acceptance-cum-Acknowledgement) is available on the website of SEBI (www.sebi.gov.in) Registrar to Offer (https://kosmic.kfintech.com/karisma/lofv2.aspx) and Manager to Offer (www.jmfl.com) from which the Public Shareholders can download/print the same. Further, a Public Shareholder who wishes to obtain a copy of the LoF may send a request to the Registrar to the Offer at the email ID mentioned at the end of this Pre-Offer Advertisement cum Corrigendum stating the name, address, number of Equity Shares held, client ID number, DP name/ID, beneficiary account number, and upon receipt of such request, a copy of the LoF shall be provided to such Public Shareholder. Alternatively, in case of non-receipt of the LoF, the Public Shareholders holding the Equity Shares may participate in the Offer by providing their application in plain paper in writing signed by all shareholder(s), stating name, address, number of Equity Shares held, number of Equity Shares tendered, and (in case of shares in physical form) distinctive numbers and folio numbers, and (in case of shares in dematerialized form), client ID number, DP name, DP ID number and beneficiary account number, and other relevant documents as mentioned in LoF. Public Shareholders shall ensure that their order is entered in the electronic platform to be made available by Stock Exchanges before the closure of the Tendering Period.

3.5 Accidental omission to dispatch the LoF to any person to whom Offer is made or non-receipt or delayed receipt of LoF by any such person will not invalidate the Offer in any way.

3.6 Public Shareholders are requested to refer to Section 7 (*Procedure for Acceptance and Settlement of the Offer*) on pages 64-72 of the LoF in relation to *inter alia* the procedure for tendering their Equity Shares in the Open Offer and are also required to adhere to and follow the procedure outlined therein. A summary of the procedure for tendering the Equity Shares in the Offer is as below:

3.6.1 **In case of Equity Shares held in dematerialised form**: The Public Shareholders holding Equity Shares in dematerialised form may participate in the Offer through their respective Selling Broker by giving the details of Equity Shares they intend to tender under the Offer. Public Shareholders should tender their Equity Shares before market hours close on the last day of the Tendering Period. For further details regarding the procedure for tendering shares in the Open Offer held in dematerialised form, please refer to paragraph 7.13 (*Procedure for tendering Equity Shares held in Dematerialised Form*) under Section 7 (*Procedure for Acceptance and Settlement of the Offer*) on pages 67-68 of the LoF.

3.6.2 **In case of Equity Shares held in physical form**: Public Shareholders who are holding physical Equity Shares and intend to participate in the Open Offer may approach their respective Selling Broker along with the complete set of documents for verification as set out in paragraph 7.14 (*Procedure for tendering Equity Shares held in Physical Form*) of Section 7 (*Procedure for Acceptance and Settlement of the Offer*) on pages 68-69 of the LoF. For further details regarding the procedure for tendering shares in the Open Offer held in physical form, please refer to paragraph 7.14 (*Procedure for tendering Equity Shares held in Physical Form*) of Section 7 (*Procedure for Acceptance and Settlement of the Offer*) on page 68-69 of the LoF.

4. In terms of Regulation 16(1) of the SEBI (SAST) Regulations, the draft letter of offer was filed with SEBI on March 27, 2025 ("**DLoF**"). SEBI, *vide* its letter no. SEBI/HO/CFD/CFD-RACDCR2/P/OW/2025/20996/1 dated August 5, 2025, provided its final comments in relation to the DLoF, in accordance with Regulation 16(4) of the SEBI (SAST) Regulations ("**SEBI Observations Letter**"). These comments have been incorporated in the LoF. This Pre-Offer Advertisement cum Corrigendum also serves as a corrigendum to the DPS, the Corrigendum and PA, and as required in terms of the SEBI Observations Letter, reflects the changes made in the LoF as compared to the DPS, the Corrigendum and PA.

5. All material changes since the date of the PA and comments specified in the SEBI Observations Letter have been incorporated in the LOF or have been disclosed below for reference. The Public Shareholders are requested to note the following key changes in the DPS and Corrigendum in relation to the Open Offer:

5.1 **Details regarding the status of statutory and other approvals**: The Acquirer has received the Required Statutory Approval from the Competition Commission of India on July 1, 2025 for the consummation of the Underlying Transaction and the Open Offer. There are no other statutory or other approvals required to complete the acquisition of the Offer Shares as on the date of this Pre-Offer Announcement cum Corrigendum. If, however, any statutory or other approval becomes applicable prior to completion of the Offer, the Offer would also be subject to such other statutory or other approval(s). Please refer to paragraph 6.3.1 of Part 6.3 (*Statutory and Other Approvals*) of Section 6 (*Terms and Conditions of the Offer*) on page 63 of the LoF for further details.

5.2 **Material Updates on the Underlying Transaction included in LoF**:

(i) Escrow funding: On August 6, 2025, the Acquirer has deposited in cash INR 4,01,00,00,000 (Rupees Four Hundred and One Crores) ("**Additional Escrow Amount**") in Offer Escrow Account, which together with Initial Escrow Amount is in excess of 100% of Maximum Consideration assuming full acceptance of the Open Offer.

(ii) Acquisition of the Promoter Sale Shares, Tag Holder 1 Sale Shares and the Tag Holder 2 Sale Shares by Acquirer: Pursuant to the Acquirer having deposited 100% of the Maximum Consideration in the Escrow Account in cash and pursuant to the receipt of the Required Statutory Approval, on August 8, 2025, the Acquirer has completed the acquisition of the Promoter Sale Shares as per the terms of the Promoter SPA, the Tag Holder 1 Sale Shares as per the terms of the Tag Holder 1 SPA and the Tag Holder 2 Sale Shares as per the terms of the Tag Holder 2 SPA. Upon the completion of these acquisitions and as on the date of the Letter of Offer, the Acquirer owns 10,69,07,146 Equity Shares representing 52.98% of the Voting Share Capital.

In terms of Regulation 22(2) of the SEBI (SAST) Regulations, more than 21 (twenty-one) Working Days had elapsed between the date of publication of the Detailed Public Statement dated March 19, 2025 published on behalf of the Acquirer in the Newspapers on March 20, 2025 and Closing Date (being August 8, 2025).

(iii) Change in control and promoters of the Target Company: Pursuant to the completion of the transactions contemplated under the Promoter SPA, the Acquirer has acquired sole control of the Target Company and become the promoter of the Target Company with effect from the Closing Date. Further the Target Company has become "subsidiary", as defined under Section 2(87) of Companies Act 2013, of the Acquirer.

(iv) Re-constitution of the Board: On the Closing Date, the Target Company has, in compliance with Regulation 24(1) of SEBI (SAST) Regulations, subject to applicable law and approval of the shareholders of the Target Company (w.e.f. August 8, 2025), appointed on the Board:

(1) Mr. Raghuram Devarakonda (DIN: 09749805) (nominee of the Acquirer) as the Managing Director and Chief Executive Officer;

(2) Mr. Natarajan Srinivasan (DIN: 00123338) as additional non-executive and non-independent director (nominee of the Acquirer); and

(3) Mr. Sankarasubramanian S (DIN: 01592772) as additional non-executive and non-independent director (nominee of the Acquirer)

Further, the Target Company has, subject to applicable law and approval of the shareholders of the Target Company (w.e.f. August 8, 2025), appointed on the Board:

(1) Mr. Suresh Subramanian (DIN: 02070440) as additional non-executive and independent director; and

(2) Mr. Raghavendra Rao (DIN: 08508501) and Mr. Sanjiv Lal (DIN: 08376952) as additional non-executive and independent directors

Further, the Board acknowledged and accepted the resignations of the following directors of the Target Company, with effect from the Closing Date:

(1) Mr. Sudhakar Kudva (DIN: 02410695)
(2) Mr. Santanu Mukherjee (DIN: 07716452)
(3) Mr. Ramkrishna Mudholkar (DIN: 00012850)
(4) Mr. N Sambasiva Rao (DIN: 06400663)
(5) Ms. Veni Mocherla (DIN: 08082163)
(6) Mr. Raj A Kaul (DIN: 00394139)
(7) Mr. Atul Churiwal (DIN: 00180595)
(8) Mr. Rajesh Kumar Agarwal (DIN: 00210719)
(9) Mrs K Lakshmi Raju (DIN: 00545776)
(10) Mr. Garimella Veera Bhadram (DIN: 00114611)

(v) Re-classification of erstwhile promoters: Pursuant to the completion of the transactions contemplated under the Promoter SPA, KLR Products Limited (Promoter Seller), Mrs. Kanumuru Lakshmi Raju (Promoter) and Bright Town Investment Advisor Private Limited (Promoter Group Party) (collectively, "**Erstwhile Promoters**") have ceased to be in control of the Target Company and the Erstwhile Promoters have been re-classified from shareholders in the "promoter and promoter group" category to the "public" category of the Target Company with effect from August 8, 2025, in accordance with Regulation 31A(10) of the SEBI (LODR) Regulations.

(vi) Amendments to the articles of association of Target Company: On the Closing Date, the Board has, subject to applicable law and approval of the shareholders of the Target Company, approved amendments to articles of association of the Target Company in light of termination of the Share Subscription and Shareholders Agreement with effect from August 8, 2025 in accordance with SHA Termination Letter.

In view of the aforementioned, the status of the Underlying Transaction has been amended in the LoF at: (i) paragraphs 2.1.3, 2.1.4, 2.1.9, 2.1.10 and 2.1.16 of Part 2.1 (*Background of this Offer*) of Section 2 (*Details of the Offer*) on pages 14, 15, 18, 22-23 of the LoF; (ii) page 25 of Part 2.2 (*Details of the proposed Offer*) of Section 2 (*Details of the Offer*) on pages 25 of the LoF; (iii) paragraphs 3.1.16 and 3.1.20 of Part 3.1(*Acquirer*) of Section 3 (*Background of the Acquirer and Sellers*) on pages 36 and 41 of the LoF; (iv) paragraph 3.2.3 of Part 3.2 (*Sellers*) of Section 3 (*Background of the Acquirer and Sellers*) on pages 46-47 of the LoF; (v) paragraph 4.18 of Section 4 (*Background of the Target Company*) on page 51 of the LoF; (vi) paragraphs 5.2.3, 5.2.4 and 5.2.8 of Part 5.2 (*Financial arrangements*) of Section 5 (*Offer Price and Financial Arrangements*) on pages 58-60 of the LoF, and please refer therein, for further details.

5.3 **Other key updates and changes included in LoF:**

(i) Cover page of the Letter of Offer and all references to offer size in the Letter of Offer have been updated to include a footnote clarifying the reasons for the Offer Size.

(ii) The Letter of Offer has been updated to include definitions of terms Closing Date, Corrigendum, Promoter Sale Shares, SEBI Observations Letter, Tag Holder 1 Sale Shares, Tag Holder 2 Sale Shares, Transaction Long Stop Date have been added while definitions of the term Public Shareholders, Voting Share Capital has been updated and / or revised in the Definitions / Abbreviations section on pages 8-12 of the LoF.

(iii) The Letter of Offer has been updated to include diagrammatic representation of the Underlying Transaction in paragraph 2.1.8 of Part 2.1 (*Background of this Offer*) of Section 2 (*Details of the Offer*) on pages 17-18 of the LoF.

(iv) The Letter of Offer has been updated to disclose that on March 28, 2025, the parties to the Share Subscription and Shareholders Agreement have entered into a termination letter pursuant to which the Share Subscription and Shareholders Agreement shall stand terminated with effect from the Closing Date under the Promoter SPA and a clarification that the Acquirer is not a party to the Share Subscription and Shareholders Agreement and that the termination of the Share Subscription and Shareholders Agreement does not have a bearing on the Open Offer in paragraph 2.1.10 of Part 2.1 (*Background of this Offer*) of Section 2 (*Details of the Offer*) on page 18 of the LoF.

(v) The Letter of Offer has been updated to include a clarification that there are no depository receipts representing the equity shares of the Target Company that have been issued or are outstanding in any foreign jurisdiction in paragraph 2.2.7 of Section 2.2 (*Details of the Proposed Offer*) of Section 2 (*Details of the Offer*) on page 25 of the LoF.

(vi) The Letter of Offer has been updated to include the voting share capital of the Target Company as on the date of the LoF in paragraph 2.2.8 of Section 2.2 (*Details of the Proposed Offer*) of Section 2 (*Details of the Offer*) on page 25 of the LoF.

(vii) The Letter of Offer has been updated to include a clarification that the entire paid-up share capital of the Target Company is listed on the stock exchanges as on the date of the LoF other than set out in paragraph 2.2.14 of Section 2.2 (*Details of the Proposed Offer*) of Section 2 (*Details of the Offer*) on page 25 of the LoF.

(viii) The Letter of Offer has been updated to align the withdrawal conditions with Regulation 23(1) of the SEBI (SAST) Regulations in paragraph 3 of Risk Factors on page 3, paragraph 2.2.19 of Section 2.2 (*Details of the Proposed Offer*) of Section 2 (*Details of the Offer*) on page 27 and paragraph 6.3.5 of Part 6.3 (*Statutory and Other Approvals*) of Section 6 (*Terms and Conditions of the Offer*) on page 64 of the LoF.

(ix) The Letter of Offer has been updated to include the details of show cause notice issued by SEBI in the matter of Elcid Investments Limited. As on date, the Manager has confirmed that the matter pertaining to the SCN has been settled. The details are set out in paragraph 2.2.22 of Section 2.2 (*Details of the Proposed Offer*) of Section 2 (*Details of the Offer*) on page 27 of the LoF.

(x) The primary purpose of the acquisition has been updated in paragraph 2.3.2 of Section 2.3 (*Object of the Acquisition/ Offer*) of Section 2 (*Details of the Offer*) on page 28 of the LoF.

(xi) The Letter of Offer has been updated to include the confirmation from the Target Company and the Manager that they have not received any complaints as on the date of the LoF in paragraphs 2.3.6 and 2.3.7 of Section 2.3 (*Object of the Acquisition/ Offer*) of Section 2 (*Details of the Offer*) on page 28 of the LoF.

(xii) The Letter of Offer has been updated to include *inter-alia* the shareholding pattern of the Acquirer as on June 30, 2025, the corporate structure of the Acquirer, the shareholding of the promoters and promoter group of the Acquirer, the market price of the Acquirer's shares on relevant dates, details of directors of the Acquirer as on the date of the LoF, details of companies where the Acquirer is a promoter or has nominated directors, details of Equity Shares of Target Company held by certain persons of the promoter and promoter group of the Acquirer (acquired through discretionary PMS), net worth of the Acquirer, proceedings against the Acquirer and details of proceedings pending against CG Power and Industrial Solutions Ltd. in paragraphs 3.1.6 to 3.1.10, 3.1.15 to 3.1.18 , 3.1.21, 3.1.25 to 3.1.28 of Part 3.1 (*Acquirer*) of Section 3 (*Background of the Acquirer and Sellers*) on pages 29 - 45 of the LoF.

(xiii) The Letter of Offer has been updated to include the details of Equity Shares held by partners of Tag Holder Seller 1 and their immediate relatives (defined under Regulation 2(1)(l) of the SEBI (SAST) Regulations) and Equity Shares held by shareholders and directors of Tag Holder Seller 2 as on Identified Date in paragraphs 3.2.4 and 3.2.5 of Part 3.2 (*Sellers*) of Section 3 (*Background of the Acquirer and Sellers*) on pages 47-48 of the LoF.

(xiv) The Letter of Offer has been updated to include the updated paid-up share capital of the Target Company, diagrammatic representation of the corporate structure of the Target Company, details of the preferential allotment made by the Target Company to EQ India Fund, details of public shareholding pledged as on Identified Date, market prices of the shares of the Target Company on the date prior to PA, on date of PA, date after PA, date of DPS and date of DLOF, updated pre and post transaction shareholding pattern (as of Identified Date) and details of penalties levied on the Target Company in the last 3 (three) years and composition of board of directors of the Target Company in paragraphs 4.4-4.18, 4.21-4.22 of Section 4 (*Background of the Target Company*) on pages 48 – 56 of the LoF.

(xv) The Letter of Offer has been updated to record that the unconditional, irrevocable and on demand bank guarantee dated March 13, 2025 from HDFC Bank Limited, through its branch situated at E-13/29, 2nd Floor, Harsha Bhavan, Middle Circle, Connaught Place, New Delhi – 110001, having bank guarantee no. 004GT01250720004 for an amount of INR 105,00,00,000 (Indian Rupees One Hundred and Five Crores only) valid up to September 12, 2025 in favour of Manager to the Offer has been returned by the Manager to HDFC Bank Limited in light of the total deposit of 100% Maximum Consideration payable to the public shareholders assuming full acceptance of the Offer in the Escrow Account in cash, in paragraph 5.2.4 of Part 5.2 (*Financial Arrangements*) of Section 5 (*Offer Price and Financial Arrangements*) on page 59 of the LoF.

(xvi) The note on taxation in the Letter of Offer has been updated in Section 8 (*Note on Taxation*) on pages 72-81 of the LoF.

(xvii) The Letter of Offer has been updated to include the updated list of documents that will be available for inspection to the Public Shareholders during the Tendering Period. Please refer to Section 9 (*Documents for Inspection*) on pages 81-83 of the LoF for further details.

5.4 **Revised Schedule of activities**

The disclosures in the DPS under Section VII (*Tentative Schedule of Activity*) and in the DLoF under Tentative Schedule of Major Activities Relating to the Offer has been modified in the LoF and appear under Schedule of Major Activities Relating to the Open Offer on page 2 of the LoF as follows. Section VII (*Tentative Schedule of Activity*) of the DPS stands accordingly amended.

| S. No. | Activity | Schedule of Activities (Date and Day)(1) | Revised Schedule of Activities (Date and Day)(2) |
|---|---|---|---|
| 1. | Issue of Public Announcement | Wednesday, March 12, 2025 | Wednesday, March 12, 2025 |
| 2. | Publication of the DPS in newspapers | Thursday, March 20, 2025 | Thursday, March 20, 2025 |
| 3. | Last date for filing of the draft letter of offer ("**DLoF**") with SEBI | Thursday, March 27, 2025 | Thursday, March 27, 2025 |
| 4. | Issue of corrigendum to the Public Announcement, the Detailed Public Statement and Draft Letter of Offer ("**Corrigendum**") | Friday, March 29, 2025 | Friday, March 29, 2025 |
| 5. | Last date for the public announcement for competing offer(s)(3) | Tuesday, April 15, 2025 | Tuesday, April 15, 2025 |
| 6. | Last date for receipt of SEBI observations on the DLoF (in the event SEBI has not sought clarifications or additional information from the Manager) | Wednesday, April 23, 2025 | Tuesday, August 05, 2025(4) |
| 7. | Identified Date(5) | Friday, April 25, 2025 | Thursday, August 07, 2025 |
| 8. | Last date by which the Letter of Offer ("**LoF**") is to be dispatched to the Public Shareholders whose names appear on the register of members on the Identified Date | Monday, May 05, 2025 | Thursday, August 14, 2025 |
| 9. | Last date by which the committee of the independent directors of the Target Company is required to give its recommendation to the Public Shareholders for the Open Offer | Thursday, May 08, 2025 | Wednesday, August 20, 2025(6) |
| 10. | Last date for upward revision of the Offer Price / Offer Size | Thursday, May 08, 2025 | Thursday, August 21, 2025 |
| 11. | Date of publication of offer opening public announcement in the newspapers in which the DPS has been published | Friday, May 09, 2025 | Thursday, August 21, 2025 |
| 12. | Date of commencement of the Tendering Period ("**Offer Opening Date**") | Tuesday, May 13, 2025 | Friday, August 22, 2025 |
| 13. | Date of closure of the Tendering Period ("**Offer Closing Date**") | Monday, May 26, 2025 | Monday, September 08, 2025 |
| 14. | Last date of communicating the rejection / acceptance and completion of payment of consideration or refund of Equity Shares to the Public Shareholders | Monday, June 09, 2025 | Monday, September 22, 2025 |
| 15. | Last date for publication of post-Offer public announcement in the newspapers in which the DPS has been published | Monday, June 16, 2025 | Monday, September 29, 2025 |

***Notes**:*

*(1) The original schedule of activities was indicative (prepared basis the timelines provided under SEBI (SAST) Regulations and was subject to receipt of statutory and regulatory approvals.*

*(2) Where last dates are mentioned for certain activities, such activities may take place on or before the respective last dates.*

*(3) There is no competing offer to this Offer.*

*(4) Actual date of receipt of SEBI Observations Letter.*

*(5) The Identified Date is only for the purpose of determining the Public Shareholders as on such date to whom the LoF would be sent. It is clarified that all holders (registered or unregistered) of Equity Shares (except those who are excluded from the ambit of Public Shareholders) are eligible to participate in the Open Offer at any time during the Tendering Period.*

*(6) The reasoned recommendation of the committee of the independent directors of the Target Company to the Public Shareholders for the Open Offer was given on July 28, 2025. The same was published in the Newspapers on July 30, 2025 in accordance with the applicable provisions of the SEBI (SAST) Regulations.*

6. **Other Information**

6.1 The Acquirer and its respective directors accept full responsibility for the information contained in this Pre-Offer Advertisement cum Corrigendum (other than such information as has been obtained from public sources or provided by or relating to and confirmed by the Manager, the Target Company and/or the Seller) and for the obligations of the Acquirer laid down in the SEBI (SAST) Regulations in respect of the Open Offer.

6.2 This Pre-Offer Advertisement cum Corrigendum is expected to be available on SEBI's website (www.sebi.gov.in)

6.3 All references to "₹", "Rupees", "Rs." or "INR" are to Indian Rupees, the official currency of the Republic of India.

| MANAGER TO THE OFFER | REGISTRAR TO THE OFFER |
|---|---|
| JM FINANCIAL | KFINTECH EXPERIENCE TRANSFORMATION |
| **JM Financial Limited**<br>7th Floor, Cnergy,<br>Appasaheb Marathe Marg, Prabhadevi,<br>Mumbai - 400025, India<br>**Tel**: +91 22 6630 3030<br>**Fax**: +91 22 6630 3330<br>**E-mail**: naclopenoffer@jmfl.com<br>**Website**: www.jmfl.com<br>**Contact person**: Ms. Prachee Dhuri<br>**SEBI registration no.**: INM000010361<br>**CIN**: L67120MH1986PLC038784 | **KFin Technologies Limited**<br>Selenium, Tower B, Plot No- 31 and 32,<br>Financial District, Serilingampally, Hyderabad,<br>Rangareddy - 500 032, Telangana, India<br>**Tel**: +91 40 6716 2222;<br>**Toll free no.**: 18003094001<br>**Fax**: +91 40 67161563<br>**E-mail**: nacl.openoffer@kfintech.com<br>**Website**: www.kfintech.com<br>**Investor Grievance E-mail**: einward.ris@kfintech.com<br>**Contact Person**: M. Murali Krishna<br>**SEBI Registration Number**: INR000000221<br>**CIN**: L72400MH2017PLC444072 |

**Place**: Hyderabad / Mumbai

**Date**: August 20, 2025

Adfactors 395/25

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
22 ఆగస్టు 2025



సంపాదకీయం
editpage@suryaa.com

# గుడ్డిలో మెల్ల 'ఆన్లైన్ గేమింగ్ చట్టం'

భారత లోక్‌సభలో 2025 ఆగస్టు 20న ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు ఆమోదించబడింది. ఈ చట్టం యువతలో పెరుగుతున్న ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనాన్ని నియంత్రించడానికి, ఆర్థిక నష్టాలను తగ్గించడానికి, మానసిక ఆరోగ్య సమస్యలను నివారించడానికి తీసుకువచ్చిన ప్రధాన చర్యగా భావించబడుతుంది. ఇటీవల కాలంలో యువత ఆన్‌లైన్ గేమ్స్, ఫాంటసీ స్పోర్ట్స్, రియల్-మనీ గేమ్స్, కార్డ్ గేమ్స్ వంటి ప్లాట్‌ఫారమ్‌లకు బలమైన ఆకర్షణగా మారింది. మొదట సరదాగా మొదలైన ఈ గేమ్స్, కొంతకాలంలో వ్యసనంగా మారటం సహజమే. చిన్న మొత్తాలతో ఆడటం మొదలు పెట్టి, గెలుపు కోసం మరిన్ని డబ్బులు పెట్టడం, ఫలితంగా వ్యక్తిగత ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుంది. కొందరు యువత అప్పులు తీసుకుని కూడా ఈ గేమ్స్ ఆడుతుంటారు.

ఈ వ్యసనం కేవలం ఆర్థిక నష్టాలకే పరిమితం కాదు. మానసిక ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయి. వ్యసనానికి గురైన యువతలో ఆందోళన, డిప్రెషన్, నిద్రలేమి, ఆత్మహత్య ఆలోచనలు మొదలైన సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఫాంటసీ స్పోర్ట్స్ మరియు రియల్-మనీ గేమ్స్ వీరి జీవితంలో ఒక మూర్ఛితమైన ప్రభావం చూపుతున్నాయి. మానసిక ఆరోగ్య నిపుణులు, ఈ వ్యసనం సమాజంలో పెద్ద సమస్యగా మారిందని హెచ్చరిస్తున్నారు.

భారత యువతలో ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం వేగంగా పెరుగుతోంది. మొదట సరదాగా ప్రారంభించిన ఆటలు, కొద్ది రోజులలో వ్యక్తిని పూర్తిగా ఆకర్షించేవి అవుతున్నాయని నిజజీవిత ఉదాహరణలు చెబుతున్నాయి, హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, ముంబై వంటి పెద్ద నగరాల్లో యువతలో ఫాంటసీ స్పోర్ట్స్, రియల్-మనీ గేమ్స్, కార్డ్ గేమ్స్ వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లకు ఆకర్షణ ఎక్కువగా ఉంది. ఒక 22 ఏళ్ల యువకుడు, స్నేహితులతో సరదాగా ఆడటానికి ప్రారంభించిన ఫాంటసీ స్పోర్ట్స్ గేమ్, కొద్ది నెలలలో అతని మొత్తం వేతనాన్ని, పొదుపును నాశనం చేసింది. మొదట చిన్న మొత్తాలను పెట్టి గెలుపు అనుభవం పొందిన తరువాత, అతను గెలవాలనే ఉత్సాహంలో అప్పులు తీసుకుని కూడా గేమ్ ఆడాడు. ఫలితంగా అతని ఆర్థిక పరిస్థితి సారూప్యంగా మారింది, కుటుంబంలో కలతలు పెరిగాయి. ఇలాంటి అనేక కేసులు దేశవ్యాప్తంగా నమోదయ్యాయి. కొంతమంది యువత, ఉద్యోగంలో ఉన్నా, చదువులో ఉన్నా, గేమింగ్ కోసం ఎక్కువ సమయం, డబ్బు కేటాయిస్తున్నారు అని గణాంకాలు చెబుతున్నాయి, భారతదేశంలో 18%-%30 వయసు మధ్య ఉన్న యువతలో సుమారు 45%-%50% మంది ఆన్‌లైన్ గేమ్స్‌కు ఎక్కువగా అనుసంధానం అవుతున్నారు. వీరిలో 20%-%25% మంది, రియల్-మనీ గేమ్స్ ద్వారా గణనీయమైన ఆర్థిక నష్టాలను ఎదుర్కొన్నారు.

వ్యక్తిగత కథలు కూడా వ్యసనం తీవ్రతను సూచిస్తున్నాయి. చెన్నైలోని ఒక యువతీ, ఫాంటసీ స్పోర్ట్స్ ద్వారా కొద్దిగా డబ్బు గెలిచిన తరువాత, ఎక్కువ డబ్బు పెట్టి గేమ్ ఆడటం మొదలుపెట్టింది. కొంతకాలంలో ఆమె కుటుంబం, చదువు, వ్యక్తిగత జీవితంలో సమస్యలు ఎదుర్కొన్నది. గేమింగ్ వ్యసనం, ప్రత్యేకించి రియల్-మనీ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా, యువతలో ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్, నిద్రలేమి, సామాజిక సమస్యలను పెంచుతుందని మానసిక ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

పెద్ద నగరాలకంటే, మధ్యస్థాయి పట్టణాలలో కూడా వ్యసనం పెరుగుతోంది. కొంతమంది యువత ఇంటర్నెట్ సౌకర్యం ఉన్నప్పటికీ, సరైన అవగాహన లేకుండా గేమ్స్ ఆడటం వలన ఆర్థిక నష్టాలు, మానసిక సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పరిశోధనలు చూపిస్తున్నాయి, గేమింగ్ వ్యసనం ఉన్న యువతలో విద్యా ప్రగతి మందగించడం, సామాజిక కార్యకలాపాల్లో అసమర్థత, కుటుంబ సంబంధాలలో సమస్యలు, ఆర్థిక అనిశ్చితి ఎక్కువగా ఉంటాయి.

సమాజంపై కూడా దీని ప్రభావం ఉంది. యువత ఆర్థిక నష్టాలు, అప్పులు, వ్యక్తిగత సమస్యలతో సమస్యలకు గురయ్యే క్రమంలో, ఆ సమాజంలోని ఆర్థిక కార్యకలాపాలు, సామాజిక కార్యకలాపాలు కూడా ప్రభావితమవుతాయి. పరిశోధనలు చూపిస్తున్నాయి, ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం ఉన్న యువతలో, చిన్న వయసులోనే ఆర్థిక బాధ్యతలపట్ల అవగాహన తక్కువగా ఉంటుంది, ఇది భవిష్యత్తులో మరిన్ని ఆర్థిక సమస్యలకు దారితీస్తుంది.

భారతదేశంలోని సైకాలజీ నిపుణులు, 18%-%30 వయసు మధ్య ఉన్న యువతలో గేమింగ్ వ్యసనం ఉన్న వారిలో మానసిక సమస్యలపై విశ్లేషణలు చేశారు. ఈ వ్యసనానికి గురైన వారిలో 30%-%40% మంది తీవ్ర ఒత్తిడి, 20%-%25% మంది డిప్రెషన్ లక్షణాలు, 10%-%15% మంది తీవ్రమైన ఆత్మహత్య ఆలోచనలు చూపిస్తున్నారు. ప్రత్యేకంగా, రియల్-మనీ గేమ్స్ ఆడే యువతలో మానసిక సమస్యల తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఈ విశ్లేషణలలో తేలింది.

ఇలాంటి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025 ప్రవేశపెట్టబడింది. ఇది రియల్-మనీ గేమ్స్, బెట్టింగ్, గ్యాంబ్లింగ్ వంటి కార్యకలాపాలను నిషేధిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఈ రంగాన్ని పర్యవేక్షించడానికి నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయనుంది. యువతను రక్షించడం, వ్యసనాన్ని తగ్గించడం, ఆర్థిక నష్టాలను నివారించడం, మానసిక ఆరోగ్య సమస్యలను తగ్గించడంబీఅన్నీ ఈ బిల్లుకు ప్రధాన లక్ష్యాలు.

బిల్లు అమలు అయిన తరువాత, సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత పెరుగుతుంది. పిల్లలు, యువతను ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనాల నుండి రక్షించడం, మానసిక ఆరోగ్య సమస్యలను గుర్తించడం, సమాజంలో గేమింగ్ వ్యసనం ప్రమాదాలపై అవగాహన కలిగించడంబీఅందరూ కృషి చేయాల్సిన అంశాలు. యువత ఆన్‌లైన్ గేమ్స్‌లో పడే ఆర్థిక, మానసిక, సామాజిక ప్రభావాలను తగ్గించేందుకు ఈ బిల్లు సమగ్ర పరిష్కారం అందిస్తుంది.

భారత ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య ద్వారా యువతకు, సమాజానికి, కుటుంబాలకు భవిష్యత్తులో బలమైన రక్షణ ఉంటుందని ఆశిస్తున్నాం. ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం సృష్టించే సమస్యలను తగ్గించడం ద్వారా యువత మానసిక, ఆర్థికంగా సుస్థిరంగా ఎదగగలుగుతుంది. సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యతయుతమైన భాగస్వామ్యం, చట్టాన్ని కచ్చితంగా అమలు చేయడం, ప్రజల్లో అవగాహన పెంపుబీఇవన్నీ ఈ చట్టాన్ని విజయవంతం చేయడానికి కీలకమైనవి. యువతలో ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం కారణంగా ఏర్పడిన సమస్యలు కేవలం వ్యక్తిగతం మాత్రమే కాదు, సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు, భవిష్యత్తులో యువత సామాజిక బాధ్యతలకు సవాళ్లుగా మారతాయి. ఈ బిల్లు ఆ సమస్యలను తగ్గించడమే కాక, యువతకు భవిష్యత్తులో సురక్షిత వాతావరణాన్ని, ఆర్థిక మరియు మానసిక సుస్థిరతను అందిస్తుంది.

ఈ పరిస్థితుల్లో ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025 యువతను రక్షించడం, సమాజాన్ని సుస్థిరంగా తీర్చడం, ఆర్థిక మరియు మానసిక సౌకర్యాలను కల్పించడం వంటి లక్ష్యాలను సాధించే ఒక చట్టసిద్ధమైన పరిష్కారంగా నిలుస్తుంది. సమాజంలోని ప్రతి ఒక్కరూ, కుటుంబం, విద్యాసంస్థలు, ప్రభుత్వం కలసి, చట్టాన్ని కచ్చితంగా అమలు చేసి, యువతలో అవగాహన పెంచడం ద్వారా ఈ వ్యసనాన్ని తగ్గించగలరు. ఇలా చేయడం ద్వారా దేశ యువత భవిష్యత్తులో ఆరోగ్యంగా, సమర్థంగా, స్థిరంగా ఎదగగలుగుతుంది.

# రేర్ ఎర్త్ మాగ్నెట్స్ లో భారత్ లీడర్ గా ఎదిగేదేలా ?

తేజస్వి
హైదరాబాద్

■ భారీ పెట్టుబడులకు అనుకూల వాతావరణం నిర్మించాలి ■ దేశీయంగా ప్రాసెసింగ్ సదుపాయాలు, మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలి ■ నైపుణ్య శిక్షణ, మానవ వనరుల అభివృద్ధి తప్పనిసరి ■ అంతర్జాతీయ భాగస్వామ్యం, సాంకేతిక జ్ఞానం వినియోగం ■ సరఫరా గొలుసు ప్రణాళికపై దృష్టి

రేర్ ఎర్త్ మాగ్నెట్స్ ఆధునిక సాంకేతిక ప్రపంచానికి ప్రాణం లాంటివి. యుద్ధవిమానాలు ఎగరడం, క్షిపణులు లక్ష్యాన్ని తాకడం, విద్యుత్ వాహనాలు నడవడం, గాలి చక్రాలు తిరగడం, ఫోన్లు, కంప్యూటర్లు, వైద్య పరికరాలుబీ ఇవన్నీ ఈ మాగ్నెట్స్ సహాయంతో పనిచేస్తాయి. ఈ మాగ్నెట్స్ తయారీలో ఉపయోగించే ఖనిజాలు భూమిలో ఉన్నా, వాటిని తీయడం, శుద్ధి చేయడం, ఉపయోగించదగిన మాగ్నెట్స్‌గా మార్చడం చాలా కష్టం. దీనికి పెద్ద యంత్రాలు, నైపుణ్యం కలిగిన శ్రామికులు, భారీ పెట్టుబడి అవసరం.

ప్రపంచంలో ఈ రంగంపై దాదాపు సంపూర్ణ ఆధిపత్యం ఒక్క చైనా దేశానిదే. ప్రస్తుతానికి ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే రేర్ ఎర్త్ మాగ్నెట్స్‌లో 85% పైగా చైనాలోనే తయారవుతున్నాయి. కేవలం వనరులు మాత్రమే కాదు, వాటిని తీయడం, ప్రాసెస్ చేయడం, అంతర్జాతీయ మార్కెట్లో సరఫరా చేయడం బీ ఇవన్నీ చైనా దశాబ్దాలుగా నిర్మించిన వ్యవస్థతో జరుగుతున్నాయి. చైనా యొక్క ఆధిపత్యం కారణంగా, ప్రపంచ మార్కెట్‌లో ధరలు, సరఫరా, వ్యాపార వ్యూహాలు అన్నీ చైనా నియంత్రణలో ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా వస్తువులపై భారీ సుంకాలు విధించినప్పుడు, చైనా తన వ్యూహాన్ని మార్చింది. రేర్ ఎర్త్ మాగ్నెట్స్ ఎగుమతులపై పరిమితులు, ఆలస్యాలు విధించి, అంతర్జాతీయ సరఫరా గొలుసును ప్రభావితం చేసింది. దీని ప్రభావం అమెరికా, యూరప్, జపాన్, భారత్ వంటి దేశాలలో పరిశ్రమలు, ప్రాజెక్టులు నిలిచిపోవడం, ధరలు పెరగడం వంటి సమస్యలను తేవడం ప్రారంభించింది.

చైనా రేర్ ఎర్త్ మాగ్నెట్స్ పై చూపుతున్న వ్యూహం కేవలం ఆర్థిక పరిమితులకే కాకుండా, రాజకీయ వ్యూహం కూడా కలిపి ఉంది. అత్యధిక ఉత్పత్తి సామర్థ్యంతో చైనా ధరలను నియంత్రించగలదు. సరఫరా తగ్గించినప్పుడు అంతర్జాతీయ మార్కెట్‌లో మిగతా దేశాలు పెద్ద ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటాయి. అలాగే, రేర్ ఎర్త్ మాగ్నెట్స్ వంటి కీలక వనరులను ఉపయోగించి చైనా ఇతర దేశాలపై ఒత్తిడి సృష్టిస్తుంది. ప్రపంచంలో కొన్ని ఇతర దేశాలు కూడా రేర్ ఎర్త్ మాగ్నెట్స్ ఉత్పత్తిలో ఉన్నప్పటికీ, వాటి ఉత్పత్తి పరిమాణం చైనాకు సమానం కాదు. ఇంకా, ప్రాసెసింగ్ సదుపాయాలు కూడా తక్కువగా ఉన్నాయి. అందువల్ల, గ్లోబల్ మార్కెట్‌లో చైనా ప్రతిష్ఠిత స్థానం కొనసాగుతోంది. భారతదేశానికి ఈ పరిస్థితి ఒక సవాలు మరియు ఒక అవకాశంగా ఉంది. సరఫరా సమస్యల కారణంగా విద్యుత్ వాహనాలు, గ్రీన్ ఎనర్జీ, రక్షణ రంగం నేరుగా ప్రభావితమవుతాయి. అదే సమయంలో, దేశీయ ఉత్పత్తిని పెంచితే, భారత్ గ్లోబల్ రేర్ ఎర్త్ మాగ్నెట్స్ సరఫరాలో ప్రధాన దేశంగా ఎదగగలదు. చైనా వ్యూహాన్ని పరిశీలిస్తే, భారత్ తక్షణమే ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, ప్రాసెసింగ్ సదుపాయాలను నిర్మించి, ప్రైవేట్ రంగం మరియు విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించాల్సి ఉంది.

భారీ యంత్రాలను దిగుమతి చేసుకోవడం, నైపుణ్య శ్రామికులను శిక్షణ ఇవ్వడం, పరిశ్రమలకు సులభమైన వ్యాపార వాతావరణాన్ని కల్పించడం బీ ఇవన్నీ భారత్ రేర్ ఎర్త్ మాగ్నెట్స్ రంగంలో చైనా ఆధిపత్యానికి ప్రత్యామ్నాయం సృష్టించడానికి కీలకం. దీని ద్వారా భారత్ గ్లోబల్ మార్కెట్‌లో విశ్వసనీయ సరఫరాదారుగా నిలబడగలదు.

రేర్ ఎర్త్ మాగ్నెట్స్ పై చైనా ఆధిపత్యం మరియు ఎగుమతుల పరిమితులు భారత పరిశ్రమలకు నేరుగా ప్రభావం చూపుతున్నాయి. విద్యుత్ వాహనాలు, పునరుత్పాదక శక్తి ప్రాజెక్టులు, రక్షణ రంగంలోని ఆధునిక పరికరాలు బీఇవన్నీ ఈ మాగ్నెట్స్ లేకుండా ముందుకు వెళ్లలేవు. సరఫరా ఆగిపోతే, పరిశ్రమలు నిలిచిపోతాయి, ప్రాజెక్టుల ఖర్చులు పెరుగుతాయి, మరియు గ్లోబల్ మార్కెట్‌లో భారత కంపెనీల పోటీ సామర్థ్యం తగ్గుతుంది. ఈ పరిస్థితుల్లో రేర్ ఎర్త్ మాగ్నెట్స్ లో దేశీయ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం ఆవశ్యకం. భారత ప్రభుత్వం ఐదు వేల కోట్ల రూపాయలతో ప్రారంభించిన ప్రణాళిక ఒక కీలక అడుగు. కానీ పరిశ్రమ నిపుణుల అభిప్రాయం ప్రకారం, లక్షల కోట్ల స్థాయిలో పెట్టుబడులు, పెద్ద యంత్రాలు, ఆధునిక సాంకేతికత, నైపుణ్య శ్రామికులు తప్పనిసరి. ఈ విభాగంలో ప్రైవేట్ రంగం, విదేశీ పెట్టుబడులు వస్తే మాత్రమే పూర్తి స్వావలంబన సాధ్యమవుతుంది.

భారత పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యల్లో, అనుమతుల ప్రక్రియ కష్టతరం, పెట్టుబడులకు భద్రతలేమీ లేని పరిస్థితి, దిగుమతి కోసం "క్యాష్ అండ్ క్యారీ" విధానం ఇవన్నీ ప్రధానమైనవి. ప్రభుత్వం సులభమైన వ్యాపార వాతావరణాన్ని, పెట్టుబడులకు ప్రోత్సాహాన్ని కల్పిస్తే, ఈ రంగంలో పెట్టుబడిదారులు వెనక్కు తగ్గకుండా, తక్షణమే వ్యాపారం ప్రారంభించగలుగుతారు. రేర్ ఎర్త్ మాగ్నెట్స్ లో స్వావలంబన



సాధించడం భారత్‌కు ఆర్థికంగా, సాంకేతికంగా, భౌతిక రక్షణ రంగంలో ఎంతో ఉపయోగపడుతుంది. దేశీయ ఉత్పత్తి పెరిగితే, విదేశీ సరఫరాపై ఆధారపడి ఉండే పరిస్థితి తగ్గుతుంది. అదే సమయంలో, భారత్ అంతర్జాతీయ మార్కెట్‌లో విశ్వసనీయ సరఫరాదారుగా స్థిరపడగలదు. భారత పరిశ్రమలు నూతన సాంకేతికత, అంతర్జాతీయ భాగస్వామ్యం, పెట్టుబడులను సమీకరించి, రేర్ ఎర్త్ మాగ్నెట్స్ ఉత్పత్తిలో చైనా ఆధిపత్యానికి ప్రత్యామ్నాయం రూపొందిస్తే, ఈ రంగంలో దీర్ఘకాలిక స్థిరత్వాన్ని మరియు శక్తివంతమైన ప్రగతిని సాధించవచ్చు.

ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, భారత ప్రభుత్వం ఐదు వేల కోట్ల రూపాయలు కేటాయించి దేశంలోనే రేర్ ఎర్త్ మినరల్స్ తీయడం, ప్రాసెస్ చేయడం ప్రారంభించాలనే నిర్ణయం తీసుకుంది. ఇది ముఖ్యమైన తొలి అడుగు. కానీ నిపుణుల అభిప్రాయాల ప్రకారం పూర్తి స్వావలంబన కోసం లక్షల కోట్ల పెట్టుబడులు అవసరం. భారీ యంత్రాలను జర్మనీ, రష్యా, చైనా వంటి దేశాల నుండి దిగుమతి చేసుకోవాలి. వీటిని ముందుగానే డబ్బు చెల్లించి కొనాలి కాబట్టి ఇది ఆర్థికపరంగా పెద్ద సవాలు. ఇంకా, మైనింగ్ రంగంలో అనుమతులు క్లిష్టమైన కారణంగా ప్రైవేట్ పెట్టుబడిదారులు వెనక్కి తగ్గే అవకాశం ఉంది.

రేర్ ఎర్త్ మాగ్నెట్స్ రంగంలో భారత స్వావలంబన సాధించడానికి పెద్ద మొత్తంలో పెట్టుబడులు అత్యవసరం. దేశీయ మరియు విదేశీ ప్రైవేట్ రంగ పెట్టుబడులు రాబట్టడం ప్రధాన లక్ష్యం కావాలి. ఈ పెట్టుబడులు ఒకవేళ సక్రమంగా సమీకరించబడితే, ఉత్పత్తి సామర్థ్యం, ప్రాసెసింగ్ సదుపాయాలు, పరిశ్రమల నూతన అభివృద్ధి అన్నీ వేగంగా ముందుకు సాగుతాయి.

రేర్ ఎర్త్ మాగ్నెట్స్ తయారీకి అత్యాధునిక, భారీ యంత్రాలు అవసరం. వీటిని జర్మనీ, రష్యా, చైనా వంటి దేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. ఈ యంత్రాల ఖర్చు పెద్దదే కాక, "క్యాష్ అండ్ క్యారీ" విధానం వల్ల ముందుగానే మొత్తం చెల్లించాలి. అందువల్ల పెట్టుబడిదారులు ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. కానీ ప్రభుత్వం సులభమైన విధానాలు, తక్షణ అనుమతులు, సాంకేతిక సహాయాన్ని కల్పిస్తే, పెట్టుబడిదారులు వెనక్కి తగ్గకుండా, తక్షణమే వ్యాపారంలోకి రాలే అవకాశం ఉంటుంది.

మౌలిక సదుపాయాల అభివృద్ధి కూడా కీలకం. దేశీయంగా రేర్ ఎర్త్ మాగ్నెట్స్ శుద్ధి, ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు, నిల్వ కేంద్రాలు, సరఫరా గొలుసు అన్నీ సమర్థవంతంగా ఉండాలి. లేకపోతే, పెట్టుబడులు వచ్చినా, సరఫరా సమస్యలు కొనసాగుతాయి. అలాగే, పరిశ్రమలు నూతన సాంకేతికతను స్వీకరించాలి, పరిశీలన మరియు నాణ్యత ప్రమాణాలు అమలు చేయాలి.

రేర్ ఎర్త్ మాగ్నెట్స్ రంగంలో వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడం కూడా అత్యంత అవసరం. ప్రభుత్వం పెట్టుబడిదారులను ఆకర్షించడానికి పారదర్శక విధానాలు, సులభమైన వ్యాపార వాతావరణం, ఇన్నోవేషన్ ప్రోత్సాహం అందించాలి. అంతర్జాతీయ భాగస్వామ్యాలు, శిక్షణా కార్యక్రమాలు, సాంకేతిక సహకారం %-% ఇవన్నీ దీర్ఘకాలికంగా రంగాన్ని స్థిరపరచడంలో కీలకం. రేర్ ఎర్త్ మాగ్నెట్స్ రంగంలో భారత్ స్థిరమైన స్వావలంబన సాధించాలంటే, ప్రభుత్వం తక్షణమే కొన్ని కీలక చర్యలు తీసుకోవాలి. మొదటగా, పెట్టుబడిదారులకు సులభమైన వ్యాపార వాతావరణాన్ని కల్పించడం అత్యంత అవసరం. అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి, స్పష్టమైన విధానాలు అమలు చేస్తే, ప్రైవేట్ రంగం మరియు విదేశీ కంపెనీలు రంగంలోకి వచ్చి పెట్టుబడి పెడతాయి.

రేర్ ఎర్త్ మాగ్నెట్స్ తయారీకి అవసరమైన భారీ యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడం, సరఫరా గొలుసును సమర్థవంతంగా నిర్వహించడం ప్రభుత్వం తీసుకోవలసిన మరొక ముఖ్యమైన చర్య. ఈ విధంగా, దేశీయ పరిశ్రమలు నూతన సాంకేతికతను ఉపయోగించి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచవచ్చు. ప్రభుత్వం సాంకేతిక పరిశోధన, అభివృద్ధి రంగంలో పెట్టుబడులు పెంచడం కూడా అవసరం. రేర్ ఎర్త్ మాగ్నెట్స్ పరిశ్రమలో ఇన్నోవేషన్ మరియు నూతన పరిష్కారాలను ప్రోత్సహించడమే దీర్ఘకాలిక స్వావలంబనకు దారి చూపుతుంది. నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు, పరిశ్రమకు కావలసిన ప్రత్యేక నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, యువతను పరిశ్రమలోకి ఆకర్షించడం కూడా కీలకం.

రేర్ ఎర్త్ మాగ్నెట్స్ ఉత్పత్తిలో సమగ్ర వ్యూహం అమలు చేయడం ద్వారా, ప్రభుత్వం పరిశ్రమలకు భద్రత, పెట్టుబడుల నమ్మకాన్ని కల్పించి, దేశీయ ఉత్పత్తిని వేగంగా పెంచగలదు. దీని ద్వారా భారత్, చైనా ఆధిపత్యానికి ప్రత్యామ్నాయం అయ్యే అవకాశం ఉంటుంది. అంతేకాక, ప్రభుత్వం అంతర్జాతీయ భాగస్వామ్యాలను, సాంకేతిక సహకారాలను పెంపొందించడం ద్వారా పరిశ్రమలో నూతన సాంకేతికత ప్రవేశపెట్టవచ్చు. రేర్ ఎర్త్ మాగ్నెట్స్ రంగంలో దీర్ఘకాలిక వ్యూహాత్మక ప్రణాళిక అమలు చేస్తే, దేశీయ పరిశ్రమలు స్థిరత్వం, సాంకేతిక స్వావలంబన మరియు ఆర్థిక లాభాలను సాధించగలవు. భారత పరిశ్రమలు ఈ విధంగా సమగ్ర వ్యూహాలను అమలు చేస్తే, రేర్ ఎర్త్ మాగ్నెట్స్ ఉత్పత్తిలో చైనా ఆధిపత్యానికి ప్రత్యామ్నాయం ఏర్పడుతుంది. ఇదే భవిష్యత్తులో గ్లోబల్ సరఫరాదారుగా భారత స్థానాన్ని సుస్థిరంగా నిలుపుతుంది.

అందువల్ల, ప్రభుత్వం సులభమైన వ్యాపార వాతావరణాన్ని కల్పించి, ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించాలి, సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలి, అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని పెంచాలి. అలా చేస్తే భారత్ రేర్ ఎర్త్ మాగ్నెట్స్ ఉత్పత్తిలో చైనా ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ, ప్రపంచంలో ఒక ప్రధాన శక్తిగా ఎదగగలదు. రేర్ ఎర్త్ మాగ్నెట్స్ రంగంలో భవిష్యత్తు అవకాశాలు పెద్దవిగా ఉన్నాయి. విద్యుత్ వాహనాల తయారీ, పునరుత్పాదక శక్తి, రక్షణ పరిశ్రమ, వైద్యపరికరాలు %-% ఇవన్నీ త్వరగా అభివృద్ధి చెందుతున్న రంగాలు. ప్రపంచవ్యాప్తంగా రేర్ ఎర్త్ మాగ్నెట్స్ కోసం డిమాండ్ రోజురోజుకి పెరుగుతోంది. ఇది భారత పరిశ్రమలకు పెద్ద అవకాశం. దేశీయంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచితే, భారత్ గ్లోబల్ సరఫరాదారుగా నిలబడగలదు, విదేశీ ఆధారాన్ని తగ్గించవచ్చు.

సాధ్యమైన పరిష్కారాల్లో ముఖ్యంగా పెట్టుబడులను సమర్థవంతంగా సమీకరించడం, ఆధునిక మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం, సాంకేతిక నూతనతను ప్రోత్సహించడం ఉన్నాయి. ప్రైవేట్ రంగం, విదేశీ కంపెనీలతో భాగస్వామ్యం పెంచితే, పెద్ద పెట్టుబడులు రావడానికి సహాయపడుతుంది. అలాగే, ఉద్యోగులకు శిక్షణ, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తే, పరిశ్రమలో నాణ్యత మరియు ఉత్పాదకత పెరుగుతుంది.

భారత ప్రభుత్వం సులభమైన అనుమతులు, తక్షణ మినహాయింపులు, పారదర్శక విధానాలు ఏర్పాటు చేస్తే, పెట్టుబడిదారులు వెనక్కి తగ్గకుండా, రంగంలో పెట్టుబడి పెరుగుతుంది. అంతర్జాతీయ భాగస్వామ్యాలు మరియు సాంకేతిక సహకారం భారత పరిశ్రమకు నూతన పరిష్కారాలను అందించగలవు. రేర్ ఎర్త్ మాగ్నెట్స్ రంగంలో సమగ్ర వ్యూహం అమలు చేయడం ద్వారా, భారత్ చైనా ఆధిపత్యానికి ప్రత్యామ్నాయం ఏర్పరచి, పరిశ్రమలకు స్థిరత్వం, సాంకేతిక స్వావలంబన మరియు ఆర్థిక లాభాలను అందించగలదు.

ఏదేమైనప్పటికీ ఇప్పుడు ప్రభుత్వం రచిస్తున్న వ్యూహాలు మాత్రమే ఈ రేర్ ఎర్త్ మాగ్నెట్స్ సమస్యకు పరిష్కారం కావు. భారీ పెట్టుబడులు లక్షల కోట్లు కావాలి. దానికి వ్యూహం మార్చి ప్రభుత్వం ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించి, పెట్టుబడుదారులను ఆకర్షించేలా ,వారికి వ్యాపారం సులభతరం ,లాభావంతంగా మారేలా విధానాలను రూపొందిస్తేనే ఈ రంగంలో భారత్ చైనా మీద ఆధారపడకుండా స్వయంగా ఎదగగలదు. ఈ పరిమిత నిధులతో అయితే ఈ సమస్యకు పరిష్కారం రాదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ దిశలో ఆలోచించి యుద్ధ ప్రాతిపదికన సత్వరంగా పెట్టుబడులపై దృష్టి సారించాలి.

# ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం: నవశకం, సంక్షేమం మరియు అభివృద్ధి మార్గం

అప్పన్న గొనప
9440733620

■ సంక్షేమం నుండి అభివృద్ధికి - ఆంధ్రప్రదేశ్‌కి కొత్త దిశ ■ ఆర్థిక పునరుద్ధరణకి చంద్రబాబు నాయుడు వ్యూహాత్మక మార్గం ■ 'సూపర్ సిక్స్' పథకాలు - ప్రజల జీవన ప్రమాణాలను మార్చిన మార్గదర్శకాలు ■ అభివృద్ధి ప్రాజెక్టులకు నూతన ఊపిరి ■ గత ప్రభుత్వాల లోపాలను సవరిస్తూ ముందుకు సాగుతున్న పాలన

ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, మరియు భారతీయ జనతా పార్టీల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరానికి పైగా పూర్తయింది. ఈ సుదీర్ఘ పాలనా కాలంలో, రాష్ట్ర ప్రజలు ఆశించిన మార్పును, అభివృద్ధిని ప్రభుత్వం అందిస్తోందని చెప్పవచ్చు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పాలన పగ్గాలు చేపట్టిన తొలి రోజు నుంచే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు, నిలిచిపోయిన అభివృద్ధి పనులను పునరుద్ధరించేందుకు నిరంతరంగా కృషి చేస్తున్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేయడం ద్వారా ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని చూరగొంది. ఈ హామీలలో కొన్ని ముఖ్యమైనవి: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ('స్త్రీ శక్తి' పథకం), ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్ల పెంపు ('ఎన్టీఆర్ భరోసా'), తల్లికి వందనం వంటి పథకాలు ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనాలను అందిస్తున్నాయి. ఈ పథకాలు కేవలం సంక్షేమానికి మాత్రమే పరిమితం కాకుండా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఒక కొత్త ఉత్సాహాన్ని ఇస్తున్నాయి.

ఈ పథకాల అమలుతో రాష్ట్రంలోని సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి. ముఖ్యంగా గ్యాస్ సిలిండర్ల ఉచిత సరఫరా పథకం, మధ్యతరగతి మరియు పేద కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. దీనితో పాటు, రాష్ట్రంలో నిలిచిపోయిన పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నిర్మాణం పనులను తిరిగి ప్రారంభించడం ద్వారా ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేసింది. ఇది పెట్టుబడులను ఆకర్షించడానికీ, కొత్త పరిశ్రమలను స్థాపించడానికీ, ఉపాధి అవకాశాలను పెంచడానికీ మార్గాన్ని సుగమం చేస్తుంది. ప్రభుత్వం యొక్క దూరదృష్టితో కూడిన ఈ చర్యలు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయి.

గత ఐదేళ్ల పాలనతో పోల్చితే, ప్రస్తుత ప్రభుత్వం పాలనలో అనేక మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గతంలో రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అనేక సవాళ్లను ఎదుర్కొంది. అప్పులు పెరగడం, అభివృద్ధి పనులు నిలిచిపోవడం, అవినీతి ఆరోపణలు, పెట్టుబడుల రాక తగ్గడం వంటి సమస్యలు రాష్ట్రాన్ని కుంగదీశాయి. గత ప్రభుత్వ హయాంలో రోడ్ల దుస్థితి, భవనాల కూల్చివేతలు, ప్రభుత్వ సంస్థల అప్పులు వంటి సమస్యలు ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఈ సమస్యలను పరిష్కరించడానికి, పాలనలో పారదర్శకతను పెంచడానికి, మరియు అవినీతిని అరికట్టడానికి చర్యలు తీసుకుంటోంది.

ఇది పాలనపై ప్రజలకు నమ్మకాన్ని పెంచింది. ముఖ్యంగా, అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రజల్లో గొప్ప నమ్మకాన్ని నింపింది. దీనితో పాటు, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం ద్వారా రాష్ట్రానికి శాశ్వత నీటిపారుదల



వనరును కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రెండు ప్రాజెక్టులు రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకం. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను పునరుద్ధరించడం ద్వారా, ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేసింది. ఈ చర్యలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చడమే కాకుండా, యువతలో కొత్త ఆశలను పెంచుతాయి. గత పాలనలో రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక సవాళ్లను, నిధుల లేమిని, అప్పుల భారాన్ని అధిగమించడం ప్రస్తుత ప్రభుత్వానికి ఒక పెద్ద సవాలు. అయినప్పటికీ, ఆర్థిక క్రమశిక్షణతో, మరియు వ్యూహాత్మక ప్రణాళికతో ముందుకు సాగడం ద్వారా ప్రభుత్వం ఈ సవాళ్లను ఎదుర్కొంటోంది.

ప్రస్తుత పాలనలో, ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూనే, అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టింది. ఇది ఒక సమతుల్య పాలనగా చెప్పవచ్చు. ఒకవైపు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూనే, మరోవైపు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, కొత్త పరిశ్రమలను ఆకర్షించడం, మరియు రాష్ట్ర ఆర్థిక వృద్ధిని పెంచడం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ప్రపంచ ఆర్థిక వేదిక, పెట్టుబడుల సదస్సు వంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది. ఇది రాష్ట్రంలో ఉపాధి అవకాశాలను పెంచడమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ ను దేశంలో ఒక ముఖ్యమైన ఆర్థిక కేంద్రంగా మారుస్తుంది.

అంతేకాకుండా, ప్రభుత్వం విద్యా మరియు ఆరోగ్య రంగాలపై కూడా దృష్టి పెట్టింది. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు మరియు ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, మరియు మెరుగైన విద్య, వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ఈ చర్యలు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధికి తోడ్పడతాయి, మరియు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయి.

అయితే, ఈ సుదీర్ఘ పాలనా కాలంలో కూటమి ప్రభుత్వం కొన్ని సవాళ్లను కూడా ఎదుర్కొంటోంది.

గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన భారీ అప్పులు, ఆర్థిక లోపాలు మరియు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకులుగా ఉన్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడం, ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడం మరియు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చడం కోసం ప్రభుత్వం కృషి చేయాలి. అంతేకాకుండా, ప్రజల అంచనాలు అధికంగా ఉన్నాయి. రాష్ట్ర పునర్నిర్మాణానికి ఇది ఒక సువర్ణావకాశం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, మరియు బీజేపీ నాయకత్వం మధ్య సహకారం మరియు సమన్వయం రాష్ట్ర భవిష్యత్తుకు చాలా అవసరం. ఈ కూటమి ప్రభుత్వం దాని లక్ష్యాలను చేరుకోవడానికి నిరంతరం కృషి చేయాల్సి ఉంది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, భవిష్యత్తులో కూడా ఇదే పారదర్శకత మరియు అభివృద్ధి పథంలో పాలన కొనసాగిస్తే, ఆంధ్రప్రదేశ్ దేశంలో ఒక అగ్రగామి రాష్ట్రంగా నిలవగలదు. ఈ పాలన కేవలం ప్రారంభం మాత్రమే, ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది. ప్రభుత్వం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రజల ఆశయాలను నెరవేరుస్తుందని ఆశిద్దాం. ఇది ఒక బలమైన, అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ ను నిర్మించడానికి ఒక గొప్ప అవకాశం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# మైండ్‌స్పేస్ ఆర్.ఇ.ఐ.టి. నుండి ₹1,200 కోట్లు


మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్స్ ఆర్.ఇ.ఐ.టి. తాజాగా ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్‌సి) ద్వారా రూ. 550 కోట్ల సస్టైనబిలిటీ లింక్డ్ బాండ్లు (ఎస్ఎల్బిఎస్) జారీ చేయగా, మొత్తం ఎస్ఎల్బి విలువ రూ. 1,200 కోట్లకు చేరింది. ఇది సెబీ తీసుకువచ్చిన కొత్త ఇ.ఎస్.జి నిబంధనల కింద భారతదేశంలో ఒక ఆర్.ఇ.ఐ.టి. సంస్థ చేసిన మొదటి బాండ్ల జారీగా నిలిచింది. ఈ బాండ్లు గ్రీన్‌హౌస్ వాయువుల తగ్గింపు, గ్రీన్ సర్టిఫైడ్ ప్రదేశాల పెరుగుదల, ఎనర్జీ తగ్గింపు వంటి లక్ష్యాలతో అనుసంధానించబడ్డాయి. ఈ వ్యూహం ద్వారా మైండ్‌స్పేస్ ఆర్.ఇ.ఐ.టి. తన అభివృద్ధి వ్యూహంలో ఇ.ఎస్.జి విలువలను సన్నివేశం చేస్తోంది. ఐఎఫ్‌సితో భాగస్వామ్యం గ్లోబల్ మద్దతును కలిగి ఉండటమే కాక, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లను ఆకర్షించేందుకు మార్గం వేస్తోంది. ఈ జారీకి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్ 2024లో ప్రారంభించబడినట్లు మైండ్‌స్పేస్ ఆర్.ఇ.ఐ.టి. పేర్కొంది. ఇది అంతర్జాతీయ ప్రమాణాలైన ఐసిఎంఎ యొక్క సస్టైనబిలిటీ లింక్డ్ బాండ్ ప్రిన్సిపల్స్ (ఎస్ఎల్‌బిపి) మరియు లోన్ మార్కెట్ అసోసియేషన్ యొక్క ఎస్ఎల్ఎల్పిలకు అనుగుణంగా రూపొందించబడింది. బ్యూరో వెరిటాస్ సంస్థ ఫ్రేమ్‌వర్క్‌కు స్వతంత్రంగా రెండవ పార్టీ అభిప్రాయం (రెండవ పక్ష అభిప్రాయం) ఇచ్చి, కేపీఐలు (ప్రధాన పనితీరు సూచికలు) మరియు లక్ష్యాలు ప్రామాణికంగా, గమనించదగ్గవిగా మరియు పరిశ్రమకు సంబంధించిన ముఖ్యమైన అంశాలుగా ఉన్నాయని ధ్రువీకరించింది. ఈ ఫ్రేమ్‌వర్క్ సెబీ యొక్క



ఇ.ఎస్.జి సర్క్యులర్‌కు పూర్తిగా అనుగుణంగా ఉండటం ద్వారా మైండ్‌స్పేస్ ఆర్.ఇ.ఐ.టి. ప్రగతిశీల, బాధ్యతాయుత రియల్ ఎస్టేట్ అభివృద్ధికి పునాది వేస్తోంది.

## భారత-రష్య సంబంధాలకు కొత్త దిశ చూపు

**వ్యాపార సమతుల్యత, పెట్టుబడులు, కొత్త సహకార మార్గాలపై చర్చలు జరిపారు**



రష్యా పర్యటనలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడమే కాక, వాణిజ్య వివక్షను సరిచేయాలని నిర్ణయించారు. ఇరుదేశాల మధ్య వాణిజ్యం వేగంగా పెరుగుతున్నప్పటికీ వ్యత్యాసం ఎక్కువగా ఉండడం వల్ల, పరస్పర పెట్టుబడులు, సంయుక్త ప్రాజెక్టులు మరియు వ్యాపార పరస్పరతను పెంచే మార్గాలను ప్రతిపాదించారు. అమెరికా ఆంక్షల నేపథ్యంలో భారత ఉత్పత్తులకు ప్రత్యామ్నాయ మార్కెట్లు అవసరం కావడం, రష్యాతో సహకారాన్ని పెంపొందించడం ద్వారా ఆర్థిక స్థిరత్వాన్ని సాధించాలనే ఉద్దేశం కనిపించింది.

## రియల్‌మీ పి4 సిరీస్ లాంచ్ - డ్యూయల్ చిప్, భారీ బ్యాటరీ!

**అద్భుతమైన ఫీచర్లతో రూ.20వేలకు లోపుగా ఫ్లాగ్‌షిప్ అనుభవం అందిస్తోంది**



రియల్‌మీ తాజా పి4 సిరీస్‌లో పి4 మరియు పి4 ప్రో రెండు మోడళ్లను విడుదల చేసింది. డ్యూయల్ చిప్ ఆర్కిటెక్చర్, 144హెర్ట్జ్ హైపర్‌గ్లో అమోలెడ్ డిస్‌ప్లే, 7000ఎంఏహెచ్ టైటాన్ బ్యాటరీ, 80వా ఫాస్ట్ చార్జింగ్, 50ఎంపీ కెమెరాలు వంటి ఫ్లాగ్‌షిప్ స్థాయి ఫీచర్లతో ఈ స్మార్ట్‌ఫోన్లు మిడ్‌రేంజ్ వినియోగదారుల కోసం డిజైన్ చేయబడ్డాయి. పి4 ప్రోలో స్నాప్‌డ్రాగన్ 7 జెన్ 4 మరియు హైపర్ విజన్ ఏఐ చిప్ ఉండగా, పి4 లో డైమెన్సిటీ 7400 చిప్ ఉంది. రెండు ఫోన్లలోనూ 18 ఏఐ ఫీచర్లు, మెరుగైన ఫోటోగ్రఫీ టూల్స్, భారీ వ్యాపర్ చాంబర్ కూలింగ్ సిస్టమ్ ఉన్నాయి. డిజైన్ పరంగా ప్రకృతి నుండి ప్రేరణ పొందిన లివింగ్ నేచర్ మరియు మెటల్ హార్ట్ స్టైల్‌లు అందుబాటులో ఉన్నాయి. ధరలు రూ.14,999 నుండి మొదలవుతుండగా, బ్యాంక్ మరియు ఎక్స్ఛేంజ్ ఆఫర్లతో తగ్గిన ధరలకు అందుబాటులో ఉన్నాయి.

## మెట్‌లైఫ్ హ్యాక్4జాబ్ 2025 ప్రారంభం -టెక్ ఉద్యోగాలకు వీధిదీపం

**సెప్టెంబరు 27న జరగనున్న టెక్నాలజీ నిపుణులకు ఉద్యోగ అవకాశాలను కల్పించనుంది**

MetLife

మెట్‌లైఫ్ హ్యాక్4జాబ్ ఇండియా 2025 హ్యాకథాన్‌ను హైదరాబాద్ (సెప్టెంబర్ 27) మరియు పుణే (నవంబర్ 1)లో నిర్వహించనున్నట్టు ప్రకటించింది. టెక్ ప్రొఫెషనల్స్‌కు నైపుణ్యాలను ప్రదర్శించేందుకు, రియల్ వరల్డ్ సమస్యలకు పరిష్కారాలు అందించేందుకు ఇది ఒక గొప్ప వేదికగా మారనుంది. విజయవంతమైన పాల్గొనేవారికి మెట్‌లైఫ్ టెక్నాలజీ టీమ్‌లో ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉంది. సాఫ్ట్‌వేర్, డేటా, ఎనలిటిక్స్, ఎస్.ఆర్.ఇ. ఇంజినీరింగ్ మరియు క్లౌడ్ మార్పులకు ఇది ఓ ప్రాధాన్యమైన అవకాశంగా నిలవనుంది. రిజిస్ట్రేషన్ సెప్టెంబర్ 21 (హైదరాబాద్) మరియు అక్టోబర్ 21 (పుణే) వరకు అందుబాటులో ఉంటుంది. విజేతలకు టెక్ గ్యాడ్జెట్లు బహుమతులుగా లభించనున్నాయి. ఇది కేవలం పోటీ మాత్రమే కాకుండా, నిజమైన సమస్యలపై పనిచేసే, కెరీర్‌ను ముందుకు నడిపించే అవకాశం.

## కెస్కో - టీసీఎస్ భాగస్వామ్యం: ఏఐతో రిటైల్ రూపాంతరం

**సాఫ్ట్‌వేర్ పరిష్కారాల ద్వారా తన వ్యాపారాన్ని మరింత శక్తివంతం చేయనుంది**

TATA CONSULTANCY SERVICES

ఫిన్లాండ్‌లోని ప్రముఖ రిటైల్ సంస్థ కెస్కో, టీసీఎస్‌తో కలిసి మళ్లీ ఇయర్ బెట్ భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ద్వారా ఎస్ఏపి ఎస్ 4 (ట్రాన్స్‌ఫర్మేషన్, డిజిటల్ ఆఫీషియల్ అభివృద్ధి, అప్లికేషన్ మేనేజ్‌మెంట్ సర్వీసులు, మరియు ఏఐ ఆధారిత ఆటోమేషన్‌ను టీసీఎస్ అందించనుంది. ఇది కెస్కోకు ఉత్తర యూరోప్ మరియు బాల్టిక్ దేశాల్లో తన వ్యాపారాన్ని మెరుగుపరచడంలో, విస్తరించడంలో సహాయపడుతుంది. టీసీఎస్ యొక్క ఇగ్నియో™ఏఐఆప్స్ మరియు రియో™ ప్రేమ్‌వర్క్‌లతో, అప్లికేషన్ల పనితీరు వర్ధవేక్షణ మరియు సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించే అవకాశం లభిస్తుంది. ఈ భాగస్వామ్యం రిటైల్ రంగంలో టెక్నాలజీ ఆధారిత నూతన మార్గాలను తెరవనుంది.

## ఒడూ కమ్యూనిటీ డేస్ 2025 -విజ్ఞానం, వ్యాపారం, వృద్ధికి వేదిక

**ఇండియా 2025 కార్యక్రమంలో 25,000 మందికి పైగా టెక్ ప్రొఫెషనల్స్ పాల్గొన్నారు**



గుజరాత్‌లోని మహాత్మా మందిర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆగస్టు 11 నుండి 14 వరకు జరిగిన ఒడూ కమ్యూనిటీ డేస్ ఇండియా 2025 కార్యక్రమం, టెక్నాలజీ, ఆంత్రప్రెన్యూర్‌షిప్, మరియు కమ్యూనిటీ అభివృద్ధికి గొప్ప వేదికగా నిలిచింది. 24 గంటల ఆఫ్లైన్ హ్యాకథాన్‌లో 1000 మంది ప్రత్యక్షంగా, 8800 మంది వర్చువల్‌గా పాల్గొనడం ద్వారా ఇది ఇండియా మరియు ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ఒడూ సిఇఓ ఫాబియన్ పింకర్ట్ మరియు ఇండియా ఎండీ మంతవ్య గజ్జర్ కీలక ప్రసంగాలు ఇచ్చారు. ఏఐ, స్కేలింగ్, బ్రాండ్ బిల్డింగ్, డిజిటల్ కమ్యూనిటీలు, మరియు స్టార్టప్ లీడర్‌షిప్ వంటి ప్రముఖులు విలువైన పరిచయాలు ఇచ్చారు. ప్రత్యక్ష డెమోలు, వర్క్‌షాపులు, బిజినెస్ చెల్లెంజ్‌లు, నెట్‌వర్కింగ్ ద్వారా పాల్గొనేవారికి ప్రాక్టికల్ అవగాహనతో పాటు, కొత్త అవిష్కరణల పట్ల ప్రేరణ దక్కింది.

## హైదరాబాద్ డిజైన్ రాజధానిగా మారుతుంది - డిజైన్ డెమొక్రసీ 2025

**సెప్టెంబర్ 5-7 హైటెక్స్‌లో నిర్వహించనున్న వేదికగా మారనుంది**



డిజైన్ డెమొక్రసీ 2025 సెప్టెంబర్ 5 నుండి 7 వరకు హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరుగనుంది. ఈ వేడుకలో 120కిపైగా ప్రముఖ బ్రాండ్లు, 80కిపైగా డిజైన్ రంగ ప్రవీణులు పాల్గొంటుండగా, 15,000 మంది సందర్శకులు హాజరయ్యే అవకాశం ఉంది. ఇండియన్ డిజైన్ భవిష్యత్తుపై దృష్టి సారించి, ఫర్నిచర్, లైటింగ్, హోమ్ డెకోర్, కళా ప్రదర్శనలతో కూడిన మూడు ప్రత్యేక పావిలియన్లు %-% ఆటోమేషన్, కాన్సెప్ట్, మ్యూసింగ్ లను పరిచయం చేస్తోంది. క్యూరేటర్ రిట్జ్, ది డార్క్ ప్రాజెక్ట్, పైలెట్ రాజేష్ లాంటి ప్రముఖ డిజైన్ హౌస్‌లు ఇందులో భాగం కావడం విశేషం. ఈ కార్యక్రమం డిజైన్, కళ, సాంస్కృతిక విలువల మధ్య సంబంధాన్ని కుదుర్చే వేదికగా నిలుస్తోంది.

## జాతీయ విస్తరణ ప్రణాళికలతో కెపి గ్రూప్ వృద్ధి

**2030 నాటికి 10 గిగావాట్ల లక్ష్యంతో, పునరుత్పాదక స్థాయిలో వేగంగా విస్తరిస్తోంది**



పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్‌ను ముందుకు నడిపించే లక్ష్యంతో, కెపి గ్రూప్ గ్రీన్ హైడ్రోజన్, ఫోటోనిక్ సోలార్, ఆఫ్‌షోర్ విండ్, బెస్ వంటి కొత్త సాంకేతికతలతో వివిధ రాష్ట్రాల్లో విస్తరిస్తోంది. ఇప్పటికే గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్రల్లో ప్రాజెక్టులు ప్రగతిలో ఉన్నాయి. 2030 నాటికి 10 గిగావాట్ల సామర్థ్యాన్ని చేరే దిశగా ముందుకెళ్తున్న ఈ గ్రూప్, భరూచ్‌లో ఆసియాలో అతిపెద్ద గాల్వనైజింగ్ ప్లాంట్, గ్రీన్ హైడ్రోజన్ పైలట్ ప్రాజెక్ట్, 5మెగావాట్ల బెస్ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోంది. మొదటి త్రైమాసికంలో ఆదాయం, లాభాల్లో భారీ వృద్ధి నమోదవడంతో, కంపెనీ దేశవ్యాప్తంగా తన స్థానాన్ని బలంగా స్థిరపరచుకుంటోంది.

## హైదరాబాద్‌లో ఇక్ రెండవ స్టోర్ ప్రారంభం

**హైదరాబాద్‌లో కొత్త స్టోర్‌తో దక్షిణ భారత విస్తరణను వేగవంతం చేసింది**



స్వీడిష్ హోమ్ ఫర్నిషింగ్ బ్రాండ్ ఇక్ తమ రెండవ స్టోర్‌ను హైదరాబాద్‌లోని శరత్ సిటీ మాల్‌లో ప్రారంభించింది. ఇది బ్రిటన్ కంపెనీ వ్యూహాత్మక విస్తరణలో ముఖ్యమైన దశగా నిలిచింది. 951 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ స్టోర్ ఆకర్షణీయమైన డిజైన్‌తో, వినియోగదారులకు 'పాకెట్స్ ఆఫ్ జాయ్' అనుభూతిని అందిస్తోంది. ప్రత్యేకమైన ట్రయల్ జోన్‌లు, అనుభవ కౌంటర్లు, వ్యక్తిగతీకరణ అవకాశాలు వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. వర్క్ బ్యాగ్‌లు, మామ్ బ్యాగ్‌లు, ఆర్గనైజర్లు, లెదర్ కలెక్షన్లు వంటి విస్తృత శ్రేణి ఉత్పత్తులతో స్టోర్ ప్రత్యేకత చాటుతోంది. ఇది దేశవ్యాప్తంగా 100 బ్రాండ్ స్టోర్లు ఏర్పాటు చేయాలన్న ఇక్ లక్ష్యానికి కీలకమైన ముందడుగుగా ఉంది.

# లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 142 పాయింట్లు, నిఫ్టీ 33 పాయింట్ల లాభంతో ముగిశాయి. ప్రధాన రంగాలకు చెందిన అన్ని సూచీల విలువ పెరిగింది. జీవిత, ఆరోగ్యబీమాపై జీఎస్టీ విధించాలని పరిశీలించడంతో బీమా కంపెనీ షేర్లు తొలగింపు వంటి చర్యలు తాజాగా మార్కెట్‌లో జోష్ నింపాయి. దీనికితోడు భారత ఆర్థికవ్యవస్థ బలంగా, స్థిరంగా ఉందని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా చేసిన ప్రకటన ఇన్వెస్టర్లలో ఆత్మవిశ్వాసం పెంచింది. దీంతో గురువారం సెన్సెక్స్ 82,000.71, నిఫ్టీ 25,083.75 వద్ద ముగిశాయి. సెన్సెక్స్‌లో పీబీ ఎలక్ట్రాన్స్, మ్యాన్‌కైండ్ ఫార్మా, సిప్లా, ఏబీ క్యాపిటల్, టిటాగర్ షేర్లు లాభాలను ఆర్జించాయి. బీఎస్ఈ లిమిటెడ్, ఏంజెల్ వన్, ఎమ్ఎస్ఎక్స్ ఇండియా, డాబర్ ఇండియా, వోడాఫోన్ ఐడియా షేర్లు నష్టాల బాటలో నడిచాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 221 పాయింట్లు కోల్పోయింది. బ్యాంక్ నిఫ్టీ 56 పాయింట్లు ఆర్జించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 87.27గా ఉంది.

# భారతదేశ మార్కెట్‌లో పన్ను చెల్లించని ఖైనీ వందలాది కోట్లలో ఉంది

## అధికారికంగా ఉన్న వాటి నుంచి ఎక్కువ పన్ను వసూలు చేయడం ఎందుకు తెలివైనది

ఈ ఏడాది ప్రారంభంలో కారమెల్ పాపార్క్‌పై అధిక జీఎస్టీ పన్నులను ప్రతిపాదించడం ప్రజల్లో అసంతృప్తిని రేకెత్తించింది. ఇది భారత పన్ను విధానంలో ప్రాధాన్యతను చొప్పించే ప్రశ్నలు లేవనెత్తింది. పెద్ద మార్కెట్లు పన్ను చెల్లించకుండా మినహాయింపులు పొందుతుండగా, రోజూ వినియోగించే చిరుతిండ్లపై అధిక పన్నులు వేయడం అన్యాయంగా కనిపిస్తోంది. ఈ విరోధం ఖైనీ విషయంలో మరింత బలంగా కనిపిస్తుంది. ఇది గ్రామీణ మరియు తక్కువ ఆదాయం గల వర్గాలు ఎక్కువగా వినియోగించే నమిలే పొగాకు ఉత్పత్తి. ఖైనీ ఉత్పత్తి చేయబడే వారు పెద్ద ఎత్తున జీఎస్టీ మరియు పరిహార సెస్‌లను తప్పించుకుంటున్నారు. అధికారికంగా పన్ను చెల్లించే సంస్థలతో పోటీ చేసేలా ఉత్పత్తిదారులు జరుపుతూ నిబంధనల నిర్వాహకు బయటే మిగిలిపోతున్నారు. అధికారికంగా విక్రయించే ఖైనీపై సుమారు 77% పన్ను భారం పడుతుండగా, సిగరెట్లకు ఇది 55% మాత్రమే. పేదలు ఎక్కువగా వినియోగించే ఉత్పత్తికి అధిక పన్ను విధించడం స్పష్టంగా అసమానతను




సూచిస్తుంది. సిగరెట్ కన్నా తక్కువ హానికరమైన ఖైనీపై అధిక పన్ను ఉండటం, దీనిని ప్రజల్ని పన్ను పరిధిలో కాకుండా చేసేలా ఉంటుంది. దీని ద్వారా కారు ఉండే ఏ పద్ధతి లేదా వ్యవస్థాపక లేదు. ఖైనీ చట్టబద్ధంగా ఉత్పత్తి చేస్తూ పన్ను చెల్లించేవారు పన్ను ఎగవేతదారుల పోటీతో వెనుకబడిపోతున్నారు. ప్రస్తుత విధానం కారణంగా ₹45,000 కోట్ల విలువైన ఖైనీ పరిశ్రమ బ్లాక్ మార్కెట్‌లోకి జారిపోయింది. ఇది ప్రభుత్వానికి వేల కోట్ల ఆదాయాన్ని కోల్పోయేలా చేస్తోంది. అధికారులు ఖైనీపై సుమారు 30%-%60% మధ్య సెస్ విధిస్తే, దీనిని ప్రకటనల ద్వారా పన్ను పరిధిలోకి తేలికగా తీసుకురావచ్చు. ఇది ₹6,000 కోట్లకు పైగా ఆదాయాన్ని సాధించగలదు, అలాగే ఉత్పత్తులపై పర్యవేక్షణ కూడా మెరుగుపడుతుంది. ఖైనీపై న్యాయమైన పన్ను విధించడం అనేది దీన్ని ప్రోత్సహించడమే, మరియు పరిశ్రమలో కాదని గుర్తించాలి. ఇది భారతదేశ పన్ను వ్యవస్థను మరింత సమర్థవంతం, సమానంగా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్య. ఇప్పటికే ఇది బంగారం, వస్త్రాలు, రిటైల్ రంగాల్లో విజయవంతంగా అమలు చేసిన విధానం. మరింత విశ్వసనీయమైన పన్ను వ్యవస్థను కోరుకుంటే, ప్రారంభించాల్సిన ప్రదేశం స్పాక్ కాదు. ఇది ఇప్పటికే బేబుల్‌పై ఉన్న దానిపై పన్ను విధించవలసి ఉంటుంది. కానీ, ప్రస్తుతం ఇది పన్ను పరిధిలో కనిపించడం లేదు.

# హీరో గ్లామర్ ఎక్స్125: భవిష్యత్తు బైక్ వచ్చేసింది

## ఫస్ట్-ఇన్-సెగ్మెంట్ టెక్నాలజీతో కొత్త గ్లామర్ ఎక్స్125 ఆవిష్కరణ




ప్రపంచంలోనే అతిపెద్ద మోటార్‌సైకిల్ తయారీ సంస్థ అయిన హీరో మోటోకార్ప్, సరికొత్త గ్లామర్ ఎక్స్125 బైక్‌ను భారత మార్కెట్‌లో ప్రవేశపెట్టింది. 125సిసి విభాగంలో భవిష్యత్ టెక్నాలజీ, మోడ్రన్ డిజైన్, మరియు అద్భుతమైన పనితీరు కలిగిన ఈ బైక్, యువత కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది. రైడ్-బై-వైర్, క్రూస్ కంట్రోల్, మూడు రైడ్ మోడ్‌లు (ఈకో, రోడ్, పవర్), మరియు పానిక్ బ్రేక్ అలర్ట్ వంటి ఫస్ట్-ఇన్-సెగ్మెంట్ ఫీచర్లు ఈ బైక్‌ను ప్రత్యేకంగా నిలబెడతాయి. గ్లామర్ ఎక్స్125 అత్యాధునిక ఫ్రంట్-ఐటిలి ఇంజిన్‌తో శక్తివంతమైన పనితీరు అందించడంతోపాటు, రిఫైన్మెంట్ మరియు మైలేజ్‌లోనూ అగ్రగామిగా నిలుస్తోంది. మల్టీ కలర్ ఎల్‌సిడి డిజిటల్ క్లస్టర్, బ్లూటూత్ కనెక్టివిటీ, టర్న్ బై టర్న్ నావిగేషన్ వంటి ఆధునిక ఫీచర్లు ప్రతి ప్రయాణాన్ని సౌకర్యవంతంగా మారుస్తాయి. అధిక గ్రౌండ్ క్లియరెన్స్, విస్తృత హ్యాండిల్‌బార్, మెరుగైన సీటింగ్ పొజిషన్ మరియు టైప్ సి యూఎస్బీ చార్జింగ్ వంటి ఫీచర్లు దీన్ని రోజువారీ ప్రయాణాలకు సరైన ఎంపికగా మార్చాయి. ₹89,999 (డ్రమ్) మరియు ₹99,999 (డిస్క్) ధరలతో అందుబాటులో ఉన్న ఈ బైక్, స్టైల్, టెక్నాలజీ మరియు పనితీరు పరంగా క్లాస్‌లో బెస్ట్ ఎంపికగా నిలుస్తోంది.

# టాటా మోటార్స్ దక్షిణాఫ్రికాలో మళ్లీ ప్రవేశం

## నూతన కార్లు, సుస్థిర భాగస్వామ్యంతో టాటా మళ్లీ అడుగుపెట్టింది




భారతదేశపు ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్, దక్షిణాఫ్రికాలో తన ప్రయాణికుల వాహన విభాగంతో మళ్లీ ప్రవేశించింది. మోటస్ హోల్డింగ్స్‌తో భాగస్వామ్యంలో టాటా హారియర్, కర్వ్, పంచ్, టియాగో మోడళ్లను ప్రవేశపెట్టింది. అత్యధునిక డిజైన్, భద్రతా ప్రమాణాలు, మరియు దక్షిణాఫ్రికా రహదారులకు అనుగుణంగా రూపొందించిన ఈ కార్లు, వినియోగదారుల అవసరాలను తీర్చేందుకు సిద్ధంగా ఉన్నాయి. టాటా భారతదేశంలో 2020లో 1.7 లక్షల యూనిట్ల నుంచి 2025 నాటికి 5.6 లక్షలకు వృద్ధి చెందుతూ 350% పెరుగుదల సాధించింది. విభిన్న అవసరాలకోసం రూపొందించిన టాటా వాహనాల్లో హారియర్ అధునాతన టెక్నాలజీని కూడిన పెద్ద ఎస్‌యూవీ కాగా, కర్వ్ స్పోర్టీ డిజైన్‌తో కూడిన కూపే-స్టైల్ ఎస్‌యూవీ. పంచ్ శక్తివంతమైన నగర ప్రయాణాలకు అనువైన కంపాక్ట్ ఎస్‌యూవీగా నిలవగా, టియాగో స్టైలిష్ హ్యాచ్‌బ్యాక్ మోడల్‌గా కొత్త వాహన యజమానులకు సరైన ఎంపిక. భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ అన్ని మోడళ్లలో ఎయిర్‌బ్యాగ్స్, ఏబీఎస్, ఈఎస్పీ వంటి ఫీచర్లు అందించబడ్డాయి. 40 డీలర్‌షిప్‌లతో ప్రారంభించి, 2026 నాటికి 60కు విస్తరించనుంది లక్ష్యంతో టాటా దక్షిణాఫ్రికాలో దీర్ఘకాలిక దృష్టితో వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్తోంది.

# మహీంద్రా టాలెంట్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం


## పాలిటెక్నిక్ చదవదలిచిన వెనుకబడిన విద్యార్థులకు మద్దతు

K.C.MAHINDRA EDUCATION TRUST

కె. సి. మహీంద్రా ఎడ్యుకేషన్ ట్రస్ట్ 2025 సంవత్సరానికిగాను మహీంద్రా ఆల్ ఇండియా టాలెంట్ స్కాలర్‌షిప్‌ల దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఉద్యోగావకాశాలపై దృష్టి సారించిన డిప్లొమా కోర్సులు చదవదలచిన, అల్పాదాయ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఇది వరంగా నిలుస్తోంది. మూడు సంవత్సరాల పాటు ప్రతిఏటా రూ. 10,000 చొప్పున 550 మంది విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్ అందించనున్నారు. 60% పైగా మార్కులతో పదో లేదా పన్నెండో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. తొలిసారిగా డిప్లొమా మొదలుపెట్టే విద్యార్థులకే ఈ అవకాశం. బాలికలు, వికలాంగులు, సాయుధ దళాల సిబ్బంది పిల్లలు వంటి వారికి ప్రాధాన్యత ఇస్తారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విద్యార్థులకు చివరి తేదీ ఆగస్టు 27, 2025. ఈ స్కాలర్‌షిప్ కు అర్హత సాధించడానికి, అభ్యర్థి 10వ / 12వ తరగతి లేదా తత్సమాన ఎస్ఎస్‌సి / హెచ్ఎస్‌సి పరీక్షలలో 60% కంటే ఎక్కువ మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. అభ్యర్థి డిప్లొమా కోర్సు కోసం ప్రభుత్వ లేదా ఏదైనా ఇతర గుర్తింపు పొందిన పాలిటెక్నిక్ ఇన్స్టిట్యూట్‌లో ప్రవేశం పొంది ఉండాలి. ఈ స్కాలర్‌షిప్ తమ కోర్సు యొక్క మొదటి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులకు మాత్రమే ఇవ్వబడుతుంది.

# క్వాలిజీల్: భారత్‌లో అతిపెద్ద ఏఐ-క్యూఈ బృందం

## 600కి పైగా ఇంజినీర్లకు ఎయిఐ ఆధారిత అప్‌స్కిల్లింగ్ సర్టిఫికేషన్




కె. సి. మహీంద్రా ఎడ్యుకేషన్ ట్రస్ట్ 2025 సంవత్సరానికిగాను మహీంద్రా ఆల్ ఇండియా టాలెంట్ స్కాలర్‌షిప్‌ల దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఉద్యోగావకాశాలపై దృష్టి సారించిన డిప్లొమా కోర్సులు చదవదలచిన, అల్పాదాయ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఇది వరంగా నిలుస్తోంది. మూడు సంవత్సరాల పాటు ప్రతిఏటా రూ. 10,000 చొప్పున 550 మంది విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్ అందించనున్నారు. 60% పైగా మార్కులతో పదో లేదా పన్నెండో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. తొలిసారిగా డిప్లొమా మొదలుపెట్టే విద్యార్థులకే ఈ అవకాశం. బాలికలు, వికలాంగులు, సాయుధ దళాల సిబ్బంది పిల్లలు వంటి వారికి ప్రాధాన్యత ఇస్తారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విద్యార్థులకు చివరి తేదీ ఆగస్టు 27, 2025. ఈ స్కాలర్‌షిప్ కు అర్హత సాధించడానికి, అభ్యర్థి 10వ / 12వ తరగతి లేదా తత్సమాన ఎస్ఎస్‌సి / హెచ్ఎస్‌సి పరీక్షలలో 60% కంటే ఎక్కువ మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. అభ్యర్థి డిప్లొమా కోర్సు కోసం ప్రభుత్వ లేదా ఏదైనా ఇతర గుర్తింపు పొందిన పాలిటెక్నిక్ ఇన్స్టిట్యూట్‌లో ప్రవేశం పొంది ఉండాలి. ఈ స్కాలర్‌షిప్ తమ కోర్సు యొక్క మొదటి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులకు మాత్రమే ఇవ్వబడుతుంది.


# సామ్‌సంగ్ టీవీ ప్లస్‌కి ఈటీవీ కలయిక

## ఈటీవీ ఛానళ్లతో ప్రాంతీయ ఫాస్ట్ కంటెంట్ విస్తరణ

సామ్‌సంగ్ టీవీ ప్లస్ తన ఉచిత ఫాస్ట్ స్ట్రీమింగ్ సేవలో ఈటీవీ నెట్‌వర్క్‌కు చెందిన నాలుగు కొత్త ఛానళ్లను (ఈటీవీ న్యూస్, జోష్, మ్యూజిక్, కామెడీ) చేర్చింది. ఈ భాగస్వామ్యం ద్వారా ప్రాంతీయ భాషలకు మరింత నాణ్యమైన ప్రాంతీయ వినోదాన్ని అందించడమే లక్ష్యంగా ఉంది. డిజిటల్ వినియోగంలో వేగవంతమైన వృద్ధిని దృష్టిలో ఉంచుకుని, ఈటీవీ తన కంటెంట్‌ను స్మార్ట్ టీవీలలో విస్తృతంగా సాంకేతికత ద్వారా విస్తరణ సాధించేందుకు సిద్ధమవుతోంది. సామ్‌సంగ్ మరియు ఈటీవీ కలిసి భారతదేశంలో డిజిటల్ వినోద వినియోగాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లేందుకు ఈ భాగస్వామ్యం కీలకంగా నిలుస్తుంది. ఈనాడు టెలివిజన్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ కె. బాపినీడు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఈటీవీ నెట్‌వర్క్‌లో, మేం అన్ని వయసుల ప్రేక్షకులకు మమేకమయ్యే విభిన్నమైన, అధిక నాణ్యత వినోదాన్ని అందించడం పట్ల మక్కువ కలిగి ఉన్నాం. కనెక్టెడ్ టీవీల వేగవంతమైన వృద్ధితో, నాలుగు ఫాస్ట్ ఛానెల్‌లను (ఈటీవీ న్యూస్, ఈటీవీ జోష్, ఈటీవీ మ్యూజిక్ %-% ఈటీవీ కామెడీ) ప్రారంభించడం ద్వారా సామ్‌సంగ్ టీవీ ప్లస్‌లో మా ఉనికిని విస్తరించడానికి మేం సంతోషిస్తున్నాం. ఇది మా డిజిటల్ ప్రయాణంలో ఒక ముఖ్యమైన అడుగు. ప్రేక్షకులు మా అనుబంధ ధరల్ని మరింత బలోపేతం చేయడానికి మాకు వీలు కల్పిస్తుంది.




# ఎస్‌బీఐ లైఫ్ స్మార్ట్ షీల్డ్ ప్లస్ ప్రారంభం

**ఈ యోజన వినియోగదారుల భవిష్యత్ బీమా అవసరాలకు అనుగుణం**

25 YEARS Protecting Lives, Securing Future | SBI Life Apne liye. Apno ke liye.

ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ, ఆధునిక అవసరాలకు అనుగుణంగా రూపొందించిన భద్రతా పథకంగా స్మార్ట్ షీల్డ్ ప్లస్ ను విడుదల చేసింది. ఇది మూడు ఎంపికలతో %-% స్థిర కవరేజ్, పెరుగుతున్న కవరేజ్, ఫ్యూచర్ ప్రూఫింగ్ తో స్థిర కవరేజ్ %-% వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా జీవిత బీమాను సర్దుబాటు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ పాలసీ ద్వారా జీవితంలో కీలక ఘట్టాలపై అధిక సమ్ అష్యూర్డ్ పొందవచ్చు, అలాగే "బెటర్ హాఫ్ బెనిఫిట్" ద్వారా జీవిత భాగస్వామికి అదనపు భద్రత కలుగుతుంది. వీటితో పాటు ప్రమాద మృతి, శాశ్వత వైకల్యం వంటి అనుకోని సంఘటనలకు రైడర్ ఆప్షన్ లభ్యమవుతుంది. ఫిజికల్, డిజిటల్ మార్గాల్లో అందుబాటులో ఉండే ఈ పథకం, 100 సంవత్సరాల వరకు జీవితాంతం ఆప్షన్ కలిగిన, అన్ని వయసుల మరియు ఆదాయ స్థాయిలకు అనువైన సమగ్ర రక్షణ పథకంగా నిలుస్తుంది.

# షావోమీ రెడ్మీ 15 5జి విడుదల

**షావోమీ గ్లోబల్‌గా 15, భారత్‌లో 11 ఏళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకుని శక్తివంతమైన ఫీచర్లతో లాంచ్**



షావోమీ ఇండియా, 15 సంవత్సరాల గ్లోబల్ ప్రయాణం మరియు భారత్‌లో 11 సంవత్సరాల విజయాన్ని జరుపుకుంటూ రెడ్మీ 15 5జి స్మార్ట్‌ఫోన్‌ను ఆవిష్కరించింది. ఇందులో 7000ఎమ్ఏహెచ్ ఈవీ గ్రేడ్ సిలికాన్-కార్బన్ బ్యాటరీతో పాటు 33వా ఫాస్ట్ చార్జింగ్, 18వా రివర్స్ చార్జింగ్, 144హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్ ఉన్న 6.9-అంగుళాల ఎఫ్‌హెచ్‌డి డిస్‌ప్లే, డాల్బీ సర్టిఫైడ్ స్పీకర్లు ఉన్నాయి. స్నాప్‌డ్రాగన్ 6ఎస్ "జెన్ 3 ప్రాసెసర్, 16 జీబీ వరకు ర్యామ్ (వర్చువల్‌తో కలిపి), 50ఎంపీ ఏఐ డ్యూయల్ కెమెరా సిస్టమ్‌తో, ఇది ఎంటర్‌టైన్‌మెంట్, ఫొటోగ్రఫీ మరియు మల్టీటాస్కింగ్‌కు ఉత్తమ పరిష్కారంగా నిలుస్తోంది. ఇది ఆగస్టు 28 నుండి రూ.14,999 ప్రారంభ ధరకు మూడు రంగుల్లో లభ్యం కానుంది.

# హీరో డాడ్స్ పెరుగుతున్నారు: పీఎన్బీ మెట్‌లైఫ్

**62% తండ్రులు ఆర్థిక బాధ్యతలు వహిస్తున్నారు**

pnb MetLife
Milkar life aage badhaein

తండ్రుల పాత్రను గుర్తించి, పీఎన్బీ మెట్‌లైఫ్ నిర్వహించిన తాజా జాతీయ స్థాయి సర్వేలో 62% తండ్రులు తమను "హీరో డాడ్స్"గా గుర్తించారు - వీరంతా కుటుంబ ఆర్థిక భద్రత కోసం చొరవ తీసుకుంటున్నారు. మరో 29% "థాట్‌ఫుల్ డాడ్స్"గా, దీర్ఘకాలిక ప్రణాళికలను ప్రాధాన్యంగా చూసేవారిగా ఉండగా, 9% "డిసిప్లిన్ డాడ్స్"గా గుర్తించబడ్డారు. 6,000 మందికి పైగా తండ్రుల అభిప్రాయాల ఆధారంగా రూపొందించిన ఈ సర్వేలో, పిల్లల విద్య ప్రథమ ఆర్థిక ప్రాధాన్యంగా నిలవగా, రిటైర్మెంట్ ప్లానింగ్, కుటుంబంతో వెకేషన్ వంటి దీర్ఘకాలిక, అనుభూతినిరీకత లక్ష్యాలపై దృష్టి పెరుగుతోంది. దీర్ఘకాలిక పెట్టుబడి యోచన, జీవిత భద్రత పట్ల పెరుగుతున్న అవగాహనను ఈ ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయి.

# హైదరాబాద్‌లో ఫెనెస్టా ఏడో షోరూమ్ ప్రారంభం

**ఫెనెస్టా తెలంగాణలో తమ పాదముద్రను బలపరుస్తూ, గచ్చిబౌలిలో ఏడవ షోరూమ్**



భారతదేశంలో ప్రీమియం విండోస్ మరియు డోర్స్ రంగంలో అగ్రగామిగా నిలిచిన ఫెనెస్టా, హైదరాబాద్‌లో గచ్చిబౌలిలో తమ ఏడవ షోరూమ్‌ను ప్రారంభించింది. ఇది తెలంగాణ రాష్ట్రంలో 10వ షోరూమ్ కావడం గమనార్హం. అవిన్యా వరల్డ్ ఎల్ఎల్పి ద్వారా నిర్వహించబడుతున్న ఈ కొత్త షోరూమ్, వినియోగదారులకు యుపీవీసీ, అల్యూమినియం విండోస్, డోర్స్, ఫాసాడ్‌లు మరియు హార్డ్‌వేర్ సహా ఫెనెస్టా విస్తృత పోర్ట్‌ఫోలియోను ప్రత్యక్షంగా అనుభవించేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది. నగరంలోని ఆర్కిటెక్ట్ డిజైన్, మోడర్న్ నిర్మాణ అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన ఈ షోరూమ్, "హోమ్ ఓనర్ల"తో పాటు ఆర్కిటెక్ట్‌లు మరియు బిల్డర్లకు తగిన పరిష్కారాలను అందిస్తుంది. దేశవ్యాప్తంగా 400కి పైగా డీలర్లు, అంతర్జాతీయంగా నేపాల్, భూటాన్, మాల్దీవుల్లోనూ తమ సేవలు విస్తరించిన ఫెనెస్టా, భారతీయ నిర్మాణ రంగానికి నూతన ప్రమాణాలను అందించడంలో ముందుంది.

# 50 మిలియన్ల ఎంఎస్ఎంఇలకు అమెజాన్ బిజినెస్

**అమెజాన్ బిజినెస్ ద్వారా ఉద్యం, ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ హోల్డర్లు డిజిటల్ ప్రొక్యూర్‌మెంట్ సదుపాయం**




అమెజాన్ బిజినెస్ భారత్‌లో 50 మిలియన్లకు పైగా మైక్రో, చిన్న మరియు మధ్యతరహా వ్యాపారాల (ఎంఎస్ఎంఇలు) కోసం డిజిటల్ ప్రొక్యూర్‌మెంట్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఉద్యం మరియు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ కలిగిన వ్యాపారాలు కూడా ఇప్పుడు ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా సులభంగా ఆన్‌లైన్ ద్వారా పెద్ద మొత్తంలో సరుకులు కొనుగోలు చేయవచ్చు. పండుగల సీజన్ ముందుగా ఈ విస్తరణ ఎంఎస్ఎంఇలకు బల్క్ ధర నిర్ణయం, వడ్డీ రహిత క్రెడిట్, వాదుకదారులకు సరైన ధరలు, విశ్వసనీయ డెలివరీ వంటి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. దీనివల్ల ఎంఎస్ఎంఇలు ప్రొక్యూర్‌మెంట్ సులభం, వేగవంతం అవుతుంది, ప్రత్యేకించి టియర్-2, 3 పట్టణాల వ్యాపారులు దీన్ని ఎక్కువగా వినియోగిస్తున్నారు. భారతదేశ డిజిటల్ ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ 2030 నాటికి దాదాపు 200 బిలియన్‌కు చేరనున్నట్లు అంచనా.

# హోండా భారతంలో రిటైల్ ఫైనాన్సింగ్ ప్రారంభం

**హోండా కొత్త ఆర్థిక సేవల సంస్థను ప్రారంభించింది**

HONDA

హోండా భారత్‌లో రిటైల్ ఫైనాన్సింగ్ సేవల కోసం కొత్త సంస్థను ఏర్పాటు చేసింది. దేశంలో మోటార్ సైకిళ్లు, ఆటోమొబైల్ మార్కెట్ పెరుగుతోందని, కొనుగోలు కోసం లోన్లు తీసుకునే వినియోగదారుల సంఖ్య కూడా పెరుగుతుందని భావిస్తోంది. ప్రస్తుతం ఈ సేవలను స్థానిక ఆర్థిక సంస్థలు అందిస్తున్నప్పటికీ, హోండా స్వంత సంస్థ ద్వారా మరింత బలోపేతం చేస్తోంది. కొత్త సంస్థ ఎన్‌బీఎఫ్‌సి లైసెన్స్ పొందిన తరువాత, వినియోగదారులకు సులభమైన ఆర్థిక సేవలను అందించనుంది. భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ ఆధారిత వాహనాల వ్యాప్తిని దృష్టిలో పెట్టుకుని, వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరిచే కొత్త ఆర్థిక సేవలను కూడా ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉంది.

# స్కాపియా ప్రారంభించిన జీవన మార్గదర్శక యాత్ర

**యేటికి ఇద్దరు యువకులకు ప్రపంచ యాత్ర అవకాశం**




భారతదేశం లోని ప్రముఖ ట్రావెల్ ఫిన్‌టెక్ కంపెనీ స్కాపియా, "ది లీప్ ఇయర్" అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇది ఇద్దరు యువ భారతీయులకు పూర్తిగా ఖర్చులు భరించే 12 నెలల అంతర్జాతీయ యాత్ర అవకాశం కల్పిస్తుంది, నాలుగు ఖండాల్లో ప్రయాణించే వీరి యాత్ర వ్యక్తిగత అభిరుచులు, లక్ష్యాలకు అనుగుణంగా ప్రత్యేకంగా రూపొందించబడుతుంది. 23 సంవత్సరాల పైబడిన వ్యక్తులు scapia.cards/leapyear లో వీడియోతో కూడిన అప్లికేషన్ పంపించవచ్చు. విజేతలను ప్రముఖుల ఎంపిక చేస్తారు. ఈ అవకాశంతో ప్రయాణం కేవలం విరామం కాకుండా, జీవన మార్గదర్శక మార్గంగా మారుతుంది. ఈ చొరవ ఒక సాధారణ సాహస సత్యాన్ని సంగ్రహించే డిజిటల్ ఫీల్డ్ లో ప్రారంభమవుతుంది - ముందుగా వేయడానికి ఎప్పుడూ సరైన సమయం ఉండదు, మీరు దానిని తీసుకోవాలి.


తెలంగాణ ప్రభుత్వం
తెలంగాణ లిమిటెడ్ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ
సంక్షిప్త టెండరు ప్రకటన
నెం. 02/2025-26, తేది: 21-08-2025
యాదాద్రి భువనగిరి సర్కిల్‌లోని చౌటుప్పల్ డివిజన్‌లోని వివిధ విద్యుత్ పనుల కోసం అర్హత కలిగిన విశ్వసనీయ నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి. గమనిక: టెండర్ యొక్క వివరణాత్మక సమాచారాన్ని TGSPDCL వెబ్‌సైట్‌లో పొందవచ్చు, అంటే https://tgsouthernpower.org/. వివరం తేది:30.08.2025 15:00 గంటల వరకు. ఫోన్: 8712472013
DIPR.RO.No.6851-PP/CL/Advt/1/2025-26, Dt: 21-08-2025 TGSPDCL

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
నోటీసు నెం.12/GHMC/KPC-24/EE/2025-26, తేది: 21-08-2025
DIPR.RO.No.6833-PP/CL/Advt/1/2025-26, Dt: 21-08-2025 GHMC

# అమరావతికి రూ.2,047 కోట్లతో రైల్వేలైన్

## ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు మధ్య 57 కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్ - లోక్‌సభలో వెల్లడించిన రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్

**న్యూఢిల్లీ :** ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు కొత్త రైల్వే లైన్ నిర్మిస్తున్నట్లు రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్ వెల్లడించారు. ఏపీ రాజధాని అమరావతికి రైల్వేలైన్ అనుసంధానం చేయడం కోసం 2,047 కోట్ల రూపాయలతో ఎర్రుపాలెం-నంబూరు మధ్య 57 కిలో మీటర్ల పొడవైన కొత్త లైన్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. దీన్ని ప్రత్యేక రైల్వే ప్రాజెక్టుగా ప్రకటించి భూసేకరణ ప్రక్రియ సైతం ప్రారంభించినట్లు పేర్కొన్నారు. దీనికోసం 2025-26 బడ్జెట్‌లో 171 కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు.
'కొత్త లైన్ల నిర్మాణం ద్వారా రాష్ట్ర రాజధాని అమరావతికి రైల్వే అనుసంధానం కల్పించాలని రైల్వే శాఖ నిర్ణయించిందా' అని వైఎస్సార్సీపీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్ సమాధానమిచ్చారు. అమరావతి, విజయవాడ ప్రాంతాలకు రైలు అనుసంధానం పెంచడానికి ఇటీవల విజయవాడ-గుడివాడ-నరసాపురం, గుడివాడ-మచిలీపట్నం, భీమవరం-నిడదవోలు డబ్లింగ్ (221 కిలో మీటర్లు) ప్రాజెక్టులు ప్రారంభించామని తెలిపారు. అమరావతి, విజయవాడలకు అనుసంధానాన్ని మెరుగుపరచడానికి మరికొన్ని ప్రాజెక్టులు సైతం చేపట్టామని, అందులో భాగంగా విజయవాడ-గూడూరు 3వ లైన్ మొదలుపెట్టినట్లు చెప్పుకొచ్చారు. 287 కిలోమీటర్ల ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 248 కిలోమీటర్ల మేర పనులు కూడా పూర్తయ్యాయని, కాజీపేట-విజయవాడ మధ్య తలపెట్టిన 3వ లైన్ 220 కిలోమీటర్ల నిర్మాణంలో ఇప్పటికే 149 కిలోమీటర్ల పూర్తయిందని వెల్లడించారు. 2025-26లో ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం 9 వేల 417 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించామని, ఈ ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నాటి గణాంకాల ప్రకారం 27 డబ్లింగ్, 12 కొత్త రైల్వే లైన్ల పనులు ఏపీ పరిధిలో జరుగుతున్నాయని అశ్వినీ వైష్ణవ్ వివరించారు. రైల్వేలైన్ల అనుసంధానం పెంపు: ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో రైల్వే లైన్ల అనుసంధానాన్ని పెంచేందుకు కోటిపల్లి-నరసాపురం మధ్య 57 కిలోమీటర్ల పొడవైన కొత్త లైన్ నిర్మాణాన్ని రూ.2,120 కోట్లతో చేపట్టినట్లు కేంద్రమంత్రి తెలిపారు. రాజమండ్రి బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, కాకినాడ జనసేన ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నలకు ఈ మేరకు సమాధానం ఇచ్చారు.



# నేడు బీహార్, బెంగాల్‌లో ప్రధాని మోడీ పర్యటన

### వేలాది కోట్ల బహుళ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
### ఎన్‌హెచ్-31లో 8.15 కి.మీ పొడవైన ఆంట - సిమారియా వంతెన ప్రాజెక్టు
### కోల్‌కతాలో మెట్రో రైల్వే ప్రాజెక్టు ప్రారంభం -లక్షలాది మంది రోజువారీ ప్రయాణికులకు ప్రయోజనం



**న్యూఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ.. వేలాది కోట్ల బహుళ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించనున్నారు. ప్రధానమంత్రి మోదీ బీహార్ లో %చీన%-31లో 8.15 కి.మీ పొడవైన ఆంట - సిమారియా వంతెన ప్రాజెక్టును అలాగే.. కోల్‌కతాలో మెట్రో రైల్వే ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టులు బీహార్, కోల్‌కతాలో కీలకంగా మారనున్నాయి.. బీహార్, బెంగాల్ రాష్ట్రాల్లో దాదాపు 18 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను మోదీ ప్రారంభించనున్నారు. బీహార్ లో ఎన్ హెచ్ -31లో 8.15 కి.మీ పొడవైన ఆంట - సిమారియా వంతెన ప్రాజెక్టును ప్రధాని మోదీ ప్రారంభిస్తారు.. ఇందులో గంగా నదిపై రూ. 1,870 కోట్లకు పైగా ఖర్చుతో నిర్మించిన 1.86 కి.మీ పొడవైన 6 లేన్ల వంతెన కూడా ఉంది. ఇది పాట్నాలోని మోకామా %-% బెగుసరాయ్ మధ్య ప్రత్యక్ష అనుసంధానాన్ని అందిస్తుంది. ఈ వంతెన పాత 2 లేన్ల శిథిలావస్థలో ఉన్న రైలు-కమ్-రోడ్డు వంతెన "రాజేంద్ర సేతు"కి సమాంతరంగా నిర్మించబడింది.. ఇది పేలవమైన శిథిలావస్థలో ఉండటం.. భారీ వాహనాలు తిరిగి వెళ్లాల్సి వస్తుండంతో ప్రయాణికుల సౌలభ్యం కోసం కొత్త వంతెనను నిర్మించారు. కొత్త వంతెన ఉత్తర బీహార్ (బెగుసరాయ్, సుపాల్, మధుబని, పూర్నియా, అరారియా మొదలైనవి), దక్షిణ బీహార్ ప్రాంతాల (షేఖ్‌పురా, నవాద, లఖిసరాయ్ మొదలైనవి) మధ్య ప్రయాణించే భారీ వాహనాలకు 100 కి.మీ కంటే ఎక్కువ అదనపు ప్రయాణ దూరాన్ని తగ్గిస్తుంది. ఈ వాహనాలు తీసుకోవలసిన మలుపు కారణంగా ఈ ప్రాంతంలోని ఇతర ప్రాంతాలలో ట్రాఫిక్ జామ్‌ల సమస్యలను తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది. ఇది పొరుగు ప్రాంతాలలో, ముఖ్యంగా ఉత్తర బీహార్‌లో ఆర్థిక వృద్ధిని పెంచుతుంది.. ఎందుకంటే ఇవి అవసరమైన ముడి పదార్థాలను పొందడానికి దక్షిణ బీహార్ - జార్ఖండ్‌లపై ఆధారపడి ఉంటాయి.

**కోల్‌కతాలో మెట్రో రైల్వే ప్రాజెక్టులను ప్రారంభం..**
13.61 కి.మీ. పొడవైన కొత్తగా నిర్మించిన మెట్రో నెట్‌వర్క్‌ను ప్రారంభిస్తారు. ఈ మార్గాల్లో మెట్రో సేవలు ప్రారంభించబడతాయి. జెస్సోర్ రోడ్ నుండి నోపారా-జై హింద్ బిమన్‌బందర్ మెట్రో సేవను ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభిస్తారు. సీల్దా-ఎస్ప్లానేడ్ మెట్రో సేవ %-% బెలెఘాటా-హేమంత ముఖోపాధ్యాయ మెట్రో సేవను కూడా ఆయన జెండా ఊపి ప్రారంభిస్తారు. హౌరా మెట్రో స్టేషన్‌లో ఈ మెట్రో విభాగాలను - కొత్తగా నిర్మించిన సబ్‌వేను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. నోపారా-జై హింద్ బిమన్‌బందర్ మెట్రో సేవ విమానాశ్రయానికి రవాణా సౌకర్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది. నేరుగా ఎయిర్ పోర్టుకు అనుసంధానం చేస్తుంది. సీల్దా-ఎస్ప్లానేడ్ మెట్రో రెండు పాయింట్ల మధ్య ప్రయాణ సమయాన్ని దాదాపు 40 నిమిషాల నుండి కేవలం 11 నిమిషాలకు తగ్గిస్తుంది.

# చైనా సమీపంలో ఉత్తర కొరియా క్షిపణి స్థావరం!



**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలు నెలకొంటున్న సమయంలో తమ అణ్వాయుధ శక్తిని విస్తృతం చేయడానికి ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ పలు చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా ఉత్తర కొరియా ఆయుధ సంపత్తికి సంబంధించిన మరో విషయం వెలుగులోకి వచ్చింది. కిమ్ సేనలు చైనా సమీపంలోని తమ రహస్య స్థావరం )లో దీర్ఘశ్రేణి క్షిపణులు, అధునాతన ఆయుధాలను మోహరించినట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. చైనా సరిహద్దుకు 27 కి.మీ. దూరంలోని సిన్‌పుంగ్‌లో ఈ క్షిపణి స్థావరం ఉన్నట్లు తెలుస్తోంది. చైనా సరిహద్దు నుంచి 27 కిలోమీటర్ల దూరంలో ఉన్న సిన్‌పుంగ్‌లోని స్థావరంలో అణ్వాయుధ సామర్థ్యం గల ఆరు నుంచి తొమ్మిది ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు, వాటి మొబైల్ లాంచర్లతో ఉత్తర కొరియా ఓ యూనిట్‌ను ఏర్పాటుచేసినట్లు నివేదికలు పేర్కొన్నాయి. దీనిద్వారా కిమ్ ప్రభుత్వం తమ సైనిక, అణుసామర్థ్యాలను వేగంగా మరింత విస్తరించుకోవడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. ప్రస్తుత అంచనాల ప్రకారం.. సంక్షోభం లేదా యుద్ధ సమయాల్లో, ఈ లాంచర్లు, క్షిపణులను రహస్య స్థావరం నుంచి తరలించి ప్రత్యేక వార్‌హెడ్ నిల్వ, రవాణా యూనిట్లలో చేర్చే అవకాశం ఉంది. అయితే ఇలాంటి ప్రమాదకర ఆయుధాలతో తూర్పు ఆసియా, అమెరికాకు ముప్పు పొంచిఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవల అమెరికా, దక్షిణ కొరియా చేపట్టిన సైనిక విన్యాసాల ను ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. ప్రత్యర్థుల సైనిక కసరత్తులు శత్రుత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని, యుద్ధాన్ని ప్రేరేపించేలా ఉన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. అవి మునుపటికంటే ఎక్కువ ఉద్రిక్తతలు పెంచేవిగా ఉన్నాయని, వాటికి దీటుగా ప్రతిస్పందించేందుకు తమ అణ్వాయుధ దళాన్ని విస్తృతం చేస్తానని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో రహస్య స్థావరం గురించి వార్తలు బయటకు రావడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా ఈ రహస్య క్షిపణి స్థావరంపై స్పష్టతనివ్వాలని దక్షిణ కొరియా రక్షణ మంత్రిత్వశాఖను పలువురు నిపుణులు కోరినప్పటికీ ఈ విషయంపై ఎటువంటి స్పందన లేదని నివేదికలు పేర్కొన్నాయి.

# ఉప రాష్ట్రపతి పదవికి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నామినేషన్

### పాల్గొన్న ఖర్గే, సోనియా , రాహుల్ , శరద్ పవార్- ప్రజాస్వామ్య సంప్రదాయాలతో నాజీవితం ముడిపడి ఉంది-
### భారత్ వాస్తవశక్తి ప్రతి వ్యక్తి గౌరవం పైనే ఆధారం

**న్యూఢిల్లీ :** ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, శరద్ పవార్ సహా విపక్ష పార్టీల నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్‌సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్, ఎస్పీ నేత రామ్‌గోపాల్ యాదవ్, డీఎంకే తిరుచ్చి శివ, టీఎంసీ నేత శతాబ్ది రాయ్, శివసేన (యూబీటీ) సంజయ్ రౌత్, సీపీఐ(ఎం) జాన్ బ్రిటాస్‌లు ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్నారు. దాదాపు 160 మంది ఎంపీలు ఆయనకు మద్దతుగా సంతకాలు చేసినట్లు సమాచారం. నామినేషన్ పత్రాలను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి రశీదును అందజేశారు. ఈసందర్భంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యాంగ విలువలపై నిబద్ధత, వినయభావంతో నామినేషన్ దాఖలు చేస్తున్నానని అన్నారు. తన జీవితం ప్రజాస్వామ్య సంప్రదాయాలతో ముడిపడి ఉందన్న ఆయన.. ప్రతి వ్యక్తి గౌరవం పైనే భారత్ వాస్తవశక్తి ఆధారపడి ఉందన్నారు. మరోవైపు ఎన్డీయే కూటమి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ ఆగస్టు 20న నామినేషన్ దాఖలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతులమీదుగా ఆయన తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. మొత్తం



ఎలక్టోరల్ కాలేజీ సంఖ్య 781 కాగా మెజార్టీ మార్కు 391. అధికార పక్షానికి 422 మంది సభ్యుల మద్దతు ఉంది.

# ఓ వైపు యుద్ధం ముగించే చర్చలు మరోవైపు దాడులు

### ఉక్రెయిన్ పై 574 డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా..!-రష్యా చేసిన వైమానిక దాడుల్లో ఈ ఏడాది ఇదే



### అతిపెద్దదన్న ఉక్రెయిన్

**గాజా :** రష్యా- ఉక్రెయిన్ ల మధ్య యుద్ధం ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. దీనిపై ఇరుదేశాల అధినేతలతో భేటీ అయ్యి చర్చలు కూడా జరిపారు. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. దాదాపు 500కు పైగా డ్రోన్‌లతో రష్యా విరుచుకుపడిందని కీవ్ ఆరోపించింది.
ఉక్రెయిన్ వైమానిక దళం ఈమేరకు గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది. తమ దేశంలోని పశ్చిమ ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు తెలిపింది. 574 డ్రోన్లు, 40 క్షిపణులు తమవైపు దూసుకువచ్చాయని వెల్లడించింది. రష్యా చేసిన వైమానిక దాడుల్లో ఈ ఏడాది ఇదే అతిపెద్దదని పేర్కొంది. ఈ దాడుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. 15 మంది గాయపడ్డారని స్థానిక అధికారులు తెలిపారు. కాగా.. పశ్చిమ ఉక్రెయిన్‌లోని ప్రధాన అమెరికన్ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థపై రష్యా దాడి చేసిందని ఆ దేశ విదేశాంగ మంత్రి ఆండ్రీ సిబిహా పేర్కొన్నారు. అయితే, దాడికి సంబంధించి ఆయన ఎలాంటి వివరాలు వెల్లడించలేదు.

**ఉక్రెయిన్‌కు భద్రత కల్పిస్తాం: అమెరికా**
సుమారు నాలుగేళ్లుగా రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం కొనసాగుతుంది. దీని ముగింపునకు ఇటీవల కీలక అడుగులు పడ్డాయి. అలాస్కా వేదికగా రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ట్రంప్ భేటీ అయ్యి కీవ్‌లో శాంతి నెలకొల్పడంపై చర్చించారు. ఆ చర్చల్లో ఎలాంటి ఒప్పందం జరగనప్పటికీ.. అవి సానుకూలంగా జరిగాయని ఇరువురు నేతలు ప్రకటించారు. ఈక్రమంలో వాషింగ్టన్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తో పాటు యూరోపియన్ నేతలతో సమావేశమయ్యారు. ఉక్రెయిన్‌తో పాటు ఐరోపాకూ అమెరికా నుంచి భద్రతాపరంగా హామీ కావాలని వారు కోరారు. ఈ క్రమంలోనే పుతిన్, జెలెన్‌స్కీల మధ్య త్రైపాక్షిక భేటీ ఏర్పాటుచేస్తానని ట్రంప్ చెప్పారు. ఇది ఎప్పుడు, ఎక్కడ ఉంటుందనే దానిపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదు. ఈనేపథ్యంలో రష్యా దాడులు చేయడం గమనార్హం.

# సరిహద్దుపై నేపాల్ అభ్యంతరం

### వివాదాలు పరిష్కార దిశగా భారత్- చైనా అడుగులు -తమ దేశంలో భాగాలపై చర్చలేంటన్న నేపాల్ విదేశాంగ మంత్రిత్వశాఖ- దౌత్యపరమైన చర్చలతో పరిష్కరించుకునేందుకు సిద్ధమని ప్రకటన- నేపాల్ అభ్యంతరం చెప్పడాన్ని తీవ్రంగా ఖండించిన భారత్




**న్యూఢిల్లీ :** భారత్- చైనా ల మధ్య వివాదాలు పరిష్కరించుకునే దిశగా ఇరుదేశాలు అడుగులు వేస్తున్నాయి. ఈక్రమంలో లిపులేఖ్ ప్రాంతం మీదుగా వాణిజ్య సరిహద్దులను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించుకున్నాయి. దీనిపై నేపాల్ ) అభ్యంతరం తెలిపింది. కాగా, భారత విదేశాంగ శాఖ దీనిపై స్పందిస్తూ ఈవిషయంలో నేపాల్ వాదనలు అసమగ్రంగా ఉన్నాయని స్పష్టంచేసింది.
మహాకాళి నదికి తూర్పున ఉన్న లింపియాధుర, లిపులేఖ్, కాలాపానీలు తమ దేశంలో భాగమని నేపాల్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లోక్ బహదూర్ ఛెత్రి పేర్కొన్నారు. తమ మ్యాప్‌లోను ఇదే స్పష్టమవుతుందని వాదించారు. ఇప్పటికే ఈవిషయాన్ని చైనా ప్రభుత్వానికి కూడా తెలియజేశామన్నారు. భారత్- నేపాల్‌ల మధ్య ఉన్న సరిహద్దు సమస్యను దౌత్యపరమైన చర్చలతో పరిష్కరించుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నేపాల్ వాదనలపై భారత విదేశాంగ శాఖ ప్రతినిధి జైశ్వాల్ తీవ్రంగా స్పందించారు. 'లిపులేఖ్ ద్వారా భారత్- చైనాల మధ్య సరిహద్దు వాణిజ్యం తిరిగి ప్రారంభించడంపై నేపాల్ అభ్యంతరం చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈవిషయంలో మా వైఖరి స్థిరంగా, చాలా స్పష్టంగా ఉంది. లిపులేఖ్ ద్వారా మా వాణిజ్యం 1954లో ప్రారంభమై.. కొన్ని దశాబ్దాల పాటు సాగింది. ఆ తర్వాత పలు కారణాల వల్ల ఇటీవల దానికి అంతరాయం కలిగింది. ఇప్పుడు తిరిగి దాన్ని ప్రారంభించాలని ఇరుదేశాలు నిర్ణయించుకున్నాయి' అని పేర్కొన్నారు. నేపాల్ ప్రాదేశిక వాదనలను సమర్థించలేమన్నారు. దాని వాదనలపై ఎలాంటి చరిత్రాత్మక ఆధారాలు లేవన్నారు. కృత్రిమంగా చేపట్టిన సరిహద్దు మార్పులను తాము అంగీకరించబోమని ఉద్ఘాటించారు.
ఈ సమస్యను దౌత్యపరమైన చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టంచేశారు.

**భారత్‌పై అమెరికా ఒత్తిళ్లు అన్యాయం**
వివాదాల పరిష్కారం కోసం చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ భారత్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌లతో భేటీ అయ్యారు. ఇరుదేశాల మధ్య నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్చలు జరిపారు. అనంతరం లిపులేఖ్, షిప్కి లా, నాథు లా మార్గాల ద్వారా వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించాలని, ఇందుకు ఇరుదేశాలు అంగీకరించాయంటూ ఓ ఉమ్మడి ప్రకటనను విడుదల చేశారు. లిపులేఖ్, కాలాపానీ, లింపుయాదురా ప్రాంతాలను తమ భూభాగాలుగా పేర్కొంటూ నేపాల్ 2020లో సరికొత్త మ్యాప్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. నాటి కేపీ శర్మ ఓలీ ప్రభుత్వం దీనిపై తీర్మానం చేయడంతో పాటు.. పార్లమెంటులో ఆమోదముద్ర కూడా వేసింది. అయితే భారత్ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ.. నేపాల్ వాటిని బేఖాతరు చేసింది.

# భారత్‌లో మరింత విస్తరించండి

### రష్యా కంపెనీలకు జైశంకర్ ఆహ్వానం- రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు నూతన మార్గాలు అన్వేషిద్దాం- పలు అంశాల్లో ఇరు దేశాలు సహకరించుకోవాలని నిర్ణయం



**మాస్కో:** భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు నూతన మార్గాలు అన్వేషించి ముందుకుసాగాలని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ పేర్కొన్నారు. ఇందులోభాగంగా భారత్‌లోని కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించిన ఆయన, తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరచుకోవాలని పిలుపునిచ్చారు. రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపాలని అమెరికా ఒత్తిడి తెస్తున్న వేళ మాస్కోలో కీలక పర్యటన చేపట్టిన జైశంకర్.. ఇరుదేశాలు సృజనాత్మకంగా ముందుకుసాగాలన్నారు.
పాశ్చాత్య దేశాల ఆంక్షలు ఎదుర్కొంటున్న రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా బెదిరింపులకు దిగుతున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. ఈ ఏడాది చివరలో భారత్‌లో పుతిన్ పర్యటనకు సంసిద్ధత లక్ష్యంతో విదేశాంగ మంత్రి పర్యటన కొనసాగుతోంది.
ఈసందర్భంగా ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ పిలుపునిచ్చారు. ఎక్కువగా, విభిన్నంగా చేయడమే ఇరువురి వాణిజ్యసూత్రంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని గుర్తుచేసిన ఆయన.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు.

# లోక్‌సభ నిరవధిక వాయిదా

### ప్రతిపక్ష ఎంపీల తీరుపై స్పీకర్ అసహనం-- ఈ సమావేశాల్లో 14 బిల్లులను ప్రవేశపెట్టిన కేంద్రం- 12 బిల్లులకు ఆమోదం -ఆపరేషన్ సిందూర్‌పై జూలై 28, 29 తేదీల్లో జరిగిన ప్రత్యేక చర్చ

**న్యూఢిల్లీ :** లోక్‌సభ వర్షాకాల సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈ సమావేశాల్లో ప్రతిపక్ష ఎంపీల ప్రవర్తనపై అసహనం వ్యక్తం చేసిన స్పీకర్ ఓం బిర్లా, ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. గురువారం ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించాయి. దీంతో సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు స్పీకర్ ఓం బిర్లా. ఆ తర్వాత కూడా పరిస్థితి మారకపోవడంతో నివధికంగా వాయిదా వేశారు.

**ప్రతిపక్ష ఎంపీల తీరుపై స్పీకర్ అసహనం**
లోక్‌సభ వర్షాకాల సమావేశాల ముగింపు సందర్భంగా నినాదాలు, తగువులు, ప్లకార్డులు ప్రదర్శించడం వంటివి పార్లమెంట్ గౌరవానికి విఘాతం కలిగిస్తున్నాయని స్పీకర్ ఓం బిర్లా విచారం వ్యక్తం చేశారు. సభ్యులంతా మర్యాద, శాంతి, గౌరవం పాటించాలని స్పీకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రతిపక్ష ఎంపీల ప్రవర్తన పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. సభా కార్యకలాపాలకు పదే పదే అంతరాయం కలిగించారని విచారం వ్యక్తం చేశారు.
దాదాపు నెల రోజుల పాటు జరిగిన ఈ సమావేశాల్లో పెద్దగా చర్చ జరగలేదని, దీనిపై అందరూ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

**14 బిల్లుల్లో 12 బిల్లులకు లోకసభ ఆమోదం**
జులై 21 నుంచి ప్రారంభమైన వర్షాకాల సమావేశాలు గురువారంతో ముగిశాయి. ఈ సమావేశాల్లో కేంద్రం ప్రవేశపెట్టిన 14 బిల్లుల్లో 12 బిల్లులకు లోకసభ ఆమోదం తెలిపింది.
ఆపరేషన్ సిందూర్‌పై అత్యధికంగా 37 గంటలపాటు జూలై 28, 29 తేదీల్లో ప్రత్యేక చర్చ నడిచింది. ఆగస్టు 18న భారత అంతరిక్ష కార్యక్రమ విజయాలపై కూడా ప్రత్యేక చర్చ మొదలైనా ప్రతిపక్ష ఎంపీల నిరసనల కారణంగా చర్చ పూర్తికాలేదు. ఈ సమావేశాల్లో చర్చించాల్సిన జాబితాలో 419 ప్రశ్నలు ఉన్నా, కేవలం 55 ప్రశ్నలపై మాత్రమే చర్చ జరిగింది. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై చర్చ చేపట్టాలంటూ ప్రతిపక్షాలు సభ మొదలైన నాటి నుంచి రోజూ కార్యకలాపాలకు అంతరాయం కలిగించాయి. మరోవైపు ప్రతిపక్షాల నిరసనల మధ్యే కేంద్రం 14 బిల్లులను సభలో ప్రవేశపెట్టగా అందులో 12 బిల్లులకు ఆమోదం తెలిపింది.



**గోవా అసెంబ్లీ నియోజకవర్గాల్లో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్యం**
పునర్వ్యవస్థీకరణ బిల్లు- 2025
మర్చంట్ షిప్పింగ్ బిల్లు- 2025
మణిపుర్ వస్తువులు, సేవల పన్ను (సవరణ) బిల్లు- 2025
మణిపుర్ కేటాయింపుల (నం.2) బిల్లు, 2025
జాతీయ క్రీడా పాలన బిల్లు- 2025
జాతీయ డోపింగ్ నిరోధక (సవరణ) బిల్లు- 2025

# త్వరలో సొంత రాకెట్లో అంతరిక్ష యాత్ర



### భారత వ్యోమగామి శుభాంశు శుక్లా

**న్యూఢిల్లీ** భూమిపై నుంచి సొంత రాకెట్లో త్వరలోనే ఒకరు అంతరిక్షయాత్ర చేయాలని ఆశిస్తున్నట్లు భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తెలిపారు. దిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో గురువారం యాక్సియం-4 విషయాలను పంచుకున్నారు. అంతరిక్ష యాత్ర నుంచి పొందిన మొదటి అనుభవం చాలా అమూల్యమైనదని పేర్కొన్నారు. ఇది దేశం మొత్తానికి చెందిన మిషన్ అని తెలిపారు.'యాక్సియం-4 మిషన్లో భాగంగా గతేడాదిలో నేర్చుకున్న పాఠాలు, భారత్ గగన్యాన్ మిషన్కు ఎంతో ఉపయోగపడతాయి. ఎంత శిక్షణ తీసుకున్నా, రాకెట్లో కూర్చొనప్పుడు కలిగే అనుభూతి పూర్తి భిన్నంగా ఉంటుంది. నిజానికి మొదటి కొన్ని సెకన్ల పాటు రాకెట్ వెనక పరిగేత్తుతున్నట్టే అనిపించింది. దానిని అందుకోవడానికి నాకు కొంత సమయం పట్టింది. అప్పటి నుంచి భూమి మీదకు తిరిగి వచ్చిన వరకు అనుభవం నమ్మశక్యం కానిది. దానిని మాటల్లో చెప్పడం కూడా కష్టంగా ఉంది' అని శుక్లా వివరించారు.

# ఉద్యోగం చేస్తు చనిపోతే రూ.15లక్షల ఎక్స్ గ్రేషియా

### కొత్త విది విధారాలె తీసుకువచ్చిన ఈపీఎఫ్ఓ- డెత్ రిలీఫ్ ఫండ్ భారీగా పెంపు



**న్యూఢిల్లీ :** ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు గుడ్న్యూస్. సర్వీస్లో ఉన్నప్పుడు చనిపోతే ఇచ్చే ఎక్స్గ్రేషియాను ఈపీఎఫ్ఓ భారీగా పెంచింది. ఈ క్రమంలో ఈపీఎఫ్ఓ తీసుకొచ్చిన కొత్త రూల్ తీసుకువచ్చింది. ? డెత్ రిలీఫ్ ఫండ్ను పెంచింది ప్రావిడెంట్ ఫండ్ అనేది ఉద్యోగులకు బంగారు నిధిలాంటిది. కష్టసమయాల్లో ఇది ఎంతో బాగా ఉపయోగపడుతుంది. దేశంలో పనిచేసే దాదాపు ప్రతి ఉద్యోగికి పీఎఫ్ ఖాతా తప్పనిసరిగా ఉంటుంది. దీనిని ఈపీఎఫ్ఓ నడుపుతుంది. పీఎఫ్ కు సంబంధించి ఈపీఎఫ్ఓ ఎప్పటికప్పుడు మార్పులు తీసుకొస్తుంటుంది. తాజాగా ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు, వారి కుటుంబ సభ్యులకు గుడ్ న్యూస్ చెప్పింది. పీఎఫ్ ఖాతాదారుడు మరణిస్తే అతని కుటుంబానికి లభించే డెత్ రిలీఫ్ ఫండ్ను భారీగా పెంచింది. గతంలో ఉన్న రూ. 8.8 లక్షల నుంచి రూ. 15 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ మొత్తాన్ని సిబ్బంది సంక్షేమ నిధి నుంచి ఇవ్వనున్నట్లు వెల్లడించింది. ఈ కొత్త నిబంధన 2025 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చినట్లు స్పష్టం చేసింది. అంటే ఎవరైనా ఉద్యోగి ఈ తేదీ తర్వాత మరణిస్తే, అతని కుటుంబానికి రూ. 8.8 లక్షలకు బదులుగా రూ. 15 లక్షలు వస్తాయి. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ నుంచి ఈ మార్పుకు ఆమోదం లభించింది. ఈ మేరకు ఆగస్టు 19న సర్క్యులర్ జారీ చేసింది.

**ఈపీఎఫ్ఓ సర్క్యులర్లో ఏముందంటే?**
"డెత్ రిలీఫ్ ఫండ్ కింద ఎక్స్ గ్రేషియా మొత్తాన్ని రూ.8.80 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెంచడానికి సెంట్రల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్/ ప్రెసిడెంట్, సెంట్రల్ స్టాఫ్ వెల్ఫేర్ కమిటీ, ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఆమోదం లభించింది. సెంట్రల్ బోర్డ్ లో మరణించిన ఉద్యోగి కుటుంబ సభ్యులకు (నామినీ లేదా చట్టపరమైన వారసులు) సిబ్బంది సంక్షేమ నిధి నుంచి రూ.15 లక్షల ఎక్స్ గ్రేషియాను చెల్లించాలి" అని ఈపీఎఫ్ఓ సర్క్యులర్లో పేర్కొంది.

**ఏటా 5 శాతం పెంపు**
అలాగే మరో గుడ్న్యూస్ కూడా చెప్పింది ఈపీఎఫ్ఓ. 2026 ఏప్రిల్ 1 నుంచి ఈ ఎక్స్గ్రేషియా ప్రతి ఏటా 5శాతం పెరుగుతుందని వెల్లడించింది. దీంతో మృతుల కుటుంబాలకు అందించే ఆర్థిక సహాయం కాలక్రమేణా పెరుగుతుంది. కుటుంబ సభ్యులను కోల్పోయిన తర్వాత ఉద్యోగి ఫ్యామిలీలు ఆర్థిక కష్టాలను చవిచూస్తున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈపీఎఫ్ఓ కుటుంబాలకు సహాయాన్ని మరింత పెంచింది.

**2025లో ఈపీఎఫ్ఓలో ప్రధాన మార్పులు**
డెత్ క్లెయిమ్ ప్రాసెస్ సులభతరం చేయడం : పీఎఫ్ ఖాతాదారుడు మరణించిన తర్వాత డబ్బు మైనర్ పిల్లలకు చెందాల్సి వస్తే, డెత్ క్లెయిమ్ ప్రక్రియను ఇప్పుడు మరింత సులభతరమైంది. ఇంతకుముందు గార్డియన్ షిప్ సర్టిఫికేట్ తప్పనిసరిగా సమర్పించాల్సి ఉండేది. దీంతో క్లెయిమ్ ప్రక్రియ ఆలస్యమయ్యేది. కానీ, ఇప్పుడు ఈ నిబంధనను తీసేశారు. ఈ మార్పుతో మైనర్ పిల్లలు డబ్బును త్వరగా పొందొచ్చు.

# జీఎస్టీలో రెండు శ్లాబులు

### కేంద్రం ప్రతిపాదనకు మంత్రుల బృందం ఆమోదం - 5, 18శాతం స్లాబ్‌లను మాత్రమే కొనసాగించాలని నిర్ణయం-హానికర ఉత్పత్తులకు 40 శాతం జీఎస్టీ -జీఎస్టీ కౌన్సిల్‌లో తుది నిర్ణయం తీసుకునే అవకాశం




**న్యూఢిల్లీ :** ప్రజలపై జీఎస్టీ భారం తగ్గనుంది. జీఎస్టీ పన్నుల విధానంలో సంస్కరణలు అమలు చేయాలని నిర్ణయించిన కేంద్రం 5, 12, 18, 28 శాతంగా ఉన్న నాలుగు స్లాబ్‌ల స్థానంలో 5, 18శాతం స్లాబ్‌లను మాత్రమే కొనసాగించాలని ప్రతిపాదించింది. 12, 28 స్లాబ్‌లను తొలగించాలని నిర్ణయం తీసుకుంది. ఈ ప్రతిపాదనకు ఆరు రాష్ట్రాల మంత్రులతో కూడిన బృందం ఆమోదం తెలిపినట్లు బిహార్ ఉప ముఖ్యమంత్రి, జీవోఎం కన్వీనర్ సామ్రాట్ చౌదరీ తెలిపారు. దిల్లీలో జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. దీంతో పాటు హానికర ఉత్పత్తులకు 40 శాతం జీఎస్టీ విధించేందుకు ఆమోదం తెలిపారు. కాగా, జీఎస్టీ కౌన్సిల్‌లో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. జీఎస్టీ పన్ను స్లాబ్‌ల తగ్గింపుతో ప్రజలు, రైతులు, ఎంఎస్ఎంఈలకు ధరల భారం నుంచి కొంత మేర ఊరట లభించనుంది. అల్ట్రా లగ్జరీ కార్లపై 40శాతం పన్ను అంశం కూడా కేంద్రం ప్రతిపాదనల్లో ఉన్నట్లు ఉత్తరప్రదేశ్ ఆర్థికమంత్రి సురేష్‌కుమార్ ఖన్నా తెలిపారు. 12శాతం స్లాబ్‌లోని వస్తువులను 5శాతం పరిధిలోకి, 28శాతం పరిధిలోకి వస్తువులను 18శాతం స్లాబ్‌లోకి తెచ్చే అవకాశం ఉంది. కార్లు, హానీకారక ఉత్పత్తులతో పాటు అల్ట్రా లగ్జరీ వస్తువులపై ప్రస్తుత పన్ను రేటు కొనసాగించేందుకు తమ రాష్ట్రం 40 శాతం జీఎస్టీ రేటుపై లెవీని ప్రతిపాదించిందని బంగాల్ ఆర్థిక మంత్రి చంద్రిమా భట్టాచార్య చెప్పారు. అయితే, ఈ కొత్త జీఎస్టీ శ్లాబ్‌ల అమలు తర్వాత కేంద్రం, రాష్ట్రాలకు కలిగే ఆదాయ నష్టంపై కేంద్రం చేసిన ప్రతిపాదనల్లో ప్రస్తావించలేదని ఆమె తెలిపారు. జీవోఎంలో ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, బంగాల్, కర్ణాటక, కేరళ రాష్ట్రాల మంత్రులు సభ్యులుగా ఉన్నారు. తాజాగా సవరించిన విధానాన్ని జీఎస్టీ మండలి కూడా ఆమోదిస్తే, ప్రస్తుతం 12శాతం శ్లాబ్‌లో ఉన్న 99శాతం వస్తువులు, 5శాతం పన్ను శ్రేణిలోకి వెళ్లనున్నాయి. అదే విధంగా ప్రస్తుతం 28శాతం పన్ను శ్లాబులో ఉన్న వస్తు సేవల్లో 90శాతం ఇకపై 18శాతం పన్ను రేటుకు తగ్గనున్నాయి. ఈ కొత్త విధానంతో బీమా, జౌళి, పునరుత్పాదక విద్యుత్తు, ఆటోమోటివ్, ఎరువులు, హస్తకళలు, వ్యవసాయం, వైద్య రంగాలకు లాభం చేకూరనుంది.



వందమందికి నీవు సహాయ పడలేక పోవచ్చు. కానీ కనీసం ఒక్కరికైనా సహాయపడు.
మునిమాణిక్యం నరసింహారావు



నిన్నటి గురించి ఆలోచించకుండా రేపటి గురించి ఆలోచించే వ్యక్తికి విజయాలు దక్కుతాయి .
దేవులపల్లి కృష్ణశాస్త్రి



సంస్కారం లేని చదువు వాసన లేని పూవు లాంటిది.
న్యాపతి సుబ్బారావు పంతులు

# తెలంగాణ గ్రామీణాభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయాలి

### కేంద్ర ప్రభుత్వానికి మంత్రి సీతక్క విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ సచివాలయం నుండి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణలో గ్రామీణాభివృద్ధి పథకాల అమలు సజావుగా జరుగుతోందని, కేంద్రం నుంచి మరింత సహకారం అన్నారు. ప్రధానమంత్రి కృషి సించాయి యోజనలో భాగంగా కేంద్రం కేటాయించిన రూ.368.7 కోట్లలో ఇప్పటివరకు రూ.129.64 కోట్లు (35%) వినియోగించామని, మిగిలిన నిధులను నవంబర్ లోపు పూర్తిగా ఖర్చు చేస్తామని తెలిపారు. దక్కన్ పీఠభూమి నేలల ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, ఈ పథకానికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి సీతక్క విజ్ఞప్తికి కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించారు. వచ్చే సెప్టెంబర్ 4, 5 తేదీల్లో రాజస్థాన్లోని ఉదయపూర్లో దేశవ్యాప్తంగా గ్రామీణాభివృద్ధి "చింతన్ శివిర్" జరుగనుందని, అందులో తెలంగాణ అవసరాలపై ప్రజెంటేషన్ ఇవ్వాలని సూచించారు. తెలంగాణలో అమలవుతున్న వినూత్న పథకాలను ఆ వేదికపై ప్రదర్శించాలని సూచించారు. అలాగే గ్రామీణ మహిళల ఆర్థిక బలోపేతం కోసం కేంద్రం నుంచి పూర్తిస్థాయి అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి స్పందనకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణపై కక్షగట్టిన కేంద్రం

- రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా.. పట్టించుకోవడం లేదు
- ఎరువులు సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే : పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః తెలంగాణ రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా పట్టించుకోవడం లేదు. కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారు. రైతులకు జవాబు చెప్పాల్సిన బాధ్యత బండి సంజయ్పై ఉంది. ఎరువుల విషయంలో రైతుల్లో భయాందోళనలు సృష్టించి భారత రాష్ట్ర సమితి నేతలు రాక్షసానందం పొందుతున్నారు. రైతులకు అవసరమైన ఎరువుల్లో 60 శాతం మాత్రమే కేంద్రం నుంచి వచ్చింది. అందువల్లే కొంత ఇబ్బంది కలుగుతోంది. రాష్ట్రం నుంచి ఏదైనా సమస్య వస్తే బాధ్యత వహించడానికి మేం సిద్ధంగా ఉన్నాం" అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

# సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలి

### కేంద్ర ప్రభుత్వానికి సీనియర్ జర్నలిస్టుల ఫెడరేషన్ డిమాండ్

తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః దేశవ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలని సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ జే ఎఫ్ఐ) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కేరళలోని తిరవనంతపురంలో జరిగిన మూడు రోజుల సీనియర్ జర్నలిస్టుల జాతీయ సమావేశాల్లో సీనియర్ జర్నలిస్టుల సమస్యలపై చర్చించిన తర్వాత పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల సీనియర్ జర్నలిస్టులతో ఏర్పడిన "సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా"(ఎస్ జే ఎఫ్ఐ) తీర్మానాలు చేసి ఆమోదించడం జరిగింది. దేశవ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టుల పరిస్థితి దుర్బలంగా, అనిశ్చితంగా ఉందని, చాలా రాష్ట్రాల్లో, జర్నలిజం వృత్తి నుంచి పదవీ విరమణ చేసిన జర్నలిస్టులు వివిధ అనారోగ్యాలు, కుటుంబ ఆర్థిక భారాలు, ఒంటరితనం వంటి అనేక సమస్యల మధ్య తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని సమావేశంలో పలువురు వక్తలు పేర్కొన్నారు. సరైన ఆదాయం లేకపోవడంతో ప్రాథమిక అవసరాలను తీర్చుకోవడం సవాలుగా మారిందని, చాలా మంది విషయంలో స్వీయ, జీవిత భాగస్వామి వైద్య ఖర్చులు భరించలేనంత ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఈ తీవ్రమైన పరిస్థితిని చాలా అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని, అందువల్ల సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈ మొదటి జాతీయ సమావేశం దేశవ్యాప్తంగా అర్హత కలిగిన సీనియర్ జర్నలిస్టులందరినీ కవర్ చేసే జాతీయ పెన్షన్ పథకాన్ని అత్యవసరంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. ప్రస్తుత తరం సీనియర్ జర్నలిస్టులు ఎటువంటి నిర్దిష్ట ఆదాయాన్ని సంపాదించనందున, పెన్షన్ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాలని, భారత ప్రభుత్వం ప్రకటనల ద్వారా మీడియా సంస్థలకు భారీగా మద్దతు ఇస్తుందని, ప్రకటన చెల్లింపులో నిర్దిష్ట శాతాన్ని సంక్షేమ పథకానికి కేటాయించవచ్చని సమావేశం సూచించింది. వృత్తి నుండి పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు ప్రతిపాదిత జాతీయ పెన్షన్ పథకాన్ని దోహదపడేలా ప్రభుత్వం జర్నలిస్టు సంఘాలతో సంప్రదింపులు జరపాలని, సీనియర్ జర్నలిస్టులు నిర్ణయించి కోరితే తప్ప, ప్రతిపాదిత జాతీయ పెన్షన్ పథకం వివిధ రాష్ట్రాల్లో ప్రస్తుతం అమలులో ఉన్న పెన్షన్ పథకాలను అమలు చేయకూడదని సమావేశం అభిప్రాయపడింది. జాతీయ పెన్షన్ పథకంపై సంప్రదింపులు ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎస్ జే ఎఫ్ఐ, వివిధ వర్కింగ్ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. అదేవిధంగా సీనియర్ జర్నలిస్టుల



వైద్య ఆరోగ్య సంరక్షణను దృష్టిలో పెట్టుకొని వీరిని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్ ఎస్)లో చేర్చాలని సమావేశం డిమాండ్ చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు ఇతర విభాగాల వారికి ఇస్తున్న సబ్సిడీ ఆరోగ్య బీమా పథకంలో సీనియర్ జర్నలిస్టులను చేర్చాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. దేశవ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టులు చాలా కాలంగా రైళ్లలో పొందుతున్న రాయితీ ప్రయాణ సదుపాయాన్ని కేంద్ర ప్రభుత్వం 2020లో తొలగించిందని, దీని వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, రాయితీ ప్రయాణాన్ని వెంటనే పునరుద్ధరించాలని సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానించింది.

# మాదాపూర్‌లో ఆక్రమణల తొలగింపు

### రూ.400 కోట్ల ఆస్తిని కాపాడిన హైడ్రా



తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మాదాపూర్ ప్రాంతంలోని జూబ్లీ ఎన్క్లేవ్లో పార్కులతో పాటు రహదారులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. 22.20 ఎకరాల్లో సుమారు 100 ప్లాట్లతో అనుమతి పొందిన ఈ లేఔట్లో 4 పార్కులుండగా 2 కబ్జా(దాదాపు 8,500 గజాలు)కు గురయ్యాయి. అలాగే 5 వేల గజాల మేర రోడ్డు కూడా కబ్జాకు గురైంది. వీటికి తోడు.. 300ల గజాల ప్రభుత్వ స్థలంలో అక్రమంగా వెలిసిన హోటల్ షెడ్డును కూడా హైడ్రా తొలగించింది. ఇలా మొత్తం 16000 గజాల స్థలాన్ని హైడ్రా కాపాడింది. దీని విలువ సుమారు రూ.400 కోట్ల వరకు ఉంటుంది. 1995లో అనుమతి పొందిన ఈ లేఔట్ను 2006లో ప్రభుత్వం రెగ్యులరైజ్ కూడా చేసింది. ఈ లేఔట్ ప్రకారం జీహెచ్ఎంసీకి గిఫ్ట్ డీడ్ చేసిన పార్కులను జైహింద్రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారంటూ జూబ్లీ ఎన్క్లేవ్ లేఔట్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీనిపై క్షేత్రస్థాయిలో విచారించిన హైడ్రా అధికారులు కబ్జాలు వాస్తవమే అని నిర్ధరించుకున్నారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు వాటిని గురువారం తొలగించారు. వెనువెంటనే పార్కు స్థలాన్ని హైడ్రా కాపాడినట్టు సూచిస్తూ బోర్డులు కూడా పెట్టారు. పార్కులు, ప్రభుత్వ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. కబ్జాకు పాల్పడ్డవారిపై పోలీసు కేసులు పెడుతున్నట్టు హైడ్రా అధికారులు తెలిపారు. హైటెక్ సిటీ నుంచి కొండాపూర్ రహదారికి ఆనుకొని మెటల్ చార్మినార్కు ఎదురుగా సుమారు 300 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి.. అనుమతి లేకుండా హోటల్ నిర్మించి అద్దెలను జైహింద్రెడ్డి పొందుతున్నాడని జూబ్లీ ఎన్క్లేవ్ ప్రతినిధులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే స్థలంలో భారీ ప్రకటనల హోర్డింగ్ కూడా పెట్టి రెండింటి ద్వారా నెలకు రూ.4 లక్షల వరకూ ఆదాయం పొందుతున్నాడని తెలిపారు. ప్రభుత్వ స్థలంలో హోటల్ను నిర్మించి అద్దె వసూలు చేస్తున్న వైనంపై గతంలో జీహెచ్ఎంసీ నోటీసులు కూడా ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. 2006లో రెగ్యులరైజ్ అయిన లే ఔట్ అక్కడి ప్లాట్ యజమానులకు తెలియకుండా తర్వాత ఎలా రద్దవుతుందని వాపోయారు. యూఎల్సీ ల్యాండ్ అయితే ప్రభుత్వానికి చెందుతుందని.. మధ్యలో జైహింద్రెడ్డిది ఎలా అవుతుందని ఎన్క్లేవ్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆయనపై చాలావరకు ల్యాండ్ గ్రాబింగ్ కేసులున్నాయని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. దీంతో హైడ్రా గురువారం ఆక్రమణలను కూల్చివేసింది.

# కాళేశ్వరం నివేదిక

- హై కోర్టులో వాడివేడిగా వాదనలు
- కమిషన్ రిపోర్టును రద్దు చేయాలని కేసీఆర్, హరీష్ రావు పిటిషన్లు
- రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారణ
- నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్‌లో పెట్టారా..? పిటిషనర్లకు 8బి కింద నోటీసులు ఇచ్చారా లేదా..?
- కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని ఏజీని ప్రశ్నించిన హైకోర్టు
- అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్ పై విచారణ చేపట్టవద్దు
- కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ధర్మాసనాన్ని కోరిన ఏజీ

తదుపరి విచారణ నేటికి వాయిదా



తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్లో పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరపున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీశ్రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీశ్రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని కేసీఆర్, హరీశ్రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్లో సుందరం తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్లో వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్ని ప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయ వాది తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయ వాది స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులో సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీశ్ రావుకు అందించలేదన్న న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీశ్రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్టు సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయ పడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని ఏజీని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్ లో పెట్టారా..? పిటిషనర్లకు 8బి కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హై కోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు. సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్బేడీ కేస్కి ఈ కేస్కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు. రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమైన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినేట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినేట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినేట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు??? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా?? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.

# నాపైనే కక్షకట్టారు

### కుట్రలకు పాల్పడే వారిని బయటపెట్టాలని కోరడం తప్పా
### ఎమ్మెల్సీ కవిత బహిరంగ లేఖ



తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః సింగరేణి బొగ్గు గని కార్మికులకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత బహిరంగ లేఖ రాశారు. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్కు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల చట్టాలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారన్నారు. రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగింది. సింగరేణి కార్మికుల కోసం పోరాడుతుంటే నాపై కుట్ర పన్నుతున్నారు. భారత రాష్ట్ర సమితిలో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసు. నా తండ్రికి రాసిన లేఖను నేను అమెరికా వెళ్లినప్పుడు లీక్ చేశారు. నాపై కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలని కోరితే.. నాపైనే కక్షకట్టారు. ఆ కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధింపులకు గురి చేస్తున్నారు. నేను అమెరికాలో ఉన్న సమయంలోనే గౌరవ అధ్యక్ష ఎన్నిక జరిగింది. చట్టవిరుద్ధంగా టీబీజీకేఎస్ సమావేశం నిర్వహించి ఎన్నుకున్నారు" అని కవిత తెలిపారు.

# 100 మంది ట్రాఫిక్ మార్షల్స్ విధులు

- బైక్‌లకు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్
- 50 ట్రాఫిక్ పెట్రోలింగ్ బైక్‌లను ప్రారంభించిన సీపీ సీవీ ఆనంద్ .. !



తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో 50 ట్రాఫిక్ పెట్రోలింగ్ బైక్లను హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ప్రారంభించారు. సెక్యూరిటీ కౌన్సిల్స్ ఆధ్వర్యంలో 100 మంది ట్రాఫిక్ మార్షల్స్ విధులు నిర్వర్తించనున్నారు. ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్ను బలోపేతం చేయడానికి వంద మంది మార్షల్లకు 50 బైక్లను సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పాటు చేసింది. పబ్లిక్, ప్రైవేట్ పార్ట్నర్ షిప్లో భాగంగా ట్రాఫిక్ని క్రమబద్ధీకరించడంతో పాటు వాహనాలు సజావుగా, సాఫీగా వెళ్లేందుకు ట్రాఫిక్ పెట్రోలింగ్ బైకులు సహకరించనున్నాయి. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్లో వాహనాలను అందించడం ద్వారా ఇంకా మంచి సర్వీసు అందించగలుగుతాం అని సీవీ ఆనంద్ ధీమా వ్యక్తం చేశారు. 'ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్ని వాహనాలు ఇచ్చినా పోలీస్ శాఖకు సరిపోవు. అందుకే పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్లో వాహనాలను అందించడం ద్వారా ఇంకా మంచిగా సర్వీసు అందించగలుగుతాం. నగరంలో 650 జంక్షన్లు ఉన్నాయి. రోజు రోజుకు హైదరాబాద్లో వాహనాలు రద్దీ పెరుగుతుంది. నగరంలో గంటకు 18 కిమి వేగం నుంచి 23 కిమి వరకు పెరిగింది. దేశంలోనే మొదటిసారి ట్రాన్స్జెండర్లను ట్రాఫిక్లో నియమించాము. జీహెచ్ఎంసీతో పాటు ఇతర శాఖల్లోనూ రాబోయే రోజుల్లో ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పించడం కోసం చర్యలు చేపడుతుంది ప్రభుత్వం. ట్రాఫిక్ మార్షల్స్ సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్సైలు పర్యవేక్షణలో పనిచేస్తారు. ట్రాఫిక్ మార్షల్స్కు చాలా ఆలోచించి చర్చించిన తరువాతే ట్రాఫిక్ సిబ్బంది డ్రెస్లను ఇచ్చాము' అని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ చెప్పారు.

# లోక్‌సభలో పెట్టిన బిల్లుతో దోచుకున్నవారికి బాధ

- రాజకీయాల్లో ఆరోపణలు వస్తే స్వచ్ఛందంగా పదవి నుంచి తప్పుకుంటా
- భవిష్యత్తులో 3 రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటమి తప్పదు : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః రాజకీయాల్లో ఆరోపణలు వచ్చినప్పుడు స్వచ్ఛందంగా పదవి నుంచి వైదొలగాలని కేంద్ర మంత్రి కిషన్రెడ్డి తెలిపారు. ఆరోపణలతో జైలుకు వెళ్తే పదవి నుంచి వైదొలగాలన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరవింద్ కేజ్రీవాల్ 6 నెలలుగా పైగా జైలులో ఉన్నప్పుడు అక్కడే అధికారులతో రివ్యూ మీటింగ్లు పెట్టారని విమర్శించారు. జైలు నుంచే పాలన చేసి.. ప్రభుత్వ యంత్రాంగాన్ని భ్రష్టు పట్టించారన్నారు. తమిళనాడులో మంత్రి సెంథిల్ బాలాజీ జైలుకెళ్లినా రాజీనామా చేయలేదని తెలిపారు. ప్రభుత్వాలను కాపాడే నేతలు, పార్టీలకు నైతిక విలువలు అవసరమని పేర్కొన్నారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా



సమావేశంలో ఆయన మాట్లాడుతూ. "కొందరు నాయకులు బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం నైతిక విలువలను కాపాడేందుకు రాజ్యాంగ సవరణ తీసుకువస్తోంది. ఇందు కోసం లోక్సభలో బిల్లు పెట్టాం. దీన్ని ఏకపక్షంగా తీసుకురావాలని అనుకోవడంలేదు. జేపీసీ ద్వారా దేశంలోని ప్రజలు, మేధావులు, విద్యావంతులు, రాజ్యాంగ నిపుణులు, న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నాం. లోక్సభలో పెట్టిన బిల్లు వల్ల దోచుకున్న వారికి కొంత బాధ కలుగుతోంది. కాంగ్రెస్ పార్టీకి ఎందుకు బాధ కలుగుతుందో అర్థం కావడం లేదు. భవిష్యత్తులో జరిగే 3 రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరంగా ఓటమి చెందుతుంది" అని కిషన్రెడ్డి అన్నారు.

# కేబుల్స్ కట్ చేయాల్సి వస్తోంది

- సెంట్రల్ హైదరాబాద్ పరిధిలోనే విద్యుత్ షాక్ ఘటనలు
- టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ విచారం



తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: విద్యుత్ షాక్ ఘటనలు సెంట్రల్ హైదరాబాద్ పరిధిలోనే చోటు చేసుకుంటున్నాయని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ విచారం వ్యక్తం చేశారు. విద్యుత్ షాక్తో ఏడుగురు చనిపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్లో సీఎండీ ముషారప్ అలీ మాట్లాడుతూ.. టీవీ కేబుల్స్, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ రెగ్యులర్గా కరెంట్ వైర్లకు దగ్గరగా పెట్టడంతో వర్షా కాలంలో ఇబ్బందులు తలెత్తే.. ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ అంశంపై గ్రేటర్ పరిధిలోని కేబుల్ ఆపరేటర్లో చాల సార్లు సమావేశం ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయినా వాళ్ళు మారడం లేదన్నారు. అందువల్లే కేబుల్స్ కట్ చేయాల్సి వస్తుందని స్పష్టం చేశారు. టీజీఎస్పీడీసీఎల్ సూచించిన ప్రమాణాల ప్రకారం కేబుల్ వైర్లు, సర్వీస్ ప్రొవైడర్లను వాడడం లేదన్నారు. ప్రస్తుతం వర్ష కాలంలో సాధ్యమైనంత వరకు జాగ్రత్తగా ఉండాలంటూ నగర వాసులకు ఆయన కీలక సూచన చేశారు. కేబుల్స్ కట్ చేయడం వల్ల ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయం చూడాలని ఇప్పటికే కేబుల్స్ ఆపరేటర్లకు సూచించామన్నారు. అయితే కేబుల్స్ కట్ చేయడంపై తెలంగాణ హైకోర్టు కొన్ని కీలక సూచనలు చేసింది.. ఆ క్రమంలో కోర్టు వివరణ ఇచ్చిన తర్వాత.. తదుపరి యాక్షన్ ఉంటుందని సీఎండీ ముషారఫ్ అలీ వెల్లడించారు. కృష్ణాష్టమి సందర్భంగా హైదరాబాద్లోని రామాంతాపుర్లో భక్తులు యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో కరెంట్ షాక్ తగిలి ఆరుగురు యువకులు మరణించారు. అలాగే మరో ప్రాంతాల్లో కరెంట్ షాక్ తగిలి మరో ఇద్దరు మరణించారు. అలాగే వినాయకుడి విగ్రహం తీసుకు వెళ్తూ మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో విద్యుత్ స్తంభాలకు ఉన్న ఇంటర్నెట్ కేబుళ్లను తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించింది. దీంతో నగరంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ దీపాలకు ఉన్న కేబుల్ వైర్లను తొలగించారు. దీంతో ప్రభుత్వ చర్యలను కేబుల్ ఆపరేటర్లు ఖండించారు. ఆ క్రమంలో టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీతో కేబుల్ ఆపరేటర్లు బుధవారం సమావేశమయ్యారు. వీరి మధ్య జరిగిన చర్చలు సఫలమైనట్లు వార్త కథనాలు వెల్లడించిన విషయం విదితమే.

# నిరుద్యోగులకు రేవంత్ సర్కార్ తీపికబురు

### సీసీఎల్ ఏలో 217 పోస్టులు.. త్వరలో నోటిఫికేషన్




తెలంగాణ బ్యూరో్రప్రతినిధిఃనిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించింది. సీసీఎల్ ఏలో 217 పోస్టులను మంజూరు చేసింది రేవంత్ సర్కార్. కొత్త 15 రెవెన్యూ మండలల్లో 189 పోస్టులను భర్తీ చేయనున్నారు. కొత్తగా ఏర్పడిన 2 రెవెన్యూ డివిజన్ల కోసం 28 పోస్టులు మంజూరు చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది తెలంగాణ సర్కార్. ఈ పోస్టులను ఆదిలాబాద్ జిల్లా, మహబూబ్నగర్, వనపర్తి, కామారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, నల్గొండ, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భర్తీ చేయనున్నారు. భర్తీ చేసేందుకు ప్రభుత్వం త్వరలో నోటిఫికేషన్ ఇవ్వనుంది.

# శ్రీశైలంలో కుట్రలు
# ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్రెడ్డి వ్యవహారంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులపై దాడి చేసిన రాజశేఖర్రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారని.. ఈ విషయం చాలా మంచిదేనని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులపైన దాడి చేస్తే కఠిన చర్యలు ఉంటాయనే మంచి సందేశాన్ని పవన్ కళ్యాణ్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే రాజాసింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు. శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని కాపాడే బాధ్యత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్పైన కూడా ఉంటుందని రాజాసింగ్ సూచించారు. శ్రీశైలం జ్యోతిర్లింగాన్ని దర్శించుకోవడానికి యావత్ భారతదేశం నుంచి భక్తులు చాలామంది వస్తారని.. కానీ దురదృష్టం ఏంటంటే గతంలో రాజకీయ పార్టీల నేతలు కొన్ని పాపాలు అక్కడ చేశారని గుర్తుచేశారు.

శ్రీశైలం చాలా పెద్ద పవిత్ర స్థలం, కానీ ఈ పవిత్ర స్థలాన్ని అపవిత్రం చేయడానికి కుట్రలు చాలాకాలంగా జరుగుతున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వాలు తమ ఓటు బ్యాంకును పెంచుకోవడానికి ముస్లింలను, క్రైస్తవులను శ్రీశైలం పవిత్ర ప్రాంతంలో స్థిరపరిచాయని షాకింగ్ కామెంట్స్ చేశారు రాజాసింగ్. శ్రీశైలం పవిత్ర ప్రాంతంలోని దాదాపు అన్ని దుకాణాలను ముస్లింలు, క్రైస్తవులు ఆక్రమించారని రాజాసింగ్ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ఈ విషయం తెలుసా.. లేదా? వారికి తెలిస్తే, మీరు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మన పవిత్ర స్థలాన్ని అపవిత్రం చేయడానికి అలాంటి వ్యక్తులు శ్రీశైలం పవిత్ర స్థలాన్ని పాములా ఎందుకు ఆక్రమించారు? వారిని అక్కడి నుంచి ఎందుకు తొలగించడం లేదని నిలదీశారు. గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు పేరుతో తప్పు చేశాయని విమర్శించారు.

ఈ సమస్యను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిచంద్రబాబు, పవన్ కళ్యాణ్ పరిష్కరించాలని అభ్యర్థిస్తున్నానని అన్నారు. దయచేసి ఇక్కడ కూడా అదే తప్పు చేయొద్దని సూచించారు. శ్రీశైలం పవిత్ర స్థలాన్ని ఆక్రమించిన వారందరినీ, ఇతర మతాల వారిని వెంటనే సున్నిపెంట ప్రాంతానికి బదిలీ చేయాలని ఎమ్మెల్యే రాజాసింగ్ కోరారు.



# త్వరలోనే బుల్లెట్ రైళ్ల పరుగులు!

## హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు ఎలైన్మెంట్లపై కసరత్తు

## 3 గంటల్లోనే ఆయా నగరాలకు చేరుకునేలా ప్రాజెక్టు డిజైన్

## హైదరాబాద్-ముంబయి డీపీఆర్ రైల్వే బోర్డు వద్దకు

**భారత రైల్వే వ్యవస్థలో గత కొంత కాలంగా జరిగిన విప్లవాత్మక మార్పులు దేశవ్యాప్తంగా సంచలనం కలిగిస్తున్నాయి. ప్రస్తుతానికి అత్యాధునిక రైళ్లు, టెక్నాలజీ ఆధారిత ప్రయాణ పద్ధతులు ప్రవేశపెట్టబడటంతో, రైల్ ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా, వేగవంతంగా మారుస్తున్నాయి. దేశంలోని ప్రధాన నగరాలు మరియు రాష్ట్రాల మధ్య అనేక ప్రాజెక్టులు ఉద్దీపన ఏర్పడుతున్నాయి. ఇందుకు ఒక ఉదాహరణగా, "వందే భారత్," "హై స్పీడ్ రైల్," మరియు "మెట్రో రైళ్లు" ఉన్నాయి. ఇవి ప్రజలకు ఒక కొత్త విధానంలో ప్రయాణ అనుభవాన్ని అందిస్తున్నాయి.**

వచ్చే ఏడాది భారత్లో బుల్లెట్ ట్రైన్ ట్రయల్ రన్ నిర్వహించేలా వాయు వేగంతో పనులు చేస్తుంది రైల్వేశాఖ. బుల్లెట్ ట్రైన్ ముంబై-అహ్మదాబాద్ కారిడార్ పొడవు 508 కిలోమీటర్లు. ఇందులో 310 కిలోమీటర్ల వయాడక్ట నిర్మాణం పూర్తయింది. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో కీలకంగా మారిన 21 కిలోమీటర్ల అండర్ వాటర్ టన్నెల్ కూడా పూర్తి చేశారు అధికారులు. దీంతో ఈ ప్రాజెక్టులో మేజర్ మైల్ స్టోన్ సాధించినట్లైంది. ఇక ట్రాక్ నిర్మాణం, ఎలక్ట్రికల్ వర్క్, స్టేషన్స్, బ్రిడ్జిల నిర్మాణం వేగంగా పూర్తి చేస్తున్నారు. 15 రివర్ బ్రిడ్జిల నిర్మాణం ఇప్పటికే పూర్తయిందన్నారు అధికారులు. మరో 4 పూర్తి దశలో ఉన్నాయని తెలిపారు. మొత్తం 12 స్టేషన్లలో 5 కంప్లీట్ అవ్వగా.. మరో మూడు పూర్తి దశకు చేరుకున్నాయి. బాంద్రా కుర్లా కాంప్లెక్స్ దగ్గర నిర్మించే స్టేషన్ ఇంజినీరింగ్ మార్వెల్గా చెబుతున్నారు. భూమికి 32మీటర్ల లోతులో ఈ స్టేషన్ నిర్మాణం ఉండబోతుందని అధికారులు చెబుతున్నారు.

### హైదరాబాద్నుంచి బుల్లెట్ రైలు

హైదరాబాద్ నుంచి బుల్లెట్ రైలు సదుపాయం కల్పించేందుకు కార్యాచరణ వేగవంతం అవుతోంది. ఈ సదుపాయం పొరుగు రాష్ట్రాల్లోని మెట్రో నగరాలకు కలుపుతూ వెళ్లనుంది. ఇప్పటికే హైదరాబాద్-ముంబయి హైస్పీడ్ మార్గం డీపీఆర్ సిద్ధమై రైల్వే బోర్డుకు చేరింది. అలాగే హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ మీదుగా చెన్నై, బెంగుళూరులకు వేర్వేరుగా రెండు హైస్పీడ్ రైలు కారిడార్ల తుది సర్వే ఎలైన్మెంట్కు కసరత్తు జరుగుతోంది. ఈ బుల్లెట్ రైలు మార్గాల్ని గంటకు గరిష్ఠంగా 350 కి.మీ, సగటున 250 కి.మీ. వేగంతో ప్రయాణించేలా డిజైన్ చేస్తున్నారు.

> **దేశవ్యాప్తంగా బుల్లెట్ రైలు ప్రాజెక్టులు**
>
> భారతదేశం అనేక ప్రధాన నగరాలకు బుల్లెట్ రైలు ప్రవేశపెట్టే ప్రయత్నం చేస్తోంది. దీని వల్ల వాణిజ్యం, పారిశ్రామిక వికాసం, మరియు పర్యాటకుల రవాణా మరింత సులభమవుతుంది.

### మూడు వైపులా మొత్తం 580 కి.మీ దూరం :

హైదరాబాద్-ముంబయి హైస్పీడ్ కారిడార్ డీపీఆర్లో మొత్తం 11 స్టేషన్లను ప్రతిపాదించగా, రాష్ట్రంలో సుమారు 170 కి.మీ. పరిధిలో ఉంటుంది. రాష్ట్రంలో రెండు స్టేషన్లు హైదరాబాద్, జహీరాబాద్ ఉన్నాయి. కేంద్ర కేబినెట్ కమిటీ ఆన్ ఎకనామిక్ ఎఫైర్స్ ఆమోదించిన తర్వాత భూసేకరణ, నిధుల మంజూరు వంటి ప్రక్రియలను మొదలు పెడతారు. దీనితో పాటు చెన్నై, బెంగళూరు మార్గాలను కలిపితే రాష్ట్రంలో హైస్పీడ్ కారిడార్ దూరం 580 కి.మీ.గా ఉండనుంది.

### ఎన్హెచ్ 65, నల్గొండ మీదుగా ఏదో ఒకటి :

హైదరాబాద్ వయా చెన్నై, బెంగళూరు హైస్పీడ్ కారిడార్ తుది సర్వే పనులు చేపట్టిన రైల్వే అనుబంధ రైట్స్ సంస్థ ప్రాథమికంగా ఎలైన్మెంట్లు రూపొందించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను సేకరించిన తర్వాత వాటిని ఖరారు చేస్తారు. ఈ మేరకు సర్వే సంస్థ అధికారులు కొద్ది రోజుల క్రితం తెలంగాణ ఉన్నతాధికారులతో సమావేశం అయ్యారు. ఆయా ప్రతిపాదనలపై చర్చించారు.

హైదరాబాద్ నుంచి చెన్నైకి కాజీపేట, నల్గొండ మీదుగా రెండు పాత రైల్వే మార్గాలు ఉన్నాయి. అలాగే హైదరాబాద్-విజయవాడ మధ్య జాతీయ రహదారి 65 కూడా ఉంది. ఈ మూడు మార్గాలపై ప్రాథమికంగా చర్చించినట్లు, కాజీపేట మీదుగా అయితే దూరం ఎక్కువ అవుతుందన్న అభిప్రాయం వ్యక్తం అయినట్లు తెలిసింది. ఈ లైన్ను జాతీయ రహదారి వెంట గానీ, నల్గొండ మీదుగా గానీ రెండు మార్గాలను పరిశీలించి ఒకదాన్ని ఎంపిక చేసే అవకాశం ఉంది. ఈ హైస్పీడ్ కారిడార్ల అంశం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ను



కొద్దిరోజుల క్రితం దిల్లీలో కలిసినప్పుడు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే ముంబయి-అహ్మదాబాద్ ప్రాజెక్టు పూర్తయ్యాక హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు ప్రాజెక్టులు చేపడతామని కేంద్రమంత్రి పేర్కొన్నట్లు సమాచారం.

### కొత్త మార్గంలో గ్రీన్ఫీల్డ్ నమూనాలో నిర్మాణం :

ప్రస్తుతం హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరులకు రైలు ప్రయాణ సమయం ఇంచుమించు 12-13 గంటలు పడుతుంది. ఆయా నగరాలను మూడు గంటల్లోనే చేరుకునేలా బుల్లెట్ రైలు ప్రాజెక్టులను డిజైన్ చేస్తున్నారు. హైస్పీడ్ బుల్లెట్ రైలు కారిడార్ను పాత వాటితో సంబంధం లేకుండా పూర్తిగా కొత్త మార్గంలో గ్రీన్ఫీల్డ్ నమూనాలో నిర్మిస్తారు. ఈ మార్గంలో కేవలం బుల్లెట్ రైళ్లే నడుస్తాయి. ఈ ప్రాజెక్టులు కార్యరూపం దాలిస్తే హైదరాబాద్ నుంచి ముంబయి, చెన్నై, బెంగళూరుతో పాటు కర్నూలు, విజయవాడ, గుంటూరు నగరాలకు ప్రయాణం మరింత సులభంగా ఉంటుంది. విద్య, ఐటీ, వ్యాపారం రంగాల విస్తరణకు ఈ మార్గాలు ఉపయోగపడతాయని రైల్వే వర్గాలు భావిస్తున్నాయి.

### ఢిల్లీ-వారణాసి బుల్లెట్ రైలు

ప్రస్తుతం, భారతదేశంలో బుల్లెట్ రైలు ప్రాజెక్టు అత్యంత ప్రధానమైన ప్రాజెక్టులలో ఒకటిగా నిలిచింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసి నుండి న్యూఢిల్లీకి బుల్లెట్ రైలు ప్రవేశపెట్టడానికి సన్నాహాలు చేపట్టారు. ప్రస్తుతం 840 కిలోమీటర్ల దూరాన్ని రైల్లో ప్రయాణించడానికి దాదాపు 12 గంటలు పడుతుంది. అయితే, బుల్లెట్ రైలు అమలు చేయడం ద్వారా ఈ ప్రయాణం మూడున్నర గంటలలో పూర్తవుతుంది.

### రైలు మార్గం, స్టేషన్లు

ఈ బుల్లెట్ రైలు మార్గం హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్ నుండి ప్రారంభమై, నోయిడా సెక్టార్ 146, జెవార్ విమానాశ్రయం, మధుర, ఆగ్రా, ఎటావా, కన్నౌజ్, లక్నో, రాయ్ బరేలి, ప్రతాప్గఢ్, ప్రయాగ్రాజ్, భడోహి మీదుగా వారణాసి వద్ద మండుదిహ్ స్టేషన్కు చేరుకుంటుంది. ఈ మార్గంలో 12 స్టేషన్లు ఉన్నాయి.



వేయబడుతోంది. ఈ పనుల పూర్తయ్యాక, ప్రతిరోజూ 18 రైళ్లు నడుస్తాయని తెలుస్తోంది. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య ప్రతి 47 నిమిషాలకి ఒక బుల్లెట్ రైలు నడవనుంది.

### రైలు ప్రయాణం ఆర్థిక ప్రయోజనాలు

భారతదేశంలో బుల్లెట్ రైలు ప్రవేశపెట్టడంలో దేశవ్యాప్తంగా వాణిజ్య మరియు ఆర్థిక ప్రయోజనాలు ఉంటాయి. ముఖ్యంగా, ఉత్తరప్రదేశ్ లోని ప్రధాన నగరాలకు వారణాసి, లక్నో, ఆగ్రా వంటి నగరాలకు చేరుకోవడం సులభమవుతుంది. దీంతో రాష్ట్రంలో వ్యాపార, పారిశ్రామిక రంగాలు పెరుగుతాయి.

### ఢిల్లీ, లక్నోలో రైలు స్టేషన్ల నిర్మాణం

ఢిల్లీ లో సరాయ్ కాలే ఖాన్ వద్ద భూగర్భ స్టేషన్ నిర్మాణం జరుగుతోంది. ఇందుకు 15 కిలోమీటర్ల సొరంగం సిద్ధం చేయబడుతోంది. ఇదే సమయంలో, లక్నోలోని అవధ్ క్రాసింగ్ వద్ద బుల్లెట్ రైలు స్టేషన్ నిర్మించబడుతుంది.

### జపాన్ నుంచి బుల్లెట్ ట్రైన్స్

జపాన్ నుంచి బుల్లెట్ ట్రైన్స్ తీసుకురానుంది భారత్. వ్యూహాత్మక భాగస్వామ్యం కింద జపాన్ భారత్కు రెండు షింకన్సెన్ రైళ్లయిన %జు5, జు%3 సిరీస్లను బహుమతిగా ఇవ్వనుంది. ఇవి 2026 ప్రారంభంలో డెలివరీ చేయనున్నట్లు సంస్థ తెలిపింది. ఈ రైళ్లలో అత్యాధునిక తనిఖీ వ్యవస్థలు అమర్చబడి ఉంటాయి. ఇవి ట్రాక్ స్థితి, ఉష్ణోగ్రత, దుమ్ము నిరోధకత లాంటి సమాచారాన్ని నమోదు చేస్తాయి. ఈ డేటాను భవిష్యత్తులో మేక్ ఇన్ ఇండియా కింద రూపొందించే నెక్స్ట్ జనరేషన్ ట్రైన్స్.. 10 సిరీస్ బుల్లెట్ రైళ్ల తయారీలో ఉపయోగిస్తారు. బుల్లెట్ రైలు గంటకు 320 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించనుంది. ఈ 508 కి.మీ. పొడవైన కారిడార్లో ముంబై నుండి అహ్మదాబాద్ వరకు ప్రయాణం కేవలం 2 గంటల 7 నిమిషాల్లో పూర్తవుతుంది.



### ఆర్థిక వ్యయం, ప్రాజెక్టు పూర్తయ్యే సమయం

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన మొత్తం వ్యయం 43 వేల కోట్లు అంచనా వేయబడింది. ప్రాజెక్టు పనులు 2029 నాటికి పూర్తయిపోతాయని అంచనా

ఈ మార్గంలో థానే విరార్, వాపి, సూరత్, వడోదర వంటి నగరాలు సహా 12 స్టేషన్లు ఉంటాయి. ఈ ప్రాజెక్ట్ కోసం 2016లో భారతదేశం-జపాన్ మధ్య ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా ఆరు బుల్లెట్ రైళ్ల కారిడార్ల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుంది కేంద్రం.

**బి.వి.రమణ**
**94407 40015**



## తప్పుడు ప్రచారం



. ముంబై - అహ్మదాబాద్ మధ్య జపనీస్ బుల్లెట్ రైలు నడవదంటూ అసత్య ప్రచారం కొనసాగుతోంది.. కొన్ని వార్తా నివేదికలు, సోషల్ మీడియా పోస్టులు తప్పుదారి పట్టించే విధంగా ఉన్నాయని.. వాటిని నమ్మొద్దని.. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో తెలిపింది. "ముంబై-అహ్మదాబాద్ మార్గంలో జపనీస్ బుల్లెట్ రైలును నడపకూడదని రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయించిందని కొన్ని కథనాలు, సోషల్ మీడియా పోస్టులు పేర్కొంటున్నాయి".. ఇదంతా అబద్దం, నమ్మొద్దంటూ తన %శ% హ్యాండిల్లో పేర్కొంది.

# భారత్- పాకిస్థాన్ మ్యాచ్‌కు కేంద్రం అంగీకారం



పాకిస్థాన్తో జరిగే ఎలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనకూడదని భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు ద్వైపాక్షిక పోటీలో భాగంగా పాకిస్థాన్ జట్టు భారత్కు వచ్చేందుకు అనుమతి ఇవ్వబోమని తేల్చి చెప్పింది. అయితే అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ క్రమంలోనే త్వరలో జరగబోయే ఆసియా కప్లో భారత్ను ఆడకుండా అడ్డుకోబోమని కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు భారత్- పాకిస్థాన్ అంతర్జాతీయ మ్యాచ్లపై కొత్త విధానాన్ని ప్రటించింది. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించింది. అయితే, ఒలింపిక్ ఛార్టర్ ప్రకారం అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఇలాంటి టోర్నమెంట్లో భాగంగా పాకిస్థాన్లో పర్యటించేందుకు అనుమతి ఇస్తారా? అని ప్రశ్నించగా, అప్పటి పరిస్థితుల ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపింది.

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్తో సంబంధాలు తెంచుకోవాలన్న డిమాండ్లు పెద్ద ఎత్తున వచ్చాయి. దీంతో ఇటీవలే జరిగిన వరల్డ్ ఛాంపియన్షిప్ ఆఫ్ లెజెండ్స్లో కూడా భారత్- పాకిస్థాన్ మ్యాచ్ను జరగలేదు. ఈ పరిస్థితుల్లో ఆసియా కప్లో ఏమి జరుగుతుందన్న దానిపై క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూశారు. అయితే, తాజాగా కేంద్రం అంగీకారం తెలపడంతో భారత్- పాక్ మ్యాచ్ జరగనుంది.

**మూడుసార్లు భారత్-పాక్ మ్యాచ్?**

ఈ టోర్నీలో గ్రూప్ దశలో భారత్- పాకిస్థాన్ రెండు సార్లు తలపడే అవకాశం ఉంది. సెప్టెంబర్ 14, 21 తేదీ (గ్రూప్, సూపర్ 4 దశ)ల్లో భారత్-పాక్ మ్యాచ్ ఆడనుంది. అంతేకాకుండా నాకౌట్ దశలోనూ మరోసారి ఇరుజట్లు పోటీపడే ఛాన్స్ కూడా ఉంది. ఫలితంగా ఇరు జట్లు మూడు సార్లు ఆడే అవకాశం ఉంది. ఈ మ్యాచ్లు అన్నింటికీ దుబాయ్ స్టేడియం వేదిక కానుంది.

**ఈసారి బరిలో 8 జట్లు**

ఆసియా కప్లో టీమ్ఇండియా డిఫెండింగ్ ఛాంపియన్గా బరిలోకి దిగనుంది. అయితే, ఈ సారి టోర్నీ టీ20 ఫార్మాట్లో నిర్వహించనున్నారు. ఏసిసి షెడ్యూల్ ప్రకారం ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘానిస్థాన్, శ్రీలంక, యుఏఈఈ, ఒమన్, హాంకాంగ్ జట్లు పాల్గొననున్నాయి. కాగా, ఈ సారి ఆసియా కప్ టోర్నీకి ఆతిథ్య హక్కులు భారత్వే. కానీ, భారత్లో ఆడేందుకు పాకిస్థాన్ అంగీకరించకపోవడంతో టోర్నీని యూఏఈ వేదికగా నిర్వహించాలని నిర్ణయించారు.

# ఫుల్ సపోర్ట్ చేస్తాం

### ఒలింపిక్స్ కోసం బిడ్ వేయండి' - భారత్ కు ఆస్ట్రేలియా మద్దతు





2036 ఒలింపిక్స్ ఆతిథ్యం కోసం భారత్ బిడ్ వేయడానికి సిద్ధమవుతుండగా, ఆ దిశగా ఆస్ట్రేలియా తమ మద్దతును ప్రకటించింది. అహ్మదాబాద్ను కేంద్రంగా చేసుకుని భారత్ ఈ మహా క్రీడా సమరాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోందని సమాచారం. ఈ క్రమంలో భారత్కు కావాల్సిన సహకారం అందించేందుకు తాము ముందుంటామని ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్ వెల్లడించారు.

**భారత్కు ఆస్ట్రేలియా భరోసా**

భారీ క్రీడా సమరాల నిర్వహణలో మాకు విస్తృత అనుభవం ఉంది. భారత్తో భాగస్వామ్యం కలగాలని కోరుకుంటున్నాం. ఆస్ట్రేలియా ఇప్పటికే 2032 ఒలింపిక్స్ కోసం సిద్ధమవుతోంది. భారత్ కూడా కామన్వెల్త్, ఆసియా గేమ్స్, ఒలింపిక్స్ నిర్వహణపై అడుగులు వేస్తుండటం సంతోషకరం. అహ్మదాబాద్లోని నరేంద్ర మోదీ స్టేడియాన్ని ఆస్ట్రేలియా సంస్థ డిజైన్ చేసింది. కాబట్టి భారత్కు ఈ మహా ఈవెంట్ను నిర్వహించడంలో పెద్ద అడ్డంకులు ఉండవు" అని ఆయన అన్నారు.

**అనుభవజ్ఞుడైన ఆతిథ్య దేశం**

ఆస్ట్రేలియా ఇప్పటికే రెండుసార్లు ఒలింపిక్స్కు ఆతిథ్యం ఇచ్చింది. 1956లో మెల్బోర్న్లో, 2000లో సిడ్నీలో పోటీలు జరిగాయి. ఇక 2032 బ్రిస్బేన్ ఒలింపిక్స్ కోసం ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. అంతేకాకుండా 1982, 2006, 2018లో కామన్వెల్త్ గేమ్స్ విజయవంతంగా నిర్వహించింది. ఈ అనుభవంతో భారత్కు కావాల్సిన సాయం అందిస్తామని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. భారత్ బిడ్కు ఆస్ట్రేలియా ఇచ్చిన ఈ మద్దతు, ఇరుదేశాల సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.

**ఇండియాలో కామన్‌వెల్త్ గేమ్స్**

ఒలింపిక్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న, ఎక్కువ దేశాలు బరిలో నిలిచే కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధమవుతోంది. 2030 క్రీడలను గుజరాత్లో నిర్వహించేందుకు బిడ్ దాఖలు ఇప్పటికే వార్తలు వచ్చాయి. 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడానికి భారత ఒలింపిక్ సంఘం బిడ్కు ఆమోదం తెలిపింది. ఆగస్టు 31 గడువుకు ముందే ప్రతిపాదనలను సమర్పించాలని ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో నిర్ణయించింది.

కామన్వెల్త్ క్రీడలకు 2010లో తొలిసారి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. మరోసారి నిర్వహించాలనే ఆలోచనలో ఉన్న కేంద్ర ప్రభుత్వం, 2030లో జరిగే పోటీల కోసం ముమ్మర కసరత్తు చేస్తోంది. 2036 ఒలింపిక్ క్రీడల నిర్వహణకు ఆసక్తి కనబరుస్తున్న కేంద్రం, వాటిని కూడా గుజరాత్లోని అహ్మదాబాద్లోనే నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించింది.

అంతకుముందే కామన్వెల్త్ క్రీడల సమర్థ నిర్వహణ ద్వారా దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పాలని యత్నిస్తోందని నిపుణులు అంటున్నారు.

# కెప్టెన్‌గా సూర్య, వైస్ కెప్టెన్‌గా గిల్

### - ఆసియా కప్‌నకు భారత జట్టును ప్రకటించిన బీసీసీఐ



ఆసియా కప్ టోర్నీ కోసం భారత్ జట్టును బీసీసీఐ ప్రకటించింది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని 15 మంది సభ్యులతో కూడిన జట్టును అజిత్ అగార్కర్ నేతృత్వంలో సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. టెస్టు కెప్టెన్ శుభమన్ గిల్‌ను తిరిగి జట్టులోకి ఎంపిక చేసిన కమిటీ, అతడిని వైస్ కెప్టెన్‌గా నియమించింది. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా పురాగమనం చేయనున్నాడు. ఓపెనర్లుగా అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, రింకూ సింగ్‌లను ఎంపిక చేశారు. వికెట్ కీపర్లుగా సంజూ శాంసన్, జితేశ్‌శర్మలకు చోటు కల్పించారు. ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ చోటు దక్కించుకున్నారు. స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, కుల్దీప్‌యాదవ్‌లు ఎంపిక చేయగా బుమ్రాకు తోడుగా అర్షదీప్ సింగ్, హర్షిత్‌రాణాలు చోటు ఇచ్చారు. స్టాండ్ బై ఆటగాళ్లుగా యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, ప్రసిద్ధ్ కృష్ణ, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్‌లను ఎంపిక చేశారు. ఐపీఎల్‌లో అదరగొట్టిన శ్రేయస్ అయ్యర్‌కు సెలక్టర్లు మొండిచేయి చూపారు.

షెడ్యూలు ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 1:30కి జట్టును ప్రకటించాల్సి ఉంది. అయితే ముంబయిలో భారీ వర్షం కారణంగా విలేకరుల సమావేశం కాస్త ఆలస్యమైంది. మరోవైపు ప్రతిష్ఠాత్మక ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యూఏఈ వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్‌లు టీ20 ఫార్మాట్లో నిర్వహించనుండగా, అఫ్గానిస్థాన్, హాంకాంగ్ పోరుతో ఈ ట్రోఫీ ప్రారంభం కానుంది. టీమ్ఇండియా తన మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడనుంది.

**ఆసియా కప్ షెడ్యూల్ గ్రూప్ స్టేజ్**

9 సెప్టెంబర్: అఫ్గానిస్థాన్ - హాంకాంగ్
10 సెప్టెంబర్: భారత్ - యూఏఈ
11 సెప్టెంబర్: బంగ్లాదేశ్ - హాంకాంగ్
12 సెప్టెంబర్: పాకిస్థాన్ - ఒమన్
13 సెప్టెంబర్: బంగ్లాదేశ్ - శ్రీలంక
14 సెప్టెంబర్: భారత్ - పాకిస్థాన్
15 సెప్టెంబర్: శ్రీలంక - హాంకాంగ్
16 సెప్టెంబర్: బంగ్లాదేశ్ - అఫ్గానిస్థాన్
17 సెప్టెంబర్: పాకిస్థాన్ - యూఏఈ
18 సెప్టెంబర్: శ్రీలంక - అఫ్గానిస్థాన్
19 సెప్టెంబర్: భారత్ - ఒమన్

**సూపర్ 4**

20 సెప్టెంబర్: గ్రూప్ బి క్వాలిఫయర్ 1 -గ్రూప్ బి క్వాలిఫయర్ 2
21 సెప్టెంబర్: గ్రూప్ ఏ క్వాలిఫయర్ 1 - గ్రూప్ ఏ క్వాలిఫయర్ 2
23 సెప్టెంబర్: గ్రూప్ ఏ క్వాలిఫయర్ 1 - గ్రూప్ బి క్వాలిఫయర్ 2
24 సెప్టెంబర్: గ్రూప్ బి క్వాలిఫయర్ 1 - గ్రూప్ ఏ క్వాలిఫయర్ 2
25 సెప్టెంబర్: గ్రూప్ ఏ క్వాలిఫయర్ 2 - గ్రూప్ బి క్వాలిఫయర్ 2
26 సెప్టెంబర్: గ్రూప్ ఏ క్వాలిఫయర్ 1 - గ్రూప్ బి క్వాలిఫయర్ 1

**ఫైనల్** 28 సెప్టెంబర్ : ఫైనల్ మ్యాచ్

### టీమిండియాలో చోటు దక్కాలంటే

# బ్రోంకో టెస్టు పాస్ అవ్వాల్సిందే



భారత క్రికెట్ జట్టు ఆటగాళ్ల ఫిట్నెస్ స్థాయిలను మెరుగుపరచడానికి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కొత్త ఫిట్నెస్ పరీక్షను ప్రవేశపెట్టింది. ఈ కొత్త పరీక్ష 'బ్రోంకో టెస్ట్' అని పిలువబడే రగ్బీ ఆధారిత ఫిట్నెస్ టెస్ట్. ఆటగాళ్ల ఏరోబిక్ సామర్థ్యం, ఓర్పును పెంచడానికి రూపొందించబడింది. ఈ టెస్ట్ను ఆసియా కప్ 2025కు ముందు ఆటగాళ్లు తప్పనిసరిగా పూర్తి చేయాలని బీసీసీఐ నిర్ణయించింది.

**బ్రోంకో టెస్ట్ అంటే ఏమిటి?**

బ్రోంకో టెస్ట్ అనేది ఒక తీవ్రమైన రన్నింగ్ ఆధారిత ఫిట్నెస్ పరీక్ష. ఇది ముఖ్యంగా రగ్బీ ఆటగాళ్ల కోసం న్యూజిలాండ్లో అభివృద్ధి చేయబడింది. ఇప్పుడు క్రికెట్లోనూ ఉపయోగించబడుతోంది. ఈ పరీక్షలో ఆటగాళ్లు 20 మీటర్లు, 40 మీటర్లు, 60 మీటర్ల దూరాలకు షటిల్ రన్లు (ముందుకు వెనుకకు పరిగెత్తడం) చేయాలి. ఒక సెట్లో ఈ మూడు దూరాలను పూర్తి చేస్తే, మొత్తం 240 మీటర్లు అవుతుంది. ఆటగాళ్లు ఈ సెట్ను ఐదు సార్లు విశ్రాంతి లేకుండా పూర్తి చేయాలి. అంటే మొత్తం 1200 మీటర్లు 6 నిమిషాలలో పూర్తి చేయాలి.

**టెస్ట్ యొక్క లక్ష్యం**

ఈ టెస్ట్ ఆటగాళ్ల ఏరోబిక్ ఫిట్నెస్, వేగవంతమైన రన్నింగ్ సామర్థ్యం, మానసిక దృఢత్వాన్ని అంచనా వేస్తుంది. క్రికెట్ మ్యాచ్లలో, ముఖ్యంగా ఓపెన్ ప్లేలో పదేపదే పరిగెత్తడం, వేగంగా కదలడం అవసరమవుతుంది. దీనికి ఈ టెస్ట్ ఒక ఖచ్చితమైన బెంచ్మార్క్గా పనిచేస్తుంది. బీసీసీఐ ఈ పరీక్ష ద్వారా ఆటగాళ్ల ఫిట్నెస్ స్థాయిలను ఎలైట్ స్థాయికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# అమ్మకానికి ఆర్సీబీ ఫ్రాంచైజ్ సిద్ధం




ఐపీఎల్-2025 ట్రోఫీని గెలుచుకోవడంతో ఆర్సీబీ జట్టు సంబురాల్లో మునిగిపోయింది. తొలి కప్పు కల నెరవేరడంతో అభిమానులు కూడా ఫుల్గా సెలబ్రేట్ చేసుకున్నారు. అయితే టైటిల్ నెగ్గినప్పటి నుంచి ఆ టీమ్కు ఏదీ కలసిరావడం లేదు. విక్టరీ పరేడ్లో తొక్కిసలాట జరగడం, 11 మంది ప్రాణాలు కోల్పోవడంతో తీవ్ర విమర్శల పాలైంది ఆర్సీబీ యాజమాన్యం. ముందస్తు ప్లానింగ్ లేకుండా హడావుడిగా కార్యక్రమం నిర్వహించారంటూ ఫ్రాంచైజీపై నెట్టింట భారీ ట్రోలింగ్ నడిచింది. ఈ తరుణంలో ఆర్సీబీ ని అమ్మేస్తున్నారంటూ తాజాగా మరో విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నిజంగానే ఈ పాపులర్ ఫ్రాంచైజీని అమ్మేస్తున్నారా? ఈ జట్టుకు కొత్త ఓనర్ రానున్నారా? అసలు రాయల్ చాలెంజర్స్ బెంగళూరులో ఏం జరుగుతోంది?

ఆర్సీబీ లోని తమ వాటాను విక్రయించాలని దాని మాతృసంస్థ, బ్రిటీష్ మద్యం తయారీ దిగ్గజం డయాజియో పీఎల్సీ ఆలోచిస్తోందని తెలుస్తోంది. డయాజియో పీఎల్సీ కంపెనీతో పాటు దాని భారతీయ అనుబంధ సంస్థ అయిన యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీలో వాటాలు కలిగి ఉన్నాయి. అయితే ప్రస్తుతం టీమ్లోని తమ వాటాను పాక్షికంగా లేదా పూర్తిగా విక్రయించాలని ప్లాన్స్ చేస్తున్నాయట.

ఐపీఎల్లో పాపులర్ ఫ్రాంచైజీల్లో ఆర్సీబీ ఒకటి. ఒక్క టైటిల్ నెగ్గకపోయినా 18 ఏళ్ల పాటు తన బ్రాండ్ ఇమేజ్ను చెక్కుచెదరకుండా చూసుకుంది బెంగళూరు. ఏటికేడు అభిమాన గణాన్ని పెంచుకుంటూ పోయింది. ఈసారి కప్పు నెగ్గడంతో ఆర్సీబీ బ్రాండ్ విలువ మరింతగా పెరిగింది. ఈ జట్టు విలువ సుమారు 2 బిలియన్ డాలర్లు ఉండొచ్చని వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే తమ వాటాను విక్రయించాలని డయాజియో పీఎల్సీ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ వంటి స్పోర్టింగ్ ఈవెంట్స్లో మద్యం ప్రకటనల మీద ఆంక్షలు విధించాలని భారత సర్కారు నుంచి ఒత్తిడి రావడం కూడా వాటా విక్రయ ఆలోచనలకు ఓ కారణమని సమాచారం. దీనికి తోడు ఈ కంపెనీకి అతిపెద్ద మార్కెట్ అయిన యూఎస్లో ప్రీమియం మద్యం అమ్మకాలు తగ్గుముఖం పట్టాయి. దీంతో వ్యయ నియంత్రణలో భాగంగా ఈ దిశగా డయాజియో ఆలోచన చేసి ఉండొచ్చని వినిపిస్తోంది.

# రోహిత్ గౌరవంగా తప్పుకుంటే బెటర్



సెప్టెంబర్ 9వ తేదీన ఆరంభం కానున్న ఆసియా కప్ 2025లో ఆడబోయే భారత జట్టుపై అప్పుడే అసహనం, అసంతృప్తి చెలరేగింది. ఈ జట్టులో ఇద్దరు టీ20 స్పెషలిస్టులకు చోటు దక్కకపోవడమే దీనికి కారణం. ఉద్దేశపూరకంగానే వారిని ఎంపిక చేయలేదనే వాదనలు మొదలయ్యాయి. మొత్తం 15 మంది సభ్యులతో కూడిన జట్టును బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, టీమిండియా టీ20 ఫార్మట్ కేప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మంగళవారం వెల్లడించిన విషయం తెలిసిందే. టెస్ట్ ఫార్మట్ కేప్టెన్ శుభ్మన్ గిల్ కు వైస్ కేప్టెన్సీ బాధ్యత అప్పగించారు. జస్ప్రీత్ బుమ్రా రీఎంట్రీ ఇచ్చాడు.

ఈ జట్టులో- యశస్వి జైస్వాల్, శ్రేయాస్ అయ్యర్ కు చోటు దక్కకపోవడం చర్చనీయాంశమౌతోంది. టీ20 ఫార్మట్ లో సాగే ఐపీఎల్ మ్యాచ్ లల్లో ఆడిన అపారమైన అనుభవం ఉన్నప్పటికీ వారిద్దరినీ ఎంపిక చేయపోవడం పట్ల మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్, క్రిష్ణమాచారి శ్రీకాంత్ వంటి లెజెండరీ ప్లేయర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోన్నారు. బీసీసీఐ నిర్ణయాలపై మండిపడుతున్నారు.శ్రేయాస్ అయ్యర్, జైస్వాల్ ను జట్టులోకి తీసుకోకపోవడం దురదృష్టకరమని, వారిద్దరికీ తీవ్ర అన్యాయం జరిగిందని వ్యాఖ్యానించాడు. జట్టు సెలెక్షన్ అనేది థ్యాంక్స్ లెస్ జాబ్ గా మారిందని విమర్శించాడు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో సభ్యుడైన జైస్వాల్ ను తొలగించి శుభ్మన్ గిల్ను జట్టులోకి తీసుకువచ్చారని, అది సంతోషకరమే అయినప్పటికీ.. శ్రేయాస్, జైస్వాల్ ను పక్కనపెట్టడం సరికాదని అన్నాడు.

ఈ పరిస్థితుల మధ్య బీసీసీఐ కీలక ప్రతిపాదనలను తెర మీదికి తీసుకొచ్చింది. వన్డే ఫార్మట్ కు శ్రేయాస్ అయ్యర్ ను కేప్టెన్ గా నియమించాలని భావిస్తోంది. ప్రస్తుత కేప్టెన్ రోహిత్ శర్మను తొలగించి.. అతని స్థానంలో అయ్యర్ కు కేప్టెన్సీ పగ్గాలను ఇవ్వాలనే అంశంపై చర్చిస్తోన్నట్లు సమాచారం.

అదే సమయంలో టీ20 ఫార్మట్ కేప్టెన్సీలో కూడా భారీ మార్పులు చేర్పులు చేయడానికి బీసీసీఐ రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పుడున్న సూర్యకుమార్ యాదవ్ ను తొలగించి అతని స్థానంలో వైస్ కెప్టెన్ శుభ్ మన్ గిల్ కు ఆ బాధ్యతలను అప్పగించడం దాదాపు ఖాయమైందని అంటున్నారు. ఆసియా కప్ 2025 తర్వాత ఈ మార్పు ఉండొచ్చు.

మూడు ఫార్మట్లకు ఇద్దరే కేప్టెన్లు ఉండాలని బీసీసీఐ భావిస్తోంది. ప్రస్తుతం వన్డేలకు రోహిత్ శర్మ, టీ20కి సూర్యకుమార్ యాదవ్, టెస్ట్ ఫార్మట్ కు శుభ్ మన్ గిల్ నాయకత్వాన్ని వహిస్తోన్న విషయం తెలిసిందే. గిల్ కు టెస్టులతో పాటు టీ20 ఫార్మట్ సారథ్య బాధ్యతలను కూడా అప్పగించాలని బీసీసీఐ యోచిస్తోంది. ఈ క్రమంలోనే ఈ మార్పులకు తెర తీసినట్లు చెబుతున్నారు.ఈ ప్రతిపాదనలపై రోహిత్ శర్మ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తోన్నారు. రోహిత్ శర్మను తప్పించే ప్రయత్నాలను విరమించుకోవాలని తేల్చి చెబుతున్నారు.%INDIA NEEDS CAPTAIN ROHIT అనే ట్యాగ్ కింద వేల సంఖ్యలో పోస్టులు పెడుతున్నారు. దీంతో ఈ పదం ట్రెండింగ్ అవుతోంది. 75 వేలకు పైగా పోస్టులు పడ్డాయంటే అభిమానులు ఏ రేంజ్ లో దీన్ని వ్యతిరేకిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

suryachitramagazine@gmail.com

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
22 ఆగస్ట్ 2025



# సూర్య సినిమా

## పవన్ కేసరి, కావ్యా కళ్యాణ్ రామ్ జంటగా టి.డి.ఆర్ ప్రొడక్షన్ నెంబర్.1 ప్రారంభం



టి.డి.ఆర్ సినిమాస్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్.1 గా కుంచం శంకర్ దర్శకత్వంలో తలారి దినకరణ్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ముహూర్తపు సన్నివేశానికి రామ్ అబ్బరాజు క్లాప్ నివ్వగా, ప్రశాంత్ కుమార్ దిమ్మెల కెమెరా స్విచాన్ చేసి గౌరవ దర్శకత్వం వహించారు. రామ్ అబ్బరాజు, ప్రశాంత్ దిమ్మెల, అడిదాల విజయ్‌పాల్ రెడ్డి స్క్రిప్ట్ అందించారు. పవన్ కేసరి, కావ్యా కళ్యాణ్ రామ్ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ సంగీతాన్ని అందించనుండగా.. కెమెరామెన్‌గా సాయి పని చేయనున్నారు. ఇక ఈ మూవీ ప్రారంభోత్సవం సందర్భంగా... హీరో పవన్ కేసరి మాట్లాడుతూలి .. 'నా బాల్య స్నేహితుడు సన్నీ స్థాపించిన ఈ బ్యానర్ మీద సినిమాను చేస్తుండటం ఆనందంగా ఉంది. కావ్య ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్నారు. విజయ్ అన్న మంచి సంగీతాన్ని ఇవ్వబోతోన్నారు. డీఓపీ సాయితో మంచి బాండింగ్ ఏర్పడింది. హీరోయిన్ కావ్యా కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ.. 'టి.డి.ఆర్ సినిమాస్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్.1 చిత్రంలో నేను హీరోయిన్‌గా నటిస్తున్నాను. దర్శక, నిర్మాతలు ఎంతో ప్యాషన్‌తో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. మా టీంలో ఇప్పటికే విజయ్ గారు మంచి ట్యూన్స్ ఇచ్చారు. ఓ మంచి చిత్రాన్ని ఆడియెన్స్ ముందుకు తీసుకు వస్తున్నామ'ని అన్నారు.

## 'అర్జున్ చక్రవర్తి' ఎమోషనల్‌గా గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది

విజయ రామరాజు టైటిల్ రోల్ పోషించిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాని నిర్మాత శ్రీని గుబ్బల నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమాకు 46 ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వచ్చాయి. ఇటీవలే రిలీజైన టీజర్, సాంగ్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. ఆద్యంతం ఆకట్టుకున్న ట్రైలర్ సినిమాపై అంచనాలని పెంచింది. డైరెక్టర్ విక్రాంత్ రుద్ర మాట్లాడుతూ..అర్జున్ చక్రవర్తి కేవలం సినిమా మాత్రమే కాదు నా తొమ్మిది సంవత్సరాల కల. మా టీమ్ అంతా ఆరేళ్లపాటు హార్డ్ వర్క్ చేశారు. మా




నిర్మాతగా ఇచ్చిన సపోర్ట్‌ని మర్చిపోలేను. ఆయన నాపై పూర్తి విశ్వాసం ఉంచారు. ఒక డెబ్యూ డైరెక్టర్ కి ఎంత ఫ్రీడమ్ ఇవ్వాలో అంతకంటే ఎక్కువ ఇచ్చారు. ఒక దైవంలాగా వచ్చారు. హీరో విజయ్ ఈ సినిమా కోసం ప్రాణం పెట్టి పనిచేసాడు. చాలా రిస్కులు తీసుకున్నాడు. అర్జున్ చక్రవర్తిగా కనిపించడానికి 100% ఎఫర్ట్ పెట్టాడు. మైనస్ డిగ్రీల్లో షర్టు లేకుండా నటించాడు. ఈ సినిమాలో పనిచేసిన అందరూ కూడా చాలా డెడికేషన్‌తో చేశారు. ఇందులో హీరో క్యారెక్టర్‌తో పాటు దయా క్యారెక్టర్ కూడా ఫిజికల్ గా ట్రాన్స్ఫర్మేషన్ వుంది. డిఓపి జగదీష్ అద్భుతమైన విజువల్స్ అందించారు. మా మ్యూజిక్ బ్రిలియంట్ ఔట్పుట్ ఇచ్చారు. సిజ దేవిక పాత్రలో ఒదిగిపోయింది. అజయ్ మాకు ఎంతగానో సపోర్ట్ చేశారు. ఈ సినిమాకి పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుందని నమ్మకం ఉంది.

## నవంబర్ 28న 'ఆంధ్రా కింగ్ తాలూకా'

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. మహేష్ బాబు పి' దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన టైటిల్ గ్లింప్స్ , బ్లాక్‌బస్టర్ ఫస్ట్ సింగిల్‌తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేసింది. రామ్‌ను డై-హార్డ్ సినిమా బఫ్‌గా ప్రజెంట్ చేసిన టైటిల్ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుని భారీ అంచనాలను సృష్టించింది. వివేక్ %డ% మెర్విన్ స్వరపరిచిన 'నువ్వుంటే చాలే' అనిరుధ్ రవిచందర్ పాడగా, రామ్ పోతినేని స్వయంగా రాసిన లిరిక్స్ వైరల్ గా మారి అందరిని ఆకట్టుకుంది. ఇప్పుడు, మేకర్స్ ఈ సినిమా థియేటర్ రిలీజ్ డేట్ ని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. 'ఆంధ్రా కింగ్ తాలూకా' నవంబర్ 28న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఇది సినిమా విడుదలకు సరైన డేట్. రిలీజ్ డేట్ పోస్టర్‌లో రామ్ స్టైలిష్ ఎనర్జిటిక్ అవతార్ లో కనిపించి థియేటర్లలో ఫెస్టివల్ వైబ్ ని సెట్ చేశారు. ఈ చిత్రంలో రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించగా, కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర ప్రముఖ సినీ సూపర్ స్టార్ పాత్రను పోషించారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వి.టి.వి గణేష్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటించారు.



## సినిమా రైట్స్ దోపిడీ.. నిర్మాతల ఆవేదన



"ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు" సినిమా నిర్మాణంలో నిర్మాతలు కే. మురళి (శరత్ వర్మ), బి. ఆనందబాబు తమపై పెద్ద మోసం జరిగిందని మీడియా ముందుకు వచ్చారు. "సినిమా కోసం మేము రూ.2 కోట్లు పెట్టుబడిగా పెట్టాం. మొత్తం ఖర్చు మేమే భరించాం. తిరిగి ఇవ్వలేకపోవడంతో సంబంధిత వ్యక్తి 2024 సెప్టెంబర్ 12న మా పేర్లపైకి సినిమా రైట్స్, కాపీరైట్స్, ఇంటెలెక్చువల్ ప్రాపర్టీస్ అన్నీ ఇష్టపూర్వకంగా ఇచ్చాడు. ప్రస్తుతం సినిమా రిలీజ్ పనులు కొనసాగుతున్నాయి.

కానీ సహకరించాల్సిన రామకృష్ణ తోట మాపై విశ్వాస ఘాతుకం చేశాడు. సినిమా తనదేనని ప్రకటించి, అనుమతి లేకుండా టైటిల్, పోస్టర్లను పత్రికల్లో ప్రచురించాడు. ఇది మా హక్కులపై దాడి, మోసం. ఆర్థిక నష్టం మాత్రమే కాకుండా ప్రతిష్ట కూడా దెబ్బతిన్నది" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. "రామకృష్ణ తోటపై %ఐూజ% 406, 420 (మోసం, విశ్వాస ఘాతుకం) సెక్షన్ల కింద, అలాగే కాపీరైట్ చట్టం 1957 ప్రకారం కేసులు నమోదు చేస్తాం. న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గం" అన్నారు."సినిమా రంగంలో పెట్టుబడి పెట్టేవారి హక్కులు రక్షించకపోతే ఈ రంగం నాశనం అవుతుంది. సినిమా హక్కులు అతిక్రమించిన కుట్ర ఇది. నిర్మాత మండలి మాకు న్యాయం చేయాలి. ప్రభుత్వం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి. మీడియా మిత్రులు ఈ విషయం ప్రజలకు చేరేలా చేయాలి. మా న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని నిర్మాతలు స్పష్టం చేశారు.

## మెగాస్టార్ అడ్వాన్స్ బర్త్ డే గిఫ్ట్... విశ్వంభర గ్లింప్స్



మెగాస్టార్ చిరంజీవి బర్త్‌డే ఆగస్టు 22 దగ్గరపడుతుంటే అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపు అవుతోంది. ముఖ్యంగా మెగాస్టార్ సోషియో-ఫాంటసీ స్పెక్టకిల్ "విశ్వంభర" కోసం అందరూ ఆసక్తిగా ఎదుచుస్తున్నారు. వశిష్ట డైరెక్ట్ చేస్తున్న యూవీని క్రియేషన్స్ విక్రమ్, వంశీ, ప్రమోద్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి ఒక స్పెషల్ వీడియో మెసేజ్ రిలీజ్ చేస్తూ, సినిమాకు సంబంధించిన ఎగ్జైటింగ్ అప్‌డేట్స్‌తో పాటు బర్త్‌డే సర్‌ప్రైజ్, రిలీజ్ టైమ్‌లైన్‌ను అనౌన్స్ చేశారు. స్పెషల్ వీడియోలో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. హాయ్.. ఇలా మీ ముందుకు రావడానికి కారణం విశ్వంభర. చాలా మందికి ఒక డౌట్ ఉంది, ఈ చిత్రం ఎందుకు డిలే అవుతుంది, ఎందుకు ఆలస్యం అవుతుంది అని. ఈ ఆల స్యం, జాప్యం చాలా సముచితమని నేను భావిస్తున్నాను. ఎందుకంటే ఈ సినిమా సెకండ్ హాఫ్ మొత్తం విఎఫ్ఎక్స్, గ్రాఫిక్స్ మీద ఆధారపడి ఉంది. మీకు అత్యున్న తమైన ప్రమాణాలతోటి బెస్ట్ క్వాలిటీ తోటి అందివ్వాలని దర్శక నిర్మాతల ప్రయత్నమే ఈ జాప్యానికి ప్రధానమైన కారణం. ఎలాంటి విమర్శలకు తావివ్వకుండా శ్రద్ధ శక్తులతో తీసుకుంటున్న సము చితమైన సమయం ఇది. ఈ చిత్రం గురించి చెప్పాలంటే ఒక చందమామ కథలా సాగిపోయేటటువంటి అద్భుతమైన కథ. ముఖ్యంగా చిన్నపిల్లలకు మరీ ముఖ్యంగా పెద్దవాళ్లలో ఉండే చిన్న పిల్లలకు సైతం ఇది అలరిస్తుంది. వినోదపరుస్తుంది. ఈ సినిమా రిలీజ్ ఎప్పుడెప్పుడా ఎదురుచూసే మీతో పాటు నాకు కూడా సమాధానంగా యూవి క్రియేషన్స్ వాళ్ళు నా పుట్టినరోజు సందర్భంగా ఒకరోజు ముందు ఆగస్టు 21న సాయంత్రం 6:06కి ఒక చిన్న గ్లింప్స్ మనకి అందివ్వబోతున్నారు. అది ఖచ్చితంగా మనల్ని ఆకట్టుకుంటుంది.


## 'కన్యా కుమారి' ట్రైలర్ లో హిట్ వైబ్ కనిపించింది - స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ

ప్రముఖ నటి మధు శాలిని ప్రెజెంటర్‌గా రూరల్ లవ్ స్టోరీ "కన్యా కుమారి" చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఆగస్టు 27న వినాయక చవితి సందర్భంగా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ అండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ..అందరికీ గుడ్ ఈవెనింగ్. మధు ఎప్పటినుంచో నాకు తెలుసు. తను ఒక సినిమాని



ప్రజెంట్ చేస్తుందంటే తప్పకుండా అందులో కంటెంట్ ఉంటుంది. టీజర్ చూసిన వెంటనే ఈవెంట్‌కి రావాలని అనుకున్నాను. ఈ సినిమా టీజర్ చూడగానే రైటింగ్ ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. టీజర్‌లో వైబ్ వుంది. కచ్చితంగా బాగుంటుందనే ఫీలింగ్ కలిగింది. టీజర్ చాలా ఆర్గానిక్‌గా అనిపించింది. శ్రీ చరణ్, గీత్ పెర్ఫార్మన్స్ చాలా ఆర్గానిక్‌గా ఉంది. క్యారెక్టర్స్‌లో ఒదిగిపోయారు. టీజర్ ట్రైలర్ చాలా నచ్చాయి. కచ్చితంగా ఇది చాలా మంచి సినిమా అవు తుందని నమ్మకం కలిగింది. ఆగస్టు 27న అందరూ థియేటర్స్‌కి వచ్చి సినిమాని ఎంకరేజ్ చేయాలి. టీమ్ అందరికీ కంగ్రాజులేషన్స్. డైరెక్టర్ శశి కుమార్ తిక్క మాట్లాడుతూ.. శాలినితో గూడచారి సినిమాకి వర్క్ చేసాం. తన కాలికి గాయమైనప్పటికీ కూడా యాక్షన్ సీక్వెన్స్ చేసింది. నిజంగా తన ఒక ఫైటర్. ఎన్ని వచ్చినా జీవితంలో ఫైట్ చేయాలనేది ఆమె దగ్గర నేర్చుకున్నాను. ట్రైలర్ నాకు చాలా నచ్చింది. శ్రీ చరణ్ చాలా అద్భుతంగా నటించాడు. గీత్ ఫైర్ బ్రాండ్ తన పాత్రలో అత్యద్భుతంగా పెర్ఫార్మన్స్ చేసింది. పర్ఫెక్ట్ మీటర్లు పెర్ఫార్మన్స్ ఉంది. ట్రైలర్ చూడగానే ఈ సినిమా ఖచ్చితంగా మంచి విజయం సాధిస్తుందనిపిచింది. చాలా హానెస్ట్ గా ఉంది. ఎక్కడ కల్మషం కనిపించలేదు. చాలా ఆర్గానిక్ గా ఉంది. ఈ సినిమాని థియేటర్‌కి వెళ్లి టికెట్ కొని చూస్తాను. ఇది నా ప్రామిస్. టీమ్ అందరు కూడా అద్భుతంగా వర్క్ చేశారు ఆగస్టు 27న థియేటర్స్‌లో కలుద్దాం.

## "ఆత్మ కథ" ప్రారంభం



వారాహి ఎంటర్‌టైన్మెంట్ ప్రైవేటు లిమిటెడ్ బ్యానర్ పై శ్రీనివాస్ గుండ్రెడ్డి రచన దర్శకత్వంలో ప్రముఖ నటుడు జెమిని సురేష్ ముఖ్యపాత్రలో అఖిల నాయర్ తో జంటగా సమ్మట గాంధీ, బలగం విజయలక్ష్మి, చింటూ ధనరాజ్, తాగుబోతు రమేష్, మహేష్ విట్టా, నూకరాజు, గుర్రపు విజయ్ కుమార్, సుదర్శన్ రెడ్డి, బాబా శంకర్ తదితరులు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.వి.గోపి డిఓపిగా చేయగా రాఘవేంద్ర రెడ్డి ఎడిటింగ్ చేస్తున్నారు. సోమేశ్వరరావు నిర్మాతగా రానున్న ఈ చిత్రానికి అర్థం వారాహి శ్రేయాస్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్ర కథను నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్న కుమార్ గారు, అలాగే జెమిని కిరణ్ గారి చేతుల మీదగా అందుకోగా తొలిగా కెమెరా స్విచ్ ఆన్ చేశారు. జెమిని సురేష్ తల్లి జెమిని సుబ్బలక్ష్మి గారు ఈ చిత్రానికి తొలి క్లాప్ కొట్టి చిత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెమిని సురేష్ మాట్లాడుతూ... "నేను మీ జెమిని సురేష్. ఇది నా తొలి చిత్రం. నా 18 సంవత్సరాల కల నేడు నెరవేడబోతుంది. ఒక మంచి కథతో ప్రేక్షకులు ముందుకు రావాలి అని అనుకున్నాను. ఒక మంచి కథతో నాకు శ్రీనివాస్ గారు ఆత్మకథ చిత్రంతో అవకాశం ఇచ్చారు. నా ఈ చిత్ర పూజ కార్యక్రమానికి నాకు దేవుడు ఇలాంటి వ్యక్తి జెమిని కిరణ్ గారు వచ్చి ఆశీర్వదించినందుకు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నాను. అలాగే నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్న కుమార్ గారు పాల్గొనడం సంతోషకరం. అలాగే దండు శ్రీనివాస్ రాజు గారికి నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను. నా తొలి చిత్రానికి మా అమ్మ చేతిలో మీదగా క్లాప్ కొట్టడం అనేది మరింత సంతోషకరం. అలాగే సమ్మట గాంధీ గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే ఈ చిత్రంలో నటించిన నటీనటులకు, సాంకేతిక బృందానికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

## సక్సెస్‌ఫుల్‌గా 20 వసంతాలు పూర్తిచేసుకున్న రెజీనా కసాండ్రా

అందం, అభినయం కలగలిసిన తార రెజీనా కసాండ్రా.. శివ మనసులో శృతి చిత్రంతో హీరోయిన్‌గా పరిచయమైన ఈ భామ ఆ తరువాత రొటీన్ లవ్‌స్టోరీ, కొత్తజంట, పిల్ల నువ్వులేని జీవితం, సుబ్రమణ్యం ఫర్ సేల్ చిత్రంతో తెలుగులో అగ్ర కథానాయికల జాబితాలో చేరింది. కేవల తెలుగులోనే కాకుండా తమిళ, కన్నడ, హిందీ భాషల్లో కూడా నాయికగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. ఇటీవల అజిత్‌లో కలిసి నటించిన తమిళ చిత్రం విదా మయూర్చితో పాటు బాలీవుడ్ చిత్రం జాట్‌తో మంచి గుర్తింపును తెచ్చుకున్నారు రెజీనా కసాండ్రా. ఇప్పటి వరకు అన్ని తరహా పాత్రలను పోషించిన ఈ అందాల భామ త్వరలోనే మరిన్ని ప్రాజెక్టులతో ముందుకు రానుంది. భారతీయ సినీ పరిశ్రమలో ప్రవేశించి 20 ఏళ్లు పూర్తిచేసుకున్న ఈ భామ ప్రస్తుతం తెలుగులో ఓ రెండు చిత్రాలతో పాటు తమిళంలో మూడు సినిమాలు, కన్నడ, హిందీ భాషల్లో రెండు చిత్రాలతో బిజీగా ఉంది.

## 'పరదా'లో ఛాలెంజింగ్ క్యారెక్టర్ చేశా

సినిమా బండి ఫేమ్ డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల 'పరదా' అనే మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ తో వస్తున్నారు. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో



నటిస్తున్నారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా టీజర్ ట్రైలర్ పాటలు మంచి బజ్ క్రియేట్ చేశాయి. ప్రిమియర్స్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. 'పరదా' ఆగస్ట్ 22న థియేటర్స్‌లో రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

పరదా కథ విన్న తర్వాత మీ ఫస్ట్ రియాక్షన్ ఏమిటి?

పరదా చాలా కొత్త కథ. ఇలాంటి కథలు తెలుగు సినిమాలోనే కాదు ఇండియన్ సినిమాలో కూడా చాలా అరుదు. ఇలాంటి ఫ్రెష్ కాన్సెప్ట నా దగ్గరికి ఎప్పుడు రాలేదు.

డైరెక్టర్ ప్రవీణ్ నాకు కథ చెప్పినప్పుడు పరదాలోనే నా క్యారెక్టర్ ఎక్కువగా కనిపించింది. బాడీ లాంగ్వేజ్ డైలాగ్ తో ఎలా నటించగలను అనేది ఒక ఛాలెంజ్‌గా తీసుకొని ఈ సినిమాని చేయడం జరిగింది. ఇందులో చాలా సీన్స్ నేను సైలెంట్‌గా ఉండొచ్చు. కానీ పరదా వెనుక నా క్యారెక్టర్ ఎమోషన్ ఉంటుంది. ఇప్పుడు ప్రీమియర్స్ చూసిన చాలా మంది ఆడియన్స్ నేను కేవలం కళ్ళతోనే కాదు బాడీ లాంగ్వేజ్, వాయిస్ తో కూడా యాక్ట్ చేయగలనని చెప్తుంటే చాలా ఆనందంగా అనిపించింది. పరదా ప్రిమియర్స్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ కథ నాకు రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఇది చాలా సోల్ ఫుల్ ఫిలిం. ఒక యాక్టర్ గా ఛాలెంజింగ్ గా ఉండే రోల్ చేశాను.

ఈ సినిమా ప్రమోషన్స్ లో మీరు చాలా ఎమోషనల్ గా మాట్లాడారు.. కారణం?

ఈ కథకి నేను చాలా కనెక్ట్ అయ్యాను. ఒక అమ్మాయి మాత్రమే దాన్ని అర్థం చేసుకోగలదు. చాలా హానెస్ట్ గా తీసిన సినిమా ఇది. కచ్చితంగా మీరు క్యారెక్టర్స్‌తో రిలేట్ అవుతారు. సినిమా అంటే ఒక సెలబ్రేషన్. అలాంటి సినిమాలుతో పాటు ఇలా ఒక్కసారి మనల్ని మనం ఆలోచింప జేసుకునే సినిమాలు కూడా రావాలి. మేము ఒక మంచి ప్రయత్నం చేసాము. నిజాయితీగా ఒక కథ చెప్పాము. ఆడియన్స్ యాక్సెప్ట్ చేస్తారనే నమ్మకం ఉంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044